

RNI NO. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY
నిజం మా విజన్

తెలుగు దినపత్రిక

17 వ వసంతంలోకి దిగ్విజయంగా..



**అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను...**
తెలంగాణ వ్యాప్తంగా వెలువడుతున్న "తెలంగాణ పత్రిక"కు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలకు అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను. ఎలాంటి టార్గెట్స్ ఉండవు.ఆసక్తిగల వారి నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నాం... వివరాలకు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు :8341110143 - 8919586239



కరీంనగర్ | సంపుటి : 16 | సంచిక : 202 | ఎడిటర్ : బి. వెంకటేశం | ఆదివారం, అక్టోబర్, 27, 2024 | పేజీలు : 12 | వెల : రూ. 5 /-




## ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపికకు ప్రత్యేక యాప్

- మంత్రి పొంగులేటి

**హైదరాబాద్,అక్టోబర్,26, తెలంగాణ పత్రిక:** రాష్ట్రంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపికకు ప్రత్యేకయాప్నుపొందించామనిరాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడించారు. లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా ఉంటుందని.. అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామన్నారు. లబ్ధిదారుల ఎంపిక కోసం రూపొందించిన యాప్ను శనివారం సచివాలయంలోని తన కార్యాలయంలో మంత్రి పరిశీలించారు. ఈ యాప్లో ఒకటి రెండు మార్పు చేర్పులను మంత్రి సూచించారు. ఆయన సూచనల మేరకు మార్పులు చేసి వచ్చే వారంలో యాప్ను అందుబాటులోకి తీసుకురానున్నారు. ఈ సందర్భంగా మంత్రిమాట్లాడుతూ.."కొద్దిరోజుల్లోనే రాష్ట్రంలో ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రారంభిస్తాం. లబ్ధిదా రుల ఎంపిక నుంచి ఇళ్ల కేటాయింపు వరకు సాంకేతిక పరిజ్ఞానాన్ని వీలైనంతవరకు వినియోగించుకోవాలి.

# సన్న వడ్లకు రూ. 500 బోనస్..

## స్కిల్స్ యూనివర్సిటీ ఏర్పాటు ప్రక్రియ వేగవంతం

### సీఎం రేవంత్ రెడ్డి తో మెఘా కంపెనీ ప్రతినిధుల బృందం సంప్రదింపులు

## కేబినెట్ భేటీలో పలు కీలక అంశాలపై నిర్ణయం



**హైదరాబాద్,అక్టోబర్,26, తెలంగాణ పత్రిక:** రాష్ట్ర సచివాలయంలో జరిగిన తెలంగాణ కేబినెట్ సమావేశం కీలక నిర్ణయాలు తీసుకుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరిగిన కేబినెట్ భేటీలో పలు కీలక అంశాలపై నిర్ణయం తీసుకున్నారు.మరో రెండు నెలల్లో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తవునున్న నేపథ్యంలో ఇవాళ్టి కేబినెట్ భేటీకి ప్రాధాన్యత ఏర్పడింది. ఎన్నికల హామీలు సహా మేనిఫెస్టోపై కేబినెట్ చర్చించింది. ఇప్పటి వరకు వేసిన కేబినెట్ సబ్ కమిటీలు, వాటి నివేదికలపై మంత్రివర్గంలో చర్చ జరిగింది.ముఖ్యంగా ములుగు జిల్లాలో సమ్మక్క సారలమ్మ సెంట్రల్ యూనివర్సిటీకి ఎకరానికి రూ.250 చొప్పున భూమికేటాయింపులకు కేబినెట్ ఆమోదం తెలిపింది. మద్నూర్ మండల కేంద్రాన్ని మున్సిపాలిటీగా అప్గ్రేడ్ చేసేందుకు మంత్రి మండలి అంగీకరించింది. అలాగే, హన్మకొండ , వరంగల్ జిల్లాల పరిధి పెంపునకు ఆమోదం తెలిపింది. ఏటూరు నాగారం రెవెన్యూ డివిజన్ ఏర్పాటుకు గ్రీనిసిగ్నల్ ఇచ్చింది. ధాన్యం కొనుగోళ్లకు సంబంధించి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఇచ్చిన రిపోర్ట్పై చర్చించిన కేబినెట్ కొన్ని నిర్ణయాలు తీసుకుంది. సన్న వడ్లకు 500 రూపాయల బోనస్ కు కేబినెట్ ఆమోదం తెలిపింది. నేడు తెలంగాణలో మంత్రివర్గ సమావేశం జరగబోతోంది. ముందుగా ఈనెల 23వ తేదీన జరగాల్సిన కేబినెట్ మీటింగ్ వాయిదా పడింది. సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరిగే ఈ సమావేశం అందరిలోనూ ఉత్కంఠ రేపుతోంది.

ముఖ్యంగా కొత్త రెవెన్యూ చట్టంపై కేబినెట్ కీలక నిర్ణయం తీసుకోనుంది. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో సాయంత్రం 4గంటల కేబినెట్ మీటింగ్ ప్రారంభం అవుతుంది. మంత్రివర్గ భేటీలో పలు ముఖ్య అంశాలపై చర్చలు జరుగు తాయి. కొత్త చట్టాలు, స్కీంల అమలుకు సంబంధించిన నిర్ణయాలు తీసుకునే ఛాన్స్ ఉంటుంది. ముఖ్యంగా రైతులు, ఉద్యోగులకు శుభవార్తలు చెప్పేందుకు ప్రభుత్వం ప్లాన్ చేస్తోంది.

ప్రభుత్వ నిర్ణయాలపై ప్రజల్లో ఆసక్తి నెలకొని ఉంది. మంత్రివర్గ సమావేశంలో అసెంబ్లీ సమావేశాల తేదీలపై చర్చిస్తారు. కొత్త రెవెన్యూ చట్టం, మూసీ బాధితుల సమస్యలపై ప్రధానంగా చర్చించే అవకాశం ఉంది. అలాగే వరద నష్టపరిహారంపై కూడా చర్చ ఉంటుంది.

సంబంధిత శాఖల అధికారులకు తగిన సూచనలు ఇప్పటికే జారీ చేయగా..ఈ సమావేశం ముగిసిన అనంతరం అసెంబ్లీ సమావేశాలకు ప్రభుత్వం ఏర్పాట్లు చేయనుంది. ఇక ప్రభుత్వ ఉద్యోగులకు త్వరలోనే డీఏ పెంపుపై చర్చ జరిగే ఛాన్స్ ఉంది. దీపావళి కానుకగా నవంబర్ 1న అక్టోబర్ జీతంతోపాటు డీఏ అమలు చేయాలని ప్లాన్ చేస్తున్నారు.

దీర్ఘకాలంగా పెండింగ్ లో ఉన్న డీఏలను పరిష్కరించాలని ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. ఉద్యోగుల కర్తవ్యాలను మరింత పెంచేందుకు ఈ నిర్ణయం తీసుకునే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.యూనివర్సిటీ భవనాల నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వంతో అవగాహన ఒప్పందం (ఎంవోయూ) మేఘా కంపెనీ చేసుకుంది. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్, యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ వీఎల్వీఎస్ఎస్ సుబ్బారావు సమక్షంలో ఎంవోయూపై సంతకాలు చేశారు. హైదరాబాద్ శివార్లలో కందుకూరు మండలం మీర్ఖాన్ పేట సమీపంలో 57 ఎకరాల విస్తీర్ణంలో యూనివర్సిటీ నిర్మాణానికి సీఎం రేవంత్ రెడ్డి భూమి పూజ చేశారు.

అధునాతన బోధన సదుపాయాలతో పాటు విద్యార్థులకు అన్ని వసతులుండేలా క్యాంపస్ నిర్మాణం చేపట్టాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. సీఎస్ఆర్ నిధులతో ఈ క్యాంపస్ నిర్మాణానికి మేఘా కంపెనీ ముందుకు వచ్చినందుకు సీఎం రేవంత్రెడ్డి అభినందనలు తెలిపారు.

అకాడమిక్ బిల్డింగ్, వర్క్ షాపులు, తరగతి గదులతో పాటు హాస్టల్ బిల్డింగ్ నిర్మిస్తామని మేఘా కంపెనీ ఎండీ కృష్ణారెడ్డి తెలిపారు. ఇప్పటికే ఆర్కిటెక్ట్లతో నిపుణులతో తయారు చేయించిన డిజైన్లపై చర్చించారు.

వారం రోజు ల్లోగా భవన డిజైన్లకు తుది రూపు ఇవ్వాలని సీఎం రేవంత్రెడ్డి సూచించారు. నవంబర్ 8వ తేదీ నుంచి యూనివర్సిటీ భవన నిర్మాణపనులుప్రారంభించడానికి ఏర్పాట్లు చేసుకోవాలనిసీఎం రేవంత్రడ్డి ఆదేశాలుజారీ చేశారు. ప్రభుత్వం తరపున అవసరమైన సహకారం అంది స్తామని భరోసా ఇచ్చారు.



## బెటాలియన్ కానిస్టేబుళ్ల ఆందోళనపై పోలీసు శాఖ సీరియస్..

### శాఖాపరమైన చర్యలకు ఆదేశం..!

**హైదరాబాద్,అక్టోబర్,26, తెలంగాణ పత్రిక:** రాష్ట్రవ్యాప్తంగా ఒకే పోలీసు విధానం అమలు చేయాలంటూ బెటాలియన్ కానిస్టేబుళ్లు ఆందోళన చేయడం సంచలనంగా మారింది. దీనిపై తెలంగాణ పోలీస్ డిపార్ట్మెంట్ సీరియస్గా ఉంది. సెలవులపై పాత పద్ధతిని అమలు చేస్తామని చెప్పినప్పటికీ మళ్లీ ఆందోళనకు దిగడంపై ఆగ్రహం వ్యక్తం చేసింది. దీంతో పోలీసు బెటాలియన్స్లో ఆందోళన చేసిన వారిపైచర్యలకు రంగం సిద్ధం చేసింది. వారిపై శాఖపరమైన చర్యలకు సిద్ధమైంది. పోలీసు శాఖలో క్రమశిక్షణ ఉల్లంఘనను సహించమని తెలంగాణ డీజీపీ జితేందర్ తెలిపారు. బెటాలియన్ కానిస్టేబుళ్ల ఆందోళన వెనుక ప్రభుత్వ వ్యతిరేక శక్తుల హస్తం ఉందని అనుమానం వ్యక్తం చేశారు. ఏదేమైనా క్రమశిక్షణ గల ఫోర్స్లోఉండి ఆందోళనలు చేయ డంసరికాదని అన్నారు.ఎంతోకాలం నుంచి రిక్రూట్మెంట్ ప్రక్రియ సజావుగా సాగుతోంది. మనదగ్గర ఉన్న రిక్రూట్మెంట్ వ్యవస్థనే అన్ని రాష్ట్రా లు అమలు చేస్తున్నాయని తెలిపారు. పోలీసులు ఆందోళన చేయడం క్రమశిక్షణ ఉల్లంఘనే అనిస్పష్టం చేశారు. ప్రకారం పోలీసులు విధులను బహి ష్కరించడం, రోడ్లపైకి వచ్చి ఆందోళన చేయడం తీవ్రమైన క్రమశిక్షణ ఉల్లంఘన చర్యగా భావిస్తు న్నామని.. దీన్ని ఎట్టి పరిస్థితుల్లో కూడా సహించ కూడదని పోలీసు శాఖ నిర్ణయించింది.

## ప్రభుత్వం నుంచి అనుమతులు తీసుకున్న భవనాలు కూల్చం



### హైడ్రా కమిషనర్ రంగనాథ్ కీలక వ్యాఖ్యలు...!

**హైదరాబాద్,అక్టోబర్,26, తెలంగాణ పత్రిక:** కొంతకాలంగా హైదరాబాద్లో హైడ్రాపేరు ప్రకంపనలు సృష్టిస్తున్న విషయం తెలిసిందే. అనుమతులు లేని భవనాలను కూల్చివేయాలని సీఎం రేవంత్ రెడ్డి సర్కార్ తీసుకున్న నిర్ణయం తీసుకున్నారు. ఈ బాధ్యతలను హైడ్రాకు అప్పగించారు. దీంతో అక్రమ కట్టడాలపై హైడ్రా కమిషనర్ రంగనాథ్ ఉక్కుపాదం మోపారు. చెరువులు, కుంటలు, వాగులు, వంకలు, కాలువ వెంటఅక్రమంగా నిర్మించిన కట్టడాలను కూల్చివేశారు. దీంతో రాష్ట్రవ్యాప్తంగా హైడ్రా చర్యలు చర్చనీయాంశంగా మారాయి. ఇదిలా ఉండగా మూసీ నదివెంట ఉన్న కట్టడాలను కూడా కూల్చివేయాలని ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో చర్యలు కొనసాగుతున్నాయి. పేదలకు అన్యాయం జరుగకుండా ఎవరైనాఇళ్లు కోల్పోతారో వారికి డబుల్ బెడ్ రూమ్ఇళ్లు కేటాయిస్తున్నారు. అయితేహైడ్రా చర్యలపై రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర వినిపిస్తున్నారు. మరీ ముఖ్యంగా బీఆర్ఎస్ నాయకులు అభ్యంతరంవ్యక్తం చేస్తున్నారు. హైడ్రచర్యలను తప్పుబడు తున్నారు. ఈ నేపథ్యంలో తాము తీసుకుంటున్న చర్యలపై హైడ్రా కమిషనర్ రంగనాథ్ తాజాగా కీలక వ్యాఖ్యలు చేశా రు. ప్రభుత్వం నుంచి అనుమ తులు తీసుకున్న భవనాలపై ఎలాంటి చర్యలు తీసుకోమని రంగనాథ్ స్పష్టం చేశారు. అ టువంటి భవనాలను హైడ్రా కూల్చదని వెల్లడించారు. ఇక భవనాలు నిర్మించే సమయంలో మిగిలిపోయిన వ్యర్థాల వెం టనేతొలగించాలని,ఆబాధ్యత బిల్డర్లే తీసుకోవాలని, లేని పక్ష ంలో చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



## ఇరాన్పై దాడులు.. ఇజ్రాయెల్లో మోగుతున్న సైరన్లు

**న్యూఢిల్లీ,అక్టోబర్ 26:** పశ్చిమాసియాలో తీవ్ర ఉద్రిక్త వాతావరణం నెలకొంది. తమ దేశంపై ఇరాన్ జరిపిన క్షిపణి దాడులకు ప్రతీకారంగా ఇజ్రాయెల్ శనివారం టెహ్రాన్పై విరుచుకుపడిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ఇరాన్, ఆ దేశ మద్దతున్న గ్రూప్లైన హమాస్, హెజ్బొల్లా నుంచి క్షిపణులు, డ్రోన్లు దూసుకురావొచ్చని నెతన్యాహు సేనలుఅంచనా వేస్తున్నాయి. దాంతో లెబనాన్తో సరిహద్దు కలిగిన ప్రాంతాల్లో రాకెట్ సైరన్లు మోగుతున్నాయి. అలాగే లెబనాన్ వైపు నుంచి దూసుకొచ్చిన నాలుగు డ్రోన్లను అడ్డుకున్నామని ఐడీఎఫ్ తెలిపింది. మరోపక్క ఇజ్రాయెల్పై స్పందించే విషయంలో తాము తొందరపడమని, అలాగే సంకోచించమని ఇరాన్ ఎంపీ అహ్మద్ అజ్జమ్ వెల్లడించారు. "మమ్మల్ని మేం రక్షించుకునే హక్కు ఉంది. దానికి తగ్గట్టే మేం స్పందిస్తాం" అని వెల్లడించారు. ఇదిలా ఉంటే.. ఇజ్రాయెల్ జరిపిన దాడిలో ఇద్దరు సైనికులు చనిపోయారని ఇరాన్ వెల్లడించింది.

## కాంగ్రెస్ నేతలకు పోలీసులు బానిసలు కావద్దు.. : సత్యవతి



**హైదరాబాద్,అక్టోబర్ 26:** కాంగ్రెస్ నేతలకు పోలీసులు బానిసలు కావద్దని మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు. పోలీసులు తమ గౌరవాన్ని కాపాడుకోవాలని హితవు పలికారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో నేరాలు, హత్యలు పెరిగాయయని విమర్శించారు. అసలు రాష్ట్రానికి ముఖ్యమంత్రి ఉన్నారో లేదో కూడా తెలియడం లేదని మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ ఎద్దేవా చేశారు. జనగామ జిల్లా పాలకుర్తి మండలంలో లకావత్ శ్రీను ఆత్మహత్యకు కారణమైన పోలీసులను సర్వీసు నుంచి తప్పించాలని సత్యవతి రాథోడ్ డిమాండ్ చేశారు. దీపావళి పండుగకు ముందే తెలంగాణ పాలిటిక్స్లో రెండు మూడు పొలిటికల్ బాంబులు పేలబోతున్నాయని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చేసిన వ్యాఖ్యలకూ సత్యవతి రాథోడ్ కౌంటరిచ్చారు. కాంగ్రెస్ నేతలపైనే బాంబులు పడతాయని విమర్శించారు.

# పోటీలో లేని ఆప్..?



## 'ఇండియా' కూటమి అభ్యర్థులకు కేజ్రీవాల్ ప్రచారం

**న్యూఢిల్లీ,అక్టోబర్ 26:** మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల వేళ"ఆమ్ ఆద్మీ పార్టీ" కీలక నిర్ణయం తీసుకుంది. మహారాష్ట్రలో 'ఇండియా కూటమి' అభ్యర్థుల తరఫున ఆప్ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ ప్రచారం చేయనున్నారు. ఆప్ కార్యకర్తలు ఉన్న చోట్ల, ఎలాంటి వివాదాలు లేనటువంటి ఎంవీఏ అభ్యర్థుల తరఫున ఆయన ప్రచారం చేయనున్నట్టు పార్టీ వర్గాలు తెలిపాయి. మహారాష్ట్ర ఎన్నికలకు 'ఆప్' దూరంగా ఉండగా, మహా వికాస్ అఘాడి తరఫున ప్రచారంలో కేజ్రీవాల్ పాల్గొంటారని పేర్కొన్నాయి. పార్టీ వర్గాల సమాచారం ప్రకారం, మహారాష్ట్రలో ప్రచారానికి రావాల్సిందిగా శివసేన-యూబీటీ, ఎన్సీపీ-ఎస్పీ నేతలు అరవింద్ కేజ్రీవాల్ను ఇటీవల కోరారు. ఇందుకు సానుకూలంగా కేజ్రీవాల్స్పందించారు. ఆప్ కార్యకర్తలు ఉన్న ప్రాంతాల్లోనూ, వివాద రహిత అభ్యర్థులు ఉన్న చోట్ల ప్రచారానికి ఆయన అంగీకరించారు. కేజ్రీవాల్తో పాటు పలువురు ఆప్ సీనియర్ నేతలు కూడా మహా వికాస్ అఘాడి తరఫున ప్రచారంలో పాల్గొంటారు.

# పోలీసు అమరుల త్యాగలను స్మరిస్తూ జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం..

## ఓపెన్ హౌస్ కార్యక్రమంలో వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థిని, విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు.. జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ ఐపిఎస్



**సంగారెడ్డి జిల్లా బ్యూరో అక్టోబర్. 26( తెలంగాణ పత్రిక )**తెలంగాణ రాష్ట్ర పోలీసు ఉన్నతాధికారి, డిజిపి డా.జితేందర్ ఐపియస్. ఆదేశానుసారం పోలీసు అమరవీరుల ప్రాణత్యాగాలను స్మరిస్తూ అక్టోబర్ 21 నుండి 31 వరకు ఫ్లాగ్ డే వారోత్సవాలు నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమాలలో భాగంగా ఈ రోజు తేది: 26.10.2024 నాడు సంగారెడ్డి జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో పోలీస్ పరేడ్ గ్రౌండ్ లో రక్తదాన శిబిరం, ఓపెన్ హౌస్ కార్యక్రమాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రక్త దాన శిబిరం: రక్తదాన శిబిరంలో జిల్లా ఎస్పీ స్వయంగా రక్త దానం చేసి అందరికీ ఆదర్శంగా నిలిచారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. పోలీస్ అధికారులు, పోలీస్ సిబ్బంది, మరియు సంగారెడ్డి జిల్లా, పట్టణ యువకులు స్వచ్ఛంధంగా అధిక సంఖ్యలో పాల్గొని రక్త దానం చేయడం సంతోషంగా ఉందన్నారు.

ఈ రక్తదాన శిబిరంలో సుమారు 61 యూనిట్ల రక్తాన్ని సేకరించడం జరిగిందన్నారు. ఆరోగ్యంగా ఉండే ప్రతి ఒక్కరు రక్తదానం చేయాలని, మీరు చేసే ఈ రక్త దానం ఆపదలో ఉన్న ఎంతో మంది ప్రాణాలను రక్షించడానికి ఉపయోగపడుతుందన్నారు. కులమత భేదం లేనిది, కృత్రిమంగా తయారు చేయలేనిది కాబట్టే రక్తానికి వున్న విలువ చాలగొప్పది. అటువంటి రక్తాన్ని దానం చేసి రక్త ప్రధాతలుగా నిలవండి అన్నారు.రక్త దానం చేసినవారిలో: సైబర్ సెల్ డీఎస్పీ వేణుగోపాల్ రెడ్డి, ఎఆర్ డీఎస్పీ నరేందర్, ఆర్.ఐ రాజశేఖర్ రెడ్డి, సిబ్బంది, తదితరులు ఉన్నారు.ఓపెన్ హౌస్: పోలీస్ శాఖ పనితీరు, జిల్లా ప్రజల రక్షణలో పోలీసు శాఖ అవలంభిస్తున్న విధానాలపై విధ్యార్థిని, విద్యార్థులకు అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో జిల్లాలోని ప్రభుత్వ మరియు ప్రైవేటు విద్యాసంస్థలకు చెందిన విధ్యార్థిని, విద్యార్థులకు ఈ రోజు జిల్లా పోలీసు పరేడ్ గ్రౌండ్ నందు ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. ఈ ఓపెన్ హౌస్ కార్యక్రమానికి సుమారు 350 మంది విద్యార్థులు హాజరయ్యారు ఈ కార్యక్రమంలో విద్యార్థులకు వివరించిన విషయాలు: సైబర్ నేరాల గురించి అవగాహన కలిగి, అప్రమత్తంగా ఉండాలని, ఆన్లైన్ లో అపరిచితులతో పరిచయాలకు దూరంగా ఉండాలన్నారు. డబ్బులు ఫ్రీ గా వస్తాయంటే నమ్మి, సైబర్ నేరస్తులు పన్నిన వలలో పడకూడదని, ఆన్లైన్ గేమ్స్, ట్రేడింగ్ వంటి వాటికి దూరంగా ఉండాలని సూచించారు. సైబర్ నేరాల గురించి మీ తల్లిదండ్రులను ఎడ్యుకేట్ చేయాల్సిన బాధ్యత విద్యార్థులుగా మీ పైన ఎంతగానో ఉందని అన్నారు. బాగా చదువుకొని ఉద్యోగం సాధించి, మీ తల్లిదండ్రులు గర్వించదగ్గ స్థాయిలో ఉండాలని సూచించారు. ఎవరైనా సైబర్ నేరాలకు గురి అయినట్లయితే వెంటనే సైబర్ క్రైమ్ టోల్ ఫ్రీ నెంబర్ 1930 కు కాల్ చేసి లేదా సైబర్ క్రైమ్ పోర్టల్ నందు గాని పిర్యాదు నమోదు చేయాలని అన్నారు పోలీస్ శాఖ వినియోగిస్తున్న



ఆయుధాలు, వాటి పనితీరును గురించి విద్యార్థులకు వివరిస్తూ.. నక్సల్స్ టెర్రరిస్టులతో పోరాడేటప్పుడు ఏ విధంగా ఆయుధాలను వినియోగిస్తారని, ధర్నాలు, రాస్తారోకోలు చేస్తున్న సమయంలో గుంపును చెదరగొట్టడానికి వినియోగించే టియర్ గ్యాస్ గన్స్, రబ్బర్ బుల్లెట్లు వినియోగం పై మరియు బాంబ్ స్క్వాడ్, డాగ్ స్క్వాడ్ ద్వారా బాంబులను ఏ విధంగా నివృత్తి చేస్తామో అనే అంశాలను విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగింది. పై విషయాలకు సంబంధించి అర్మోరర్లు, బాంబ్ స్క్వాడ్ తదితరులు విద్యార్థులకు పోలీస్ శాఖ పనితీరును వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎ.సంజీవ రావ్, సంగారెడ్డి డియస్పి సత్యయ్య గౌడ్, జహీరాబాద్ డియస్పి రామ్ మోహన్ రెడ్డి, సైబర్ సెల్ డియస్పి వేణుగోపాల్ రెడ్డి, ఎ.ఆర్ డియస్పి నరేందర్, డా,,జ్యోతి యస్.బి సైబర్ సెల్ ఇన్స్పెక్టర్ రవి, యస్.బి ఎస్ఐ యాదవరెడ్డి, ఆర్.ఐ.లు రామరావ్, రాజశేఖర్ రెడ్డి, డానియల్, మరియు జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలోని బ్లడ్ బ్యాంకు కు చెందిన రాజు, మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# పత్తి పంటలను పరిశీలించిన వ్యవసాయ అధికారి



**మేడిపల్లి, భీమారం.అక్టోబర్ 26 (తెలంగాణ పత్రిక)** మేడిపల్లి మండలం కల్వకోట గ్రామంలో మండల వ్యవసాయ అధికారి ఎండి షాహిద్ అలీ పత్తి పంటలను పరిశీలించడం జరిగింది. ప్రస్తుత పరిస్థితుల్లో పత్తిలో రసం పీల్చు పురుగులు ఆశించే అవకాశాలు ఉందన్నందున ముఖ్యంగా తామర పురుగు, తెల్ల దోమ, పీను బంక పత్తి పంటను ఎక్కువ ఆశించే అవకాశాన్ని తోటలలో గమనించడం జరిగింది. రైతులు రసం పీల్చే పురుగు ఉధృతి ఎక్కువగా ఉంటే అసెటమీప్రిడ్ 50 గ్రాములు పరేఖ లేక తయ మిథ్యాక్జిమ్ అనే మందు ఎకరాకి 40 గ్రాములు లేక ఇమీడా క్లోత్రేడ్ అనే మందు 60 మిల్లీలీటర్లు చొప్పున పిచికారి చేసుకొని తమ పత్తి పంటను రసం పీల్చు పురుగుల భారీ నుండి రక్షించుకోవచ్చు అని చెప్పడం జరిగింది. పరిశీలనలో మాజీ సర్పంచ్, రైతులు పాల్గొనడం జరిగింది.

## ప్రభుత్వ విప్ ను కలిసిన గ్రంథాలయ చైర్మన్



**సుల్తానాబాద్,అక్టోబర్-26 (తెలంగాణపత్రిక)**:పెద్దపెల్లి జిల్లా గ్రంధాలయ చైర్మన్ గా నియామకమైన అంతటి అన్నయ్య గౌడ్, తన సతీమణి సుల్తానాబాద్ మాజీ సర్పంచ్ అంతటి పుష్పలత తో శనివారం ధర్మపురి ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ ను తన నివాసంలో కుటుంబ సమేతంగా కలిసి సన్మానించి, తన గ్రంథాలయ చైర్మన్ నియామకానికి సహకరించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంతటి లక్ష్మణ్,అంతటి అభినయ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి కృషి

## రెసిడెన్షియల్ స్కూల్ ను ఆకస్మిక తనిఖీ మౌలిక వసతులు లోపిస్తే కఠిన చర్యలు తప్పవు కలెక్టర్ సి.నారాయణ రెడ్డి

తెలంగాణ పత్రిక,నల్లగొండ అక్టోబర్ 26:ఆయనకు చదువు అంటే ఇష్టం. చదువుకుంటే జీవితాలలో మార్పు వస్తుందన్నది ఆయన ప్రగాఢ విశ్వాసం. చిన్నప్పటినుంచె విద్యార్థులు బాగా చదివి ఒక ఉన్నతమైన లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకుంటే, సమాజంలో మంచి పౌరులుగా తయారవుతారని ఆయన నమ్మకం. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల నుండి వచ్చి ప్రభుత్వ పాఠశాలల్లో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులందరూ బాగా చదువుకోవాలని ఆయన తపన. ఎందుకంటే తాను సైతం ప్రభుత్వ పాఠశాలలో చదివి ఇప్పుడు సమాజంలో ఒక ఉన్నత స్థానంలో ఉన్నాడు కాబట్టి చదువు విలువ ఆయనకు బాగా తెలుసు.ఆయన మరెవరో కాదు మన నల్గొండ జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి.నిత్యం పరిపాలన వ్యవహారాలలో బిజీగా ఉండే జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డి జిల్లాకు వచ్చిన వెంటనే విద్య, వైద్యం పై ప్రత్యేక దృష్టి సారించారు.ఇందులో భాగంగానే తను ఎక్కడ పర్యటనకు వెళ్లినా తప్పనిసరిగా ప్రభుత్వ ఆసుపత్రులను, పాఠశాలలను తనిఖీ చేయడం ఆయన ఆలవాటు చేసుకున్నారు.ఈ క్రమంలో గత నెల 24 న నల్గొండ జిల్లా కేంద్రంలోని బోయవాడలో ఉన్న ప్రభుత్వ పట్టణ రెసిడెన్షియల్ పాఠశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. అక్కడ చదువుకుంటున్న విద్యార్థులతో మాట్లాడారు. ఆరోజు ఆయన పాఠశాలను సందర్శించినప్పుడు పాఠశాలలో పెచ్చులూడిపోయి ,రంగులు వెలిసిపోయి, వైర్లు వేలాడుతూ, కిటికీల పక్కనే ఉన్న ముళ్ల పొదలు ,టాయిలెట్ నీరు బయట పారుతు, కిచెన్ సరిగా లేక, క్లాస్ రూమ్ లలో సరైన బెంచీలు, వసతులు లేక, అలాగే విద్యార్థులకు



యూనిఫామ్, చదువుకునేందుకు పుస్తకాలు ,దుప్పట్లు లేని సమస్యలు దర్శనమిచ్చాయి. అంతేకాక భోజనం సైతం నాణ్యతగా లేక, మెనూ ప్రకారం భోజనం లేక విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను నేరుగా ఆ రోజు విద్యార్థులే జిల్లా కలెక్టరు దృష్టికి తీసుకురావడం జరిగింది. ఇవన్నీ చూసి చలించిపోయిన జిల్లా కలెక్టర్ తక్షణమే పాఠశాల పరిస్థితులలో మార్పులు రావాలని, పాఠశాలకు మరమ్మతులు చేపట్టాలని, టాయిలెట్లు మరమ్మతులు చేయించడమే కాకుండా, వేలాడుతున్న వైర్లను సరిచేసి ట్యూబ్ లైట్లు,ఫ్యాన్లు ఏర్పాటు చేయించి, కలర్లు వేయించి విద్యార్థులకు సరిపడా భోజనం ఏర్పాటు చేయాలని, బట్టలు, పుస్తకాలు వెంటనే ఇవ్వాలని విద్యాశాఖ అధికారులకు అక్కడికక్కడే ఆదేశాలు జారీ చేశారు. వీటిని అమలు చేయకపోతే చర్యలు తీసుకుంటానని హెచ్చరించారు. విద్యార్థులకు ఇచ్చిన హామీని నెరవేర్చేందుకు, పాఠశాల పనులను పర్యవేక్షించే బాధ్యతను తన సీసీ కి అప్పగించారు.తాను ఇచ్చిన హామీ ఎంతవరకు అమలు అయ్యిందో తెలుసుకునేందుకు తిరిగి జిల్లా కలెక్టర్ శనివారం బోయవాడ పట్టణ రెసిడెన్షియల్ పాఠశాలను తనిఖీ చేశారు.అయితే గత నెలకి, ఈ నెలకు పాఠశాల రూపు రేఖలు మారిపోయాయి. పాఠశాలలో అడుగుపెట్టినప్పటి నుండి అన్ని వైపులా మార్పు స్పష్టంగా



కనిపించింది. మధ్యాహ్న భోజనం సమయంలో తనిఖీ కి వెళ్లిన జిల్లా కలెక్టర్ విద్యార్థులతో భోజనం గురించి ఆరా తీయగా, గతంలో కంటే ఇప్పుడు భోజనం బాగా పెడుతున్నారు అన్న సమాధానం విద్యార్థుల నుంచి వచ్చింది.

అంతే,కాక పాఠశాలలోని అన్ని తరగతి గదులు ,పై అంతస్తులోని హాలు మరమ్మతులు చేయించడమే కాకుండా, వైర్లు సరి చేయించి అన్ని గదులలో ఫ్యాన్లు, ట్యూబ్ లైట్లు వేయించడం, రంగులు వేయించడం, అలాగే టాయిలెట్స్ మరమ్మతులు చేయించి వంటగది అన్ని శుభ్రంగా ఉండడం గమనించిన జిల్లా కలెక్టర్ సంతృప్తిని వ్యక్తం చేశారు. తాము అడిగిన వెంటనే అన్ని సౌకర్యాలు కల్పించి బాగా చదువుకునేందుకు అవకాశాలు కల్పించిన జిల్లా కలెక్టర్ కు విద్యార్థులు కృతజ్ఞతలు తెలియజేశారు.ఇంకా పాఠశాలలో ఏవైనా మరమ్మతులు చేపట్టాల్సి ఉంటే చేయాలని, విద్యార్థులు చదువుకునేందుకు అన్ని రకాల సౌకర్యాలు ఉండాలని ,అప్పుడే వారు బాగా చదువుకొంటారని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి బిక్షపతి, తదితరులు ఉన్నారు.

## అసెంబ్లీ ఎలక్షన్ లో ఇచ్చిన హామీల ప్రకారం రేషన్ దుకాణంలో సన్నబియ్యం అందించాలి

**జహీరాబాద్ తెలంగాణ పత్రిక అక్టోబర్ 26** రాష్టంలోని తెల్ల రేషన్ కార్డులందరికి, రేషన్ దుకాణం ద్వారా ఒక్కొక్కరికి 6కిలోల చొప్పున ఉచితంగా సన్నాబియ్యం అందించాలని, రాయికోడ్ మండలం బీఆర్ఎస్ పార్టీ యువనాయకుడు కర్చల్ దాడువై పవన్ కుమార్ అన్నారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ, కాంగ్రెస్



పార్టీ గత 10నెలల క్రితం నిర్వహించిన. అసెంబ్లీ ఎన్నికల ముందు అధికారంలోకి రాగానే, రాష్టంలోని తెల్ల రేషన్ కార్డులందరికి రేషన్ దుకాణంల ద్వారా ఉచితంగా ఒక్కొక్కరికి 6కిలోల చొప్పున సన్న బియ్యం అందిస్తామని హామీ ఇచ్చారని,

అట్టి హామీని నేటి వరకు అమలు చేయలేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న దొడ్డురకం నాసిరకం బియ్యన్ని బహిరంగ మార్కెట్లో కిలో రూ. 10 నుండి 15 మేర మధ్య దళారులకు అమ్ముకుంటున్నారన్నారు. ఇప్పటికైనా, సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం తెల్ల రేషన్ కార్డులందరికి సన్నబియ్యం అందించాలని ప్రభుత్వనికి బీఆర్ఎస్ యువనాయకులు దాడువై పవన్ కుమార్ డిమాండ్ చేసారు.

# కామారెడ్డి ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యవర్గ సమావేశం

## -ఉమ్మడి జిల్లా గౌరవ అధ్యక్షులు కంతి పొచ్చిరం మాదిగ ఆధ్వర్యంలో

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 26. తెలంగాణ పత్రిక**కామారెడ్డి జిల్లా అధ్యక్షులు రూసేగాం భూమయ్య మాదిగ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎస్సీ వర్గీకరణపై సుప్రీమ్ కోర్టు ఇచ్చిన తీర్పునువెంటనే అమలు చేస్తానని అసెంబ్లీ సాక్షిగా ఇచ్చిన మాటను అమలు చేయకుండా ఉత్తమ్ కుమార్ రెడ్డి నేతృత్వంలో కమిటీ వేసి కాలయాపన చేస్తున్నారు.అది అమలు చేయకపోవడం వల్ల మాకు రావలసిన ఉద్యోగాలు గ్రూప్ 1,డీఎస్సీ .. లలో నష్టపోవడం జరిగింది. కాబట్టి ప్రభుత్వం కాలయాపన చేయకుండా హర్యానా ప్రభుత్వాన్ని ఆదర్శంగా తీస్కొని వెంటనే అమలు చేయాలి.అలాగే ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన అంబేద్కర్ అభయహస్తం పథకం ధ్వారా ప్రతి ఒక్క లబ్ధిదారునికి 12. లక్షల రూపాయలు ఇవ్వాలన్నారు.గతంలో ఇచ్చిన ప్రభుత్వం భూమి దళితుల దగ్గర ఉన్న అసైన్డ్ భూములను ఇచ్చిన భూమిని పట్టలుగా తిరిగి ఇవ్వాలని మాదిగ మాదిగ ఉపకులాల వారికి విద్య ఉద్యోగ రాజకీయ సామజిక రంగాలలో అవకాశాలు



కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్.చేస్తున్నాము అని అన్నారు. అలాగే అంబేద్కర్ అభయహస్తం పథకం వెంటనే అమలు చేయాలని ఈ నెల 28 న అన్ని నియోజకవర్గాల ఎమ్మెల్యే లకు మెమోరాండం ఇవ్వాలని రాష్ట్ర నాయకత్వానికి పిలుపునిస్తూ నవంబర్ 3 న హైదరాబాద్ లో జరిగే రాష్ట్ర సాధస్సును విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్ ఉమ్మడి జిల్లాల అధ్యక్షులు కంతి పోచ్చిరం మాదిగ,జిల్లా ఉపాధ్యక్షులు సింగం కాశిరం మాదిగ నియోజకవర్గ,అధ్యక్షులు వెండి యాదవరావు బాన్సువాడ మండల అధ్యక్షులు రాములు మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి పేదల పాలిట సంజీవని

## షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

తెలంగాణ పత్రిక /రంగా రెడ్డి జిల్లా బ్యూరో పేదల ఆరోగ్యానికి ముఖ్యమంత్రి సహాయనిధి పథకం సంజీవనిలా తోడ్పాటునందిస్తోందని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. కేశంపేట మండల పరిధిలోనినిర్దవెల్లి గ్రామానికి చెందిన బద్కు పూజకు రూ.2లక్షల 50వేలు మరియు తొమ్మిది రేకుల గ్రామానికి చెందిన అల్వాల తిరుపతయ్యకు రూ.2లక్షల 50వేల ఎల్ఓసి (ఎల్ఓసి సీఎం సహాయనిధి ద్వారా మంజూరు చేసి, శనివారం లబ్ధిదారుల కుటుంబ సభ్యులకు అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, పేదల సంక్షేమమే కాంగ్రెస్ సర్కారు ధ్యేయమని, పేదలు ఆర్థిక కారణాలతో అనారోగ్యం చెందితే, కార్పొరేట్ స్థాయిలో వైద్యం అందించేందుకు సీఎం సహాయనిధి పథకం కీలక పాత్ర పోషిస్తోందని చెప్పారు. అటువంటి కష్టాల్లో తన సహకారం ఉంటుందని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు గూడ వీరేష్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చెదురువెల్లి



భాస్కర్ గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ యాదయ్య యాదవ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కరుణాకర్ రెడ్డి, అనుమగళ్ళ రమేష్, దిద్దెల ముత్యాలు, రామకృష్ణ, ఖాజా పాషా, హరి ముదిరాజ్, రాజేందర్ రెడ్డి, బద్కు తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.

# వాసన వస్తుంది సారు



**తెలంగాణ పత్రిక (అక్టోబర్ 26) సంగారెడ్డి వట్టి పల్లి**:-నాగులపల్లి నుండి వట్టిపల్లి వెళ్లే దారిలో దుర్వాసన వస్తుంది విచ్చలవిడిగా గ్రామంలోని చెత్త తీసుకువచ్చి చేత్త ట్రాక్టర్ రోడ్డు ప్రక్కనే ఉన్న కాలువ దగ్గర వేస్తున్నారు అటుగా నిత్యం జోగిపేట వట్టిపల్లి పలు గ్రామాలకు ప్రయాణించు ప్రయాణికులు దుర్వాసనతో ఇబ్బంది పడుతున్నారు ప్రభుత్వం కేటాయించిన డంపింగ్ యార్డులు ఉండగా మరి రోడ్డు పక్కన చెత్త ఎందుకు వేస్తున్నారు

గ్రామపంచాయతీ కార్యదర్శి కి చెప్పిన పెడ చెవున పెడుతున్నారు గ్రామంలోని వ్యర్థపదార్థాలను గ్రామంలోని డంపింగ్ యార్డ్ లో పారవేయాలి అంతేగాని ఇలా రోడ్డు ప్రక్కన వేయడం సరికాదని గ్రామ ప్రజలు మరియు అటుగా వెళ్లే ప్రయాణికులు చెబుతున్నారు



గ్రామానికి సంబంధించిన చెత్త ట్రాక్టర్ గ్రామపంచాయతీ వద్ద ఉండాలే గాని ఊరి చివర ఏం చేస్తుంది గ్రామ పంచాయితీ కార్యదర్శి ట్రాక్టర్లను రెంటుకు గానీ ఇచ్చి వాడుకుంటున్నారా అనే విషయం పై కొందరు గ్రామ ప్రజలు చర్చించుకుంటున్నారు ఇప్పటికైనా దీనికి సంబంధించిన అధికారులు తక్షణమే ఈ కార్యదర్శి పైన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు చెత్త ట్రాక్టర్ నిలపడానికి గ్రామపంచాయతీ వద్ద జగలేఖన మరి ఎందుకు ఊరి చివర నిలుపుతున్నారు అనే విషయం తెలియాల్సి ఉంది గ్రామపంచాయతీ ట్రాక్టర్ గ్రామ పనులకు మాత్రమే ఉపయోగించాలని దీనిపై తగిన చర్యలు తీసుకోవాలని పై అధికారులకు కోరడం జరుగుతుంది

# అయుధాలపైవిద్యార్థులకు అవగాహన

## శంకరంపేట ఎస్ఐ శంకర్ నారాయణఖేడ్ నియోజకవర్గం

పెద్దశంకరంపేట, అక్టోబర్ 26, (తెలంగాణ పత్రిక)పోలీసు సంస్మరణ వారోత్సవాలలో భాగంగా శనివారం పెద్దశంకరంపేట పోలీస్ స్టేషన్ లో ఎస్ఐ శంకర్ ఆధ్వర్యంలో ఓపెన్ హౌస్ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వఉన్నత పాఠశాల విద్యార్థులకు ఆయుధాల పనితీరు, పోలీసుల విధులు, రికార్డులు, కమ్యూనికేషన్ సిస్టం, లాకప్, ఎఫ్ఐఆర్, డయల్-100 తదితర అంశాలపై ఎస్ఐ వివరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు ఆయుధాలు చట్టాలపై అవగాహన అవసరమన్నారు.

ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు గుజ్జారి రవి




విద్యార్థులకు 500 పై అవగాహన కలిగించినందున ఎస్ఐ మరియు సిబ్బందికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ సునిత, విట్టల్, మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

తెలంగాణ పత్రిక

# సంపాదకీయం

## వర్గీకరణ సమస్య..?

సుప్రీం కోర్టు తీర్పు వర్గీకరణ సమస్యపై మరోసారి వాదోపవాదాలకు తెరతీసింది. వర్గీకరణ రాజ్యాంగబద్ధమేనని, రాష్ట్రాలు నిర్ణయం తీసుకోవడానికి రాజ్యాంగం అడ్డు కాదని కోర్టు మెజారిటీ తీర్పునిచ్చింది. ఏడుగురి ధర్మాసనంలో ఒక్కరు మాత్రమే ఈ అభిప్రాయంతో విబేధించారు. ఈ సందర్భంలోనే ధర్మాసనంలోని నలుగురు న్యాయమూర్తులు 'క్రీమీ లేయర్'ను కూడా ప్రవేశ పెట్టడం మంచిదని విడివిడి తీర్పుల్లో పేర్కొన్నారు. ప్రధాన న్యాయమూర్తి, మరొకరు మాత్రం ఈ విషయంపై మౌనం వహించారు. మొత్తంమీద సుప్రీంకోర్టు తీర్పు వర్గీకరణకు వ్యతిరేకంగా లేవనెత్తబడిన రాజ్యాంగపరమైన అభ్యంతరాలపై స్పష్టమైన తీర్పునిచ్చింది. వర్గీకరణ చెయ్యాలా? వద్దా? అన్న నిర్ణయాన్ని రాష్ట్రాలకు వదిలివేసింది. కోర్టుకు వచ్చిన వ్యాజ్యం రాష్ట్రాలకు సంబంధించిన విషయం అయినప్పటికీ తీర్పు కేంద్రానికి కూడా వర్తిస్తుంది. గతంలో కొన్ని రాష్ట్రాలలో వర్గీకరణ సమస్య ముందుకొచ్చినప్పుడు సిపియం వర్గీకరణను సమర్థించింది. ఎస్సీల్లోనే వివిధ ఉపకులాల మధ్య విద్యా, ఉద్యోగాలలో కొట్టొచ్చినట్లు వ్యత్యాసాలు వున్నాయని అధ్యయన కమిటీలు స్పష్టమైన వివరాలు/ డేటాపై ఆధారపడి సమర్పించిన నివేదికల ఆధారంగా నిర్ధారించినప్పుడు సిపియం వర్గీకరణకు సానుకూలత ప్రకటించింది. పంజాబ్, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు తమ రాష్ట్ర పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని గతంలో ఎస్సీ తరగతిలో వర్గీకరణ చెయ్యడానికి నిర్ణయాలు తీసుకున్నాయి. ఒక్క తమిళనాడులో తప్ప, మిగిలిన అన్ని రాష్ట్రాల్లో కోర్టు తీర్పుల మూలంగా ఈ నిర్ణయాలు అమలులోకి రాలేదు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం వర్గీకరణపై తీసుకున్న నిర్ణయాన్ని సవాలు చేస్తూ వచ్చిన వాజ్యంపై వర్గీకరణ రాజ్యాంగబద్ధం కాదని సుప్రీం కోర్టు 2005లో తీర్పునిచ్చింది. ఈ తీర్పును సవాలు చేస్తూ వచ్చిన అనేక పిటిషన్లన్నింటిని కలిపి విచారించిన ఏడుగురు సభ్యుల ధర్మాసనం 2024 ఆగష్టు 1వ తేదీన తన తీర్పును వెలువరించింది. తీర్పులో వివాదాస్పదంగా మారిన కొన్ని ముఖ్యాంశాలను పరిశీలిద్దాం. రాజ్యాంగంలో 341 అధికరణం రాష్ట్రాలు ఎస్సీ వర్గీకరణ చేయడానికి అనుమతించదన్న వాదనను కోర్టు తిరస్కరించింది. ఎస్సీ, ఎస్టీ జాబితాలపై నిర్ణయించే హక్కు పార్లమెంటుదై నందున వర్గీకరణ అంశం కూడా పార్లమెంటు పరిధిలోనిదని, ఇందులో రాష్ట్రాల జోక్యానికి తావు లేదన్న వాదనను తిరస్కరిస్తూ, తమ పరిస్థితులను బట్టి రాష్ట్రాలు నిర్ణయం తీసుకోవచ్చునని స్పష్టం చేసింది. వర్గీకరణ చేసే హక్కు పార్లమెంటుదా, రాష్ట్రాలదా అనే అంశంకన్నా, అసలు వర్గీకరణ చెయ్యడం అవసరమా లేదా అన్నది ముఖ్యం. ఈ అంశంపై స్పష్టత వస్తే ఎక్కడి నుండి ప్రారంభించడం బాగుంటుందన్న అంశం క్షేవలం సాంకేతిక, ఆచరణాత్మక సమస్య అవుతుంది. వర్గీకరణ చట్టబద్ధమా కాదా అన్న అంశాన్నే కాకుండా సమానత్వం సాధించడం అన్న కోణంలో కూడా వర్గీకరణ సమంజసమేనని కోర్టు అభిప్రాయపడింది. ఎస్సీ తరగతి అస్పృశ్యత 'అంటరానితనం' గురయ్యే కులాల బృందంగా ఏర్పడినందున అది ఒక 'ఏకఖండ' (హెూమోజీనియస్) బృందం, అందువలన దాన్ని విడదీయడం సమంజసం కాదన్న వాదనను కోర్టు తిరస్కరించింది. అస్పృశ్యతకు ఎస్సీ తరగతిలో ఉన్న ఉపకులాన్ని గురవుతున్నా వాటి మధ్య అన్ని విషయాలలో ఏకరూపత లేదు. సామాజిక, ఆర్థిక, విద్యా విషయాలలో వ్యత్యాసం వుందని, హెటటిరోజీనియస్ బృందమని కోర్టు భావించింది. ఈ వ్యత్యాసాలను అధిగమించడానికి వర్గీకరణ సమంజసమేనని కోర్టు చెప్పింది. ఈ అంశంపై కోర్టు సరైన సమాచారం/ డేటా లేకుండానే నిర్ధారణ చేసిందని ఆక్షేపణలు వచ్చాయి. ఈ విమర్శలో పసలేదు. ఇప్పటికే కొన్ని రాష్ట్రాలు నియమించిన అధ్యయన కమిషన్ల రిపోర్టులు అంతర్గతంగా ఎస్సీ ఉప కులాల మధ్య వున్న వ్యత్యాసాలను బహిర్గతం చేశాయి. 2011 జనరల్ సెన్సెస్‌లో ఎస్సీ ఉపకులాలపై ఉన్న సమాచారాన్ని పరిశీలించినా వ్యత్యాసాలపై నిర్ద్వంద్వమైన సమాచారం దొరుకుతుంది. కొంత మంది వ్యత్యాసాలున్నాయని అంగీకరిస్తూనే, ఎస్సీలలో వెనకబడిన ఉపకులాలు, ముందంజలో ఉన్న కులాలతో పోటీ పడగల స్థాయికి రావడానికి అవసరమైన ప్రత్యేక సదుపాయాలను అదనంగా కేంద్రం, రాష్ట్రాలు కల్పిస్తే సరిపోతుందని వర్గీకరణ అవసరం లేదని అంటున్నారు. ఈ సూచనలో అభ్యంతరం పెట్టాల్సిందేమీ లేదు కానీ ఇది వర్గీకరణకు ప్రత్యామ్నాయం కాదు. దానికి జత చేయాల్సింది మాత్రమే. వర్గీకరణ అనేది రిజర్వేషన్ హక్కులో భాగంగా వుంటుంది. వర్గీకరణ వలన లాభం ఏ కొద్దిపాటిదైనా, తక్షణం అందుబాటులోకి వస్తుంది. సదుపాయాలు ప్రభుత్వాల దయాదాక్షిణ్యాలపై ఆధారపడి వుంటాయి. 'వర్గీకరణ' రిజర్వేషన్ల వ్యవస్థను ఉనికిలోకి తెచ్చిన మౌలిక భావనకు భంగం కల్గిస్తుందని గతం నుండి వస్తున్న విమర్శ. ఇప్పుడు కోర్టు ఇచ్చిన తీర్పుపై కూడా వస్తున్నది. అణచివేత, అస్పృశ్యత వంటి సామాజిక అంశాలు రిజర్వేషన్ల వ్యవస్థ ఉనికికి ప్రాతిపదిక అని ఇప్పుడు కోర్టు వెనకబాటుతనం, తగ్గిన ప్రాతినిథ్యం వంటి అంశాలను ప్రవేశపెట్టి రిజర్వేషన్‌కున్న ప్రాతిపదికను బలహీనం చేస్తున్నదని ఈ విమర్శ సారాంశం. ఈ విమర్శకు తగిన ప్రాతిపదిక వుందని అనుకోలేం. ఎస్సీలలో అంతర్గత వ్యత్యాసాలను అధిగమించేందుకు ముందుకు వచ్చిన అంశాన్ని రిజర్వేషన్ల మౌలిక భావనకు వ్యతిరేకం అని భావించడానికి ఆస్కారం లేదు. మన దేశంలో రిజర్వేషన్ల చారిత్రక నేపథ్యం, అస్పృశ్యత లేని తరగతులకు కూడా రాజ్యాంగం రిజర్వేషన్లు కల్పించిన తీరును పరిశీలిస్తే, రిజర్వేషన్లను, ప్రాతినిధ్యాలకు ఏదో ఒక్క అంశం ప్రాతిపదికగా వున్నది అనుకోవడం సాధ్యం కాదు. సామాజిక అణచివేత, అస్పృశ్యతలను నేరాలుగా రాజ్యాంగం ప్రకటించింది. వాటిని ఎదుర్కోవడానికి ప్రభుత్వాలు చట్టాలు కూడా తెచ్చాయి. అవి అధ్వాన్నంగా అమలు చేయబడుతున్నాయనేది వేరే విషయం. అయితే సామాజిక బలహీనత అధిగమించడానికి చట్టాలే సరిపోవని, విద్య, ఆర్థిక, రాజకీయ సాధికారతలను కూడా ఇవ్వడం అవసరమని భావించే, విద్య, ఉపాధి, రాజకీయ రంగాలలో రిజర్వేషన్లు కల్పించబడ్డాయి. వర్గీకరణ మూలంగా నిండని ఖాళీల సంఖ్య పెరుగుతుందని, వాటిని జనరల్ కోటాలోకి మళ్ళించడం ద్వారా ఎస్సీలకు అన్యాయం జరుగుతుందని కొందరు ఆందోళనను వ్యక్తం చేస్తున్నారు. నిండని ఖాళీలను జనరల్ కోటాలోకి మార్చాలన్న ప్రయత్నం వర్గీకరణ అంశంతో ముడిపెట్టడం సరికాదు. జనరల్ కోటాలోకి మార్చాలనే ప్రయత్నాలు వర్గీకరణ అంశం చర్చకు రాకముందు నుండి జరుగుతున్నాయి. వీటికి వ్యతిరేకంగా జరిగిన ఉద్యమాల మూలంగానే 'బ్యాక్‌లాగ్' అన్న పద్ధతి ప్రవేశ పెట్టబడింది." ఎటువంటి పరిస్థితుల్లో మార్చవచ్చో వివరిస్తూ మార్గదర్శక సూత్రాలను ప్రతిపాదించింది. తీవ్ర అభ్యంతరాలు వ్యక్తం కావడంతో హడావుడిగా ఉపసంహరించుకుంది. ఇటువంటి ప్రయత్నాలను అడ్డుకోవడం తప్ప ఈ అంశాన్ని వర్గీకరణతో ముడిపెట్టడం తప్పు.

# నత్త నివారణకు చర్యలు చేపట్టాలి

### శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయం పరిశోధన సంచాలకులు



**సిద్దిపేట జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 26 (తెలంగాణ పత్రిక):** కూరగాయ పంటల్లో నత్తలు నివారణ చర్యల నిమిత్తం శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వ విద్యాలయపు కూరగాయల పరిశోధన స్థానం శాస్త్రవేత్తలు డాక్టర్ అనితకుమారి, డాక్టర్ ప్రీతం డాక్టర్, వీర సురేష్, ఉద్యాన అధికారి డి. రమేష్ శనివారం రైతు క్షేత్రాన్ని సందర్శించారు. జిల్లాలోని చిన్నకోడూరు మండలం పెద్దకోడూరు గ్రామంలోని రైతులు కనుగుల నాగరాజు, రాగిరి రవి సాగు చేస్తున్న కూరగాయ పంటలను నత్తలు ఆశించి విపరీతంగా నష్టం చేస్తున్నాయని గుర్తించారు. టమాట, చిక్కుడు, మిరపంటను నత్తలు ఆశించి నష్టం చేయడం గమనించడం జరిగిందని, నత్తల నివారణ చర్యలను రైతులకు తెలియజేయడం జరిగింది. నత్తలు తేమ ఎక్కువగా చీకటి ఉన్న ప్రాంతాల్లో ఉండి రాత్రిపూట పంటను ఆశించి నష్టపరుస్తాయి అని తెలియజేశారు. నత్తల నివారణకు రైతులు సామూహికంగా సమగ్ర సస్యరక్షణ చర్యలు చేపట్టాలని తెలియజేశారు. నత్తల నివారణకు చేపట్టవలసిన యాజమాన్య చర్యలను చూసుకున్నట్లయితే నత్త గుల్లలను అన్నిటిని ప్రోగు చేసి ఉప్పు నీళ్లలో వేయడం, నత్తలు రాత్రిపూట తిరుగుతూ ఉంటాయి కాబట్టి ఉప్పు గాని సున్నం గాని పంట చుట్టూ చల్లుకోవాలని చెప్పారు. క్యాబేజీ లేదా బొప్పాయి ఆకులను పొలంలో వేసినట్లయితే నత్తలు ఎక్కువగా ఆకర్షించబడతాయని తర్వాత ఆకులను ఏరి కాల్చివేయాలని చెప్పారు. మెటల్డెహైడె 2.5% గుళికలు ఎకరానికి రెండు కిలోల చొప్పున వేసుకోవాలని సూచించారు. ఉప్పు నీటిలో నానబెట్టిన గోనె సంచులను పొలంలో అక్కడక్కడ అమర్చుకున్నట్లైతే నత్తలు వాటికి ఆకర్షించబడతాయని చెప్పారు. ఒక కిలో తవుడు, 250 గ్రాముల బెల్లం, 100 గ్రాముల మెతోమిల్ కలుపుకొని ఉండలుగా చేసిన విషపు ఎరలను పొలంలో అక్కడక్కడ వేసుకున్నట్లయితే వీటిని తిని నత్తలు చనిపోవడం జరుగుతుందని చెప్పారు. బీరు ద్రావణానికి కూడా ఉపయోగించి నత్తలను ఆకర్షింప చేయవచ్చని.. ఒక గ్లాసులో బీరు పోసి పొలంలో నేలకు సమాంతరంగా అక్కడక్కడా ఏర్పాటు చేసుకున్నట్లయితే వీటికి నత్తలు ఆకర్షించబడి శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విద్యాలయం పరిశోధన సంచాలకులు డాక్టర్ డి. లక్ష్మీనారాయణ చనిపోతాయని తెలిపారు.



### ఇలాయిపల్లిలో మూసి పునర్జీవన ప్రజా చైతన్య యాత్రలో కార్పొరేటర్ సింగిరెడ్డి పద్మా రెడ్డి

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి/ ఉప్పల్ అక్టోబర్ 26( తెలంగాణ పత్రిక)** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి మూసీ నది పునరుజ్జీవన ప్రజా చైతన్య యాత్ర పిలుపుమేరకు మేడ్చల్ నియోజకవర్గ టీపీసీసీ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి వజ్రేష్ యాదవ్ ఆదేశాలతో బోడుప్పల్ మున్సిపల్ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ ఆధ్వర్యంలో బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ 5వ డివిజన్ కార్పొరేటర్ సింగిరెడ్డి పద్మారెడ్డి వివిధ డివిజన్ల కార్పొరేటర్లు కో ఆప్షన్ సభ్యులు పెద్ద ఎత్తున పిలాయిపల్లి తరలి వెళ్లడం జరిగింది. టీపీసీసీ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి వజ్రేష్ యాదవ్ మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి సమక్షంలో ఘట్కేసర్ మండల హయత్ నగర్ మండల్ కి సంబంధించి వివిధ గ్రామాల నుంచి పెద్ద ఎత్తున తరలివచ్చిన రైతులకు మహిళ రైతులకు సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిధిలోని అన్ని మండలాలు, కార్పొరేషన్లు, మునిసిపాలిటీలు అధ్యక్ష కార్యదర్శులు,మేయర్లు, డిప్యూటీ మేయర్లు,మున్సిపల్ చైర్మన్లు,వైస్ చైర్మన్లు, మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు మహిళ నాయకురాలు తదితరులు పాల్గొన్నారు,

# బీజేపీ ఎస్సీ మోర్చ జిల్లా అధ్యక్షులు కోడి రమేష్ ఆధ్వర్యంలో ధర్నా

**బెల్లంపల్లి, అక్టోబర్ 26 (తెలంగాణ పత్రిక)**బెల్లంపల్లి ఆర్డిఓ కి వినతి పత్రం అందించిన బిజెపి నాయకుడు కోడి రమేష్ ఆయన మాట్లాడుతూ బెల్లంపల్లి నియోజకవర్గంలో అసలు ప్రభుత్వం ఉందా లేక ప్రభుత్వాన్ని ప్రైవేటుపరం చేశారా. సామాన్య మానవుడు ఇల్లు కట్టుకుందామని భూమి పూజ చేసుకొని ముగ్గు పోస్తేనే రెవెన్యూ వాళ్లు మునిసిపాలిటీ వాళ్లు సింగరేణి వాళ్ళు నానా బీభత్సం చేస్తారే మరి అలాంటిది పెద్దనపల్లి శివారు హైవే రోడ్డుకు ఆనుకొని ప్రకృతి సిద్ధంగా ప్రవహించే ఒక వాగు పైన వంతెన నిర్మాణం మామూలు విషయం కాదు కట్టడం కూడా పూర్తయింది.కాసిపేట మండలం పెద్దనపల్లి శివారు పరిధిలో ఇటీవల ఒక ధార్మిక సంస్థ ఆధ్వర్యంలో పెద్ద కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమానికి వెళ్లే మార్గంలో ప్రకృతి సిద్ధంగా ప్రవహిస్తున్న వాగు ఉండటంతో సదరు కార్యక్రమ నిర్వాహకులు అధికారుల అనుమతి లేకుండా డబ్ల్యూ ఏ ఎల్ టి ఏ. చట్టం ఉల్లంఘించి కాంక్రీట్ సహాయంతో పర్మినెంట్ వంతెన నిర్మించారు. ఈ విషయమై గతంలో అధికారులకు పలు ఫిర్యాదులు అందగా మంచిర్యాల ఇరిగేషన్ డిఈ, అక్రమంగా నిర్మించిన వంతెనను కూల్చివేయాలని సంబంధిత ఏఈ ఇరిగేషన్ కి ఆదేశించడమైనది. కానీ ఇప్పటివరకు అటువంటినని కూల్చివేయడం జరగలేదు. అని తెలిపారు. అదేవిధంగా ఆర్డీవో ఇరిగేషన్ డిపార్ట్మెంట్ అధికారులు ఇట్టి విషయంలో చొరవ తీసుకొని డబ్ల్యూ ఏ ఎల్ టి ఏ చట్టం ప్రకారం అక్రమంగా నిర్మించిన వంతెనను తొలగించాలి నిర్మాణం చేపట్టిన వారిని అరెస్టు చేసి జైలుకు పంపించాలి లేనియెడల బిజెపి ఎస్సీ మోర్చా ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ముందు సంబంధిత మంత్రుల ఇంటిముందు ధర్నాలు చేస్తాము అని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాసిపేట మండల అధ్యక్షులు సూరం సంపత్ కుమార్. బెల్లంపల్లి పట్టణ ఉపాధ్యక్షులు రామ్ చందర్. ఎస్సీ మోర్చా పట్టణ అధ్యక్షులు కనకం శ్రీనివాస్. జీదుల రాములు. ఎస్సీ మోర్చా జిల్లా కార్యదర్శి కోడి సురేష్. రెడ్డి బాలరాజు, విష్ణువర్ధన్. ధగడ్ సాయి, బిజెపి నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.











### ఈ నెల 30వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలి

### మందమర్రి ప్రభుత్వ ఐటిఐ కళాశాల ప్రిన్సిపల్ జి దేవానంద్



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 26 (తెలంగాణ పత్రిక): ఆగస్టు**-2024 సెక్షన్ కొరకు ఎన్ సి వి టి ప్యాట్రన్ క్రింద వివిధ ఇంజనీరింగ్, నాన్-ఇంజనీరింగ్ ట్రేడ్స్ లలో శిక్షణ పొందేందుకు అభ్యర్థులు ఈ నెల 30వ తేదీ లోగా దరఖాస్తు చేసుకోవాలని మందమర్రి ప్రభుత్వ ఐటిఐ కళాశాల ప్రిన్సిపల్ జి దేవానంద్ ఒక ప్రకటనలో తెలిపారు. మందమర్రి ప్రభుత్వ ఐటిఐ, ఎటిసి లలో 7వ దఫా అడ్మిషన్లకు ఆన్లైన్ లో దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని, అభ్యర్థులు **https://iti.telangana.gov.in** వెబ్సైట్ ద్వారా తమ నిజ ధృవపత్రాలతో దరఖాస్తు చేసుకోవాలని, ఆన్లైన్ లో దరఖాస్తు చేసే సమయంలో పేరు, తండ్రి పేరు, తల్లి పేరు, పుట్టిన తేది ఇతర వివరాలను ఎస్ ఎస్ సి మెమో ఆధారంగా నమోదు చేయాలని, ఒకసారి ఆన్లైన్ దరఖాస్తు చేసి సీటు పొందిన తరువాత ఎలాంటి మార్పులు, చేర్పులకు అవకాశం ఉండదని, మొబైల్ నంబర్, ఈ-మెయిల్ అడ్రస్లు సంబంధిత అభ్యర్థివి మాత్రమే నమోదు చేయాలని తెలిపారు. డ్రాఫ్ట్ మెన్ సివిల్ ట్రేడ్ లో 13 ఖాళీలు, బేసిక్ డిసైనర్ అండ్ వర్చువల్ వెరిఫైయర్ (మెకానికల్-ఎటిసి) ట్రేడ్ లో 14 ఖాళీలు ఉన్నాయని, ఆసక్తి, అర్హత గల అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

# కామారెడ్డి ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యవర్గ సమావేశం

### -ఉమ్మడి జిల్లా గౌరవ అధ్యక్షులు కంతి పొచ్చిరం మాదిగ ఆధ్వర్యంలో



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 26. తెలంగాణ పత్రిక:** కామారెడ్డి జిల్లా అధ్యక్షులు రూసేగాం భూమయ్య మాదిగ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎస్సీ వర్గీకరణపై సుప్రీమ్ కోర్టు ఇచ్చిన తీర్పునువెంటనే అమలు చేస్తానని అసెంబ్లీ సాక్షిగా ఇచ్చిన మాటను అమలు చేయకుండా ఉత్తమ్ కుమార్ రెడ్డి నేతృత్వంలో కమిటీ వేసి కాలయాపన చేస్తున్నారు.అది అమలు చేయకపోవడం వల్ల మాకు రావలసిన ఉద్యోగాలు గ్రూప్ 1,డీఎస్సీ లలో నష్టపోవడం జరిగింది. కాబట్టి ప్రభుత్వం కాలయాపన చేయకుండా హర్యానా ప్రభుత్వాన్ని ఆదర్శంగా తీస్కొని వెంటనే అమలు చేయాలి.అలాగే ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన అంబేద్కర్ అభయహస్తం పథకం ధ్వారా ప్రతి ఒక్క లబ్ధిదారునికి 12. లక్షల రూపాయలు ఇవ్వాలన్నారు. గతంలో ఇచ్చిన ప్రభుత్వం భూమి దళితుల దగ్గర ఉన్న అసైన్డ్ భూములను ఇచ్చిన భూమిని పట్టలుగా తిరిగి ఇవ్వాలని మాదిగ మాదిగ ఉపకులాల వారికి విద్య ఉద్యోగ రాజకీయ సామజిక రంగాలలో అవకాశాలు కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్.చేస్తున్నాము అని అన్నారు. అలాగే అంబేద్కర్ అభయహస్తం పథకం వెంటనే అమలు చేయాలని ఈ నెల 28 న అన్ని నియోజకవర్గాల ఎమ్మెల్యే లకు మెమోరాండం ఇవ్వాలని రాష్ట్ర నాయకత్వానికి పిలుపునిస్తూ నవంబర్ 3 న హైదరాబాద్ లో జరిగే రాష్ట్ర సాధస్సును విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్ ఉమ్మడి జిల్లాల అధ్యక్షులు కంతి పొచ్చిరం మాదిగ,జిల్లా ఉపాధ్యక్షులు సింగం కాశిరం మాదిగ నియోజకవర్గ,అధ్యక్షులు వెండి యాదవరావు బాన్సువాడ మండల అధ్యక్షులు రాములు మాదిగ తదితరులు పాల్గొన్నారు.

### ఉప్పల్ మినీ శిల్పారామం లో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలు,



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి/ ఉప్పల్ అక్టోబర్ 26( తెలంగాణ పత్రిక)**ఉప్పల్ మినీ శిల్పారామం లో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా శనివారం సిద్ధ నాట్య కళా సమితి వారు "నాదం" ఊతుకాడు వెంకట కవి రచించిన సంకీర్తనలకి కళాకారులూ నర్తించారు. ప్రాణవాకారం, జటాధరా, కళింగ నర్తన, సకళలోక, మాధవ హృదయ , కళ్యాణ రామ మొదలైన అంశాలను గురు సుధామాల, గురు వాణి రమణ , గురు రేణుక ప్రభాకర్,గురు శ్రీలత, గురు భరణి, గురు నళిని, గురు చంద్రశేఖర్ శిష్య బృందం. ఈ కార్యక్రమానికి వసుంధర, డిప్యూటీ డైరెక్టర్, కళాశ్రీ డాక్టర్ పి రమాదేవి, ప్రముఖ గాత్ర విద్వాన్సులు డాక్టర్ రమాప్రభ, రంజిత్ ఆకుల మొదలైన వారు ముఖ్య అతిధులుగా విచ్చేసి కళాకారులను అభినందించారు.

### ఎక్సైజ్ కార్యాలయంలో వినతి పత్రం తిరస్కరణ



చేర్యాల, అక్టోబర్ 26, (తెలంగాణ పత్రిక): మద్యం అమ్మకాలు జోరుగా జరుగుతున్నాయని, గ్రామాలలో బెల్టు షాపులకు కొదవ లేకుండా పోతుందని, దీనివల్ల కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని, చర్యలు తీసుకోవాలని కోరుతూ పట్టణానికి చెందిన అంబటి అంజయ్య గౌడ్, జహీరుద్దీన్, బండి శ్రీనివాస్ గౌడ్, బసవరాజు రాజులు శనివారం వినతి పత్రం ఇచ్చేందుకు ఎక్సైజ్ కార్యాలయాని వెళ్లారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ కార్యాలయంలో సీఐ అందుబాటులో లేకపోవడంతో డ్యూటీలో ఉన్న కానిస్టేబుల్ వినతి పత్రాన్ని తీసుకోవడానికి అంగీకరించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో వినతి పత్రం ఇవ్వకుండానే వెనుతిరిగిన వారు డ్యూటీలో ఉన్న కానిస్టేబుల్ వినతి పత్రం తీసుకోకపోవడం విడ్డూరంగా ఉందని అన్నారు. ఏ కార్యాలయంలో నైనా పై అధికారులు లేనప్పుడు డ్యూటీలో ఉన్న జూనియర్ అసిస్టెంట్, సీనియర్ అసిస్టెంట్ అయినా వినతి పత్రాలు స్వీకరిస్తారని ఇక్కడ తీసుకోకపోవడం ఏమిటని ప్రశ్నించారు. ఇప్పటికైనా గ్రామాలలో పట్టణాలలో మద్యం అమ్మకాలపై దృష్టి సారించి యువత తప్పుదారి పట్టకుండా, కుటుంబాలు రోడ్డున పడకుండా చూడాలని వారు కోరారు.

# బెల్లంపల్లి జూనియర్ సివిల్ జడ్జి క్వార్టర్‌ని ప్రారంభించిన హైకోర్టు జడ్జి






**బెల్లంపల్లి అక్టోబర్ 26 (తెలంగాణ పత్రిక)** బెల్లంపల్లి పట్టణంలో గల కన్నాల రాష్ట్రీయ రహదారిపై నూతనంగా నిర్మించిన బెల్లంపల్లి సివిల్ జడ్జి గృహాన్ని శనివారం రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి ఇ.వి వేణుగోపాల్ ప్రత్యేక పూజలు నిర్వహించి లాంఛనంగా ప్రారంభించారు. ముందుగా బెల్లంపల్లి సివిల్ జడ్జి జె.ముఖేష్, మంచిర్యాల డిసిపి ఎగ్గడి భాస్కర్, అసిస్టెంట్ కలెక్టర్ మోతిలాల్, బెల్లంపల్లి ఏసిపి ఏ. రవికుమార్ లతో పాటు బార్ అసోసియేషన్ సభ్యులు పుష్పగుచ్చాలు అందించి, గుస్సాడీ నృత్యాలతో హైకోర్టు ప్రధాన న్యాయమూర్తికి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం నూతన కోర్టు ప్రాంగణంలో పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించి జడ్జి నివాస గృహానికి ప్రారంభోత్సవం చేశారు.ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి ఆర్డీవో హరికృష్ణ, తహసీల్దార్ జ్యోష్న, ఎంపీడీవో మహేందర్, బెల్లంపల్లి రూరల్, మందమర్రి, తాండూర్ సిఐలు సయ్యద్ అఫ్జలొద్దీన్, శశిధర్ రెడ్డి, కుమారస్వామి, ఎస్సైలు రమేష్, ప్రవీణ్, ప్రసాద్,ఆంజనేయులు, ప్రసాద్, మంచిర్యాలకు చెందిన సీనియర్ న్యాయవాదులు ఎం.రవీందర్ రావ్, కోట మల్లయ్య, బెల్లంపల్లికి చెందిన సీనియర్ న్యాయవాదులు గోపి కిషన్ సింగ్, ఎం శ్రీనివాస్ ,బార్ అసోసియేషన్ అధ్యక్షులు చిప్ప మనోహర్, న్యాయవాదులు అంకం శివ కుమార్, చేను రవికుమార్, ఎల్. రాము, సింగతి రాజేష్, సంతోష్, రాజేష్, రాజు, అనిల్, సంతోష్, ఎం .సంగీత, టి. ఉమారాణి లతోపాటు కోర్టు సిబ్బంది, అటవీ, పోలీసు శాఖ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# సాలిడ్ వేస్ట్ మేనేజ్ మెంట్ నిర్వహణ లో సూర్యాపేట మున్సిపాలిటీ కృషి అభినందనీయం



**తెలంగాణ పత్రిక సూర్యాపేట జిల్లా ప్రతినిధి అక్టోబర్ 26 :** పట్టణంలో సాలిడ్ వెస్ట్ మెంట్ నిర్వహణలో భాగంగా అవలంబిస్తున్న నూతన పారిశుద్ధ్య విధానాన్ని పురపాలక పరిపాలన శాఖా సంచాలకులు ,తెలంగాణ రాష్టం ఆదేశాల మేరకు సూర్యాపేట పట్టణాన్ని శనివారం రోజున మహబూబ్ బాద్, నాగర్ కర్నూల్ జిల్లా పరిధిలోని కల్వకుర్తి ,అచ్చం పేట,కొల్లాపూర్, నాగర్ కర్నూల్ ,డోర్నకల్ ,తొర్రుర్ , మర్రిపెడ మున్సిపల్ కమిషనర్లు, సానిటరీ ఇన్స్పెక్టర్లు,ఎన్విరాన్ మెంట్ ఇంజనీర్లు, సందర్శించి పట్టణంలోని పుల్లారెడ్డి చెరువు ప్రక్కన సీవరేజ్ ట్రీట్ మెంట్ ప్లాంట్ ను సందర్శించి మురికి నీటిని ట్రీట్ మెంట్ చేసే విధానాన్ని పరిశీలించి నీటిని ట్రీట్ మెంట్ చేసే విధానాన్ని అక్కడ వున్న ఇంజనీర్లను అడిగి తెలుసుకున్నారు.బాలెంల డంపింగ్ యార్డ్ ను సందర్శించి డంపింగ్ యార్డ్ లో నిర్వహిస్తున్న సెమి ఆటో మీటర్ సాలిడ్ వెస్ట్ మేనేజ్ మెంట్ ప్లాంట్ ను సందర్శించి మిక్సుడ్ వెస్ట్ చెత్తను సెగ్రి గ్రేషన్ చేయు విధానాన్ని వేరు చేసిన తర్వాత చెత్తను స్టోరేజ్ చేయు విధానాన్ని పరిశీలించారు,అనంతరం జమున నగర్ డంపింగ్ యార్డ్ లో తడి – పొడి చెత్తను వేరుచేసి సేంద్రియ ఎరువు తయారీ విధానాన్ని, వాన పాములు ఉత్పత్తి అయ్యే విధాన్నాన్ని అధ్యయనం చేశారు.ప్లాస్టిక్ వెస్ట్ క్యారీ బ్యాగులను శుద్ధి చేసి గ్రెన్డింగ్ చెసి ప్లాస్టిక్ షడ్డర్ మిషన్ ద్వారా ప్లాస్టిక్ ను ముడి పదార్థంగా చేసి తయారు చేస్తున్న టైల్స్, ఇటుకలు తయారి విధానాన్ని పరిశీలించారు.ప్లాస్టిక్ ముడిపదార్థాన్ని పైపుల తయారీకి అమ్మడం జరుగుతుందని అని వాటి ద్వారా మున్సిపాల్టీకి ఆదాయం సమకూరుతుంది అని మున్సిపల్ ఛైర్మెన్ పెరుమాళ్ళ అన్నపూర్ణ శ్రీనివాస్ తో పాటు కమీషనర్ బి. శ్రీనివాసు తెలిపారు. అదియే కాకుండా త్వరలో ప్లాస్టిక్ వెస్ట్ నుండి స్పీడ్ బ్రేకర్లు తయారు




చేయటానికి రూపకల్పన చేయుట జరుగుతుంది అన్నారు.ఈ కార్యక్రమంలో అచ్చంపేట కమీషనర్ శ్యామ్ సుందర్, కొల్లాపూర్ కమీషనర్ శ్రీనివాస్, నాగర్ కర్నూల్ కమీషనర్ నరేష్ బాబు,మహబూబ్ బాద్ కమీషనర్ రవీంద్ర యాదవ్ ,డోర్నకల్ కమీషనర్ నరేష్ రెడ్డి ,తోరూర్ కమీషనర్ శాంతి కుమార్,మర్రిపెడ కమీషనర్ వెంకటస్వామి మున్సిపల్ డి.ఇ.సత్యారావు, సానిటరీ ఇన్స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్,హెల్త్ అస్సిటెంట్ సురేష్, ఇంచార్జి సానిటరీ ఇన్స్పెక్టర్ బూర సతీష్,ఎన్విరాన్ మెంట్ ఇంజనీర్ శివప్రసాద్,జూనియర్ అస్సిటెంట్ లు ఎండి.గౌసుద్దీన్, ఎస్.ఎస్.ఆర్.ప్రసాద్,యాదగిరి, ఇండ్ల మనోజ్ ,తాళ్లపల్లి శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

## కబ్రస్థాన్ లో మద్యం సీసాలు, చెత్తా చెదారం



**ఎల్లారెడ్డి పేట,తెలంగాణ పత్రిక అక్టోబర్26:** రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డి పేట మండలంలోని బొప్పాపూర్ గ్రామానికి చెందిన ముస్లిం ల కబ్రస్థాన్ స్మశాన వాటికలో మద్యం సీసాలు,చెత్త చెదారం వేసి కొందరు వ్యక్తులు అపరి శుభ్రం చేశారని గ్రామానికి చెందిన కొందరు ముస్లిం లు తెలిపారు.మరణించిన ముస్లింల మృత దేహాలను ఖవనం చేసే కబ్రస్థాన్ ను ముస్లింలు అతి పవిత్ర స్థలంగా భావిస్తుండగా మద్యం సేవించి కొందరు మద్యం ప్రియులు ఖాళీ మద్యం బాటిళ్లు,వాటర్ బాటిళు ,, కబ్రస్థాన్ ప్రహరీ గోడ లోపల వేస్తూ పవిత్ర స్థలాన్ని అపవిత్రం చేస్తున్నారని ,కాంపౌండ్ వాల్ ముందు చెత్తా,చెదారం వేస్తూ కబ్రస్థాన్ పరిసరాలను అపరి శుభ్రం చేస్తున్నారని గ్రామ ముస్లిం లు ఆవేదన వ్యక్తం చేశారు. కబ్రస్థాన్ లో మద్య సీసాలు,బాటిళ్లు,చెత్త చెదారం వేసే వారు ఎవరన్నది గుర్తించి తగిన చర్యలు తీసుకోవాలని స్థానిక ముస్లిం లు గ్రామ పంచాయతీ అధికారులను ,సిబ్బందిని కోరారు.

# రక్తదానం ప్రాణదానం తో సమానం

### అత్యవసర సమయంలో క్షతగాత్రులకు ఇది చాలా ఉపయోగం

### సూర్యాపేట జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్



**తెలంగాణ పత్రిక సూర్యాపేట జిల్లా ప్రతినిధి అక్టోబర్ 26 :** పోలీసు అమరవీరుల సంస్మరణ కార్యక్రమాలలో భాగంగా శనివారం సూర్యాపేట జిల్లా పోలీస్ కార్యాలయం నందు ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ రక్తదాన శిబిరం నందు జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ పాల్గొని మొదటగా రక్తదానం చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున యువత పాల్గొని వారి రక్తాన్ని దానం చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ మాట్లాడుతూ పోలీసు అమరవీరుల త్యాగాల అస్మారకంగా ఈ రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశామని, అత్యవసర సమయాల్లో ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామని ఈ కార్యక్రమం ద్వారా తెలియజేశామన్నారు. పోలీసుల త్యాగాలు బలిదానాలను ప్రజలు గుర్తించాలని శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసులతో భాగస్వామ్యం కావాలని ఎస్పి విజ్ఞప్తి చేశారు. రక్తదానం ప్రాణదానమని ప్రమాదాల బారిన పడిన క్షతగాత్రులకు అత్యవసర సమయంలో ఎందరో రక్తం అందగా ప్రాణాలు కోల్పోతున్నారని, అలాంటి పరిస్థితి రాకుండా అవసరమైన వారికి సరైన సమయంలో రక్తం అందాలని రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు. పెద్ద ఎత్తున యువత తరలివచ్చి రక్తదానం చేయడం సంతోషకరమైన విషయం అని అన్నారు. సూర్యాపేట జిల్లా ఆసుపత్రి సిబ్బంది పాల్గొని రక్త దాతల నుండి రక్తాన్ని సేకరించారు. అలాగే తలసేమియా పిల్లలకు ఉపయోగపడే విధంగా తలసేమియా పరిరక్షణ స్వచ్ఛంద సంస్థ వారు కూడా దాతల నుండి రక్తాన్ని సేకరించారు. ఈ శిబిరం నందు యువత, పోలీసు సిబ్బంది కలిసి 200 మంది రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో అడ్మిన్ అదనపు ఎస్పి నాగేశ్వర రావు, ఏఆర్ అదనపు ఎస్పీ జనార్ధన్ రెడ్డి, ఏఆర్ డిఎస్పి నరసింహా చారి, సూర్యాపేట డి.ఎస్.పి రవి, ఆర్ఐ నారాయణ రాజు, సిఐలు రాజశేఖర్, సురేందర్ రెడ్డి, శ్రీను, రఘువీర్ రెడ్డి, ఎస్సై లు, ఆర్ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

# అంగన్వాడి స్కూల్ కు మూత్రశాల నిర్మాణం చేయించిన....

### -మాజీ జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్



**ఆమనగల్లు అక్టోబర్ 26 (తెలంగాణ పత్రిక)** అంగన్వాడి పాఠశాలలో మూత్రశాల నిర్మాణం చేసి అప్పజేప్పిన మాజి జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్ అని జంగారెడ్డిపల్లి మాజీ ఉప సర్పంచ్ మల్లేష్ అన్నారు. రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం జంగారెడ్డిపల్లి గ్రామంలో అంగన్వాడీ పాఠశాలలో మూత్రశాల లేక పిల్లలు ఇబ్బంది పడుతుండడం చూసి మాజీ ఎంపీపీ నిర్మల శ్రీశైలం గౌడ్ ద్వారా విషయం తెలుసుకున్న ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ తలకొండపల్లి మాజీ జడ్పీటీసీ మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ తన ట్రస్ట్ ద్వారా బాత్రూం ఏర్పాటు చేయించి పాఠశాలకు అప్పగించడం జరిగింది. ఈ సందర్భంగా మల్లేష్ మాట్లాడుతూ అంగన్వాడి పిల్లల ఇబ్బంది చూసి నిర్మాణం జేసిన మాజి జెడ్పిటిసి ఉప్పల్ వెంకటేష్ కు రుణపడి ఉంటామని తెలియజేశారు. మాజీ ఎంపీపీ నిర్మల శ్రీశైలం గౌడ్ కు ధన్యవాదాలు తెలియజేశారు. ఇందుకు సహకరించిన మాజీ ఎంపీపీ, మాజీ జెడ్పిటిసి , మాజీ ఉప సర్పంచ్ కి అంగన్వాడీ టీచర్ గిరిజ మరియు విద్యార్థులు తల్లితండ్రులు గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలియజేసారు.

# జాతీయ రహదారి నిర్మాణం పనులను వేగవంతం చేయాలి

### ఆదేశించిన హుస్నాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ ఆకుల రజిత వెంకన్న



**హుస్నాబాద్ నియోజకవర్గం ప్రతినిధి అక్టోబర్ 26 (తెలంగాణ పత్రిక)**హుస్నాబాద్ పట్టణంలో కొనసాగుతున్న జాతీయ రహదారి నిర్మాణం పనులను వేగవంతం చేయాలని హుస్నాబాద్ పురపాలక సంఘం చైర్ పర్సన్ ఆకుల రజిత వెంకన్న ఆదేశించారు. శనివారం హుస్నాబాద్ మున్సిపల్ కార్యాలయంలో చైర్ పర్సన్ ఆకుల రజిత వెంకన్న అధ్యక్షతన నేషనల్ హైవే అధికారులు, కాంట్రాక్టర్లతో సమావేశం జరిగింది. ఈసందర్భంగా చైర్ పర్సన్ ఆకుల రజిత మాట్లాడుతూ, హైవే పనుల నత్తనడక కారణంగా పట్టణ ప్రజలు, వ్యాపారస్తులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. రోడ్లు, డ్రైనేజీ నిర్మాణం, లైటింగ్ పనులు నెమ్మదిగా జరుగుతున్నాయని , 15 రోజులుగా స్ట్రీట్ లైట్స్ వెలుగకపోవడంతో ప్రధాన రహదారి అంధకారంలో మగ్గుతోందని ఆవేదన వ్యక్తంచేశారు. ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని నిర్మాణ పనులను తొందరగా పూర్తి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున్ గౌడ్ , నేషనల్ హైవే ఇంజనీర్ల తోపాటు కాంట్రాక్టర్లు పాల్గొన్నారు.

# సమగ్ర సమరచారంతో స్మార్ట్ కార్డులు..

### సాగు చేసే భూములకే రైతు భరోసా..

### చెక్కుల పంపిణీలో ఎమ్మెల్యే..



**(తెలంగాణ పత్రిక) నెల్లికుదురు అక్టోబర్ 26:** సమగ్ర సమాచారంతో రాష్ట్రంలోని పేదలందరికీ త్వరలో స్మార్ట్ కార్డులు పంపిణీ చేయనున్నట్లు ఎమ్మెల్యే డా. భూక్య మురళి నాయక ప్రకటించారు. మండల కేంద్రం రైతు వేదికలో తహసిల్దార్ కోని చింతల రాజు అధ్యక్షతన జరిగిన సమావేశంలో వివిధ గ్రామాలకు చెందిన 96 మందికి కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మురళి నాయక్ మాట్లాడుతూ.. సంబంధిత కార్డులలో మహిళలే కుటుంబ యజమానురాలుగా ఉంటారన్నారు.రైతు భరోసా సైతం త్వరలోనే ఇస్తామని బోళ్లు,రాళ్లు,గుట్టలు,రియల్ ఎస్టేట్ భూములను మినహాయించి సాగు భూములకు ఇవ్వనున్నట్లు తెలిపారు. ఇందిరమ్మ ఇళ్లలో పేదలకు తమ ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందన్నారు.కేవలం ఇందిరమ్మ కమిటీలు ప్రామాణికం కావని ప్రజలే ప్రామాణికమన్నారు. కాంగ్రెస్ ఆధ్వర్యంలోని రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం,గృహజ్యోతి,ఆరోగ్యశ్రీ రూ. 10 లక్షల పెంపు, రుణమాఫీ తదితర పథకాలను ప్రవేశపెట్టిందని గుర్తు చేశారు. పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత కాంగ్రెస్ నాయకులది కార్యకర్తలదేనన్నారు. మీడియా సమావేశాలు ఏర్పాటు చేసి అంతర్గత విషయాలు చెప్పుకోవద్దని, నాలుగు గోడల మధ్య అందరము కలిసి చర్చించుకుందా మని పార్టీ నాయకులకు కార్యకర్తలకు సూచించారు.రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసిన బిఆర్ఎస్ మనపై సోషల్ మీడియాలో అబద్ధ ప్రచారాలు చేస్తోందన్నారు. వారి కుయుక్తులను తిప్పుకొట్టాలని సూచించారు. కార్యక్రమంలో తహసిల్దార్ కోని చింతల రాజు,ఎస్సై రమేష్ బాబు, ఎండి అబ్దుల్ రెహమాన్ వివిధ గ్రామాల లబ్ధిదారులు, కాంగ్రెస్ పార్టీ జిల్లా బ్లాక్ మండల గ్రామ నాయకులు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# అనారోగ్యంతో కోర్టుప్రాసెస్ సర్వర్ మృతి

### ప్రభుత్వఆర్థిక సాయం అందజేత

### మెదక్ జిల్లా వెల్దుర్తి ప్రతినిధి



**తెలంగాణ పత్రిక అక్టోబర్26 :** అనారోగ్యంతో కోర్టు ప్రాసెస్ సర్వర్ మృతి చెందిన సంఘటన మండలంలోని ఆరే గూడెం గ్రామంలో శనివారం జరిగింది. గ్రామానికి చెందిన కానికే నీలాద్రి 36 మెదక్ జిల్లా కోర్టులో ప్రాసెస్ సర్వర్ గా విధులు నిర్వహిస్తున్నారు. గత కొద్ది రోజులుగా నీలాద్రి అనారోగ్యానికి గురైనట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. వైద్యులకు చికిత్స నిమిత్తం చూపించిన ఆరోగ్య పరిస్థితి బాగాలేక విషమించడంతో మృతి చెందారు.మృతుడికి భార్య జ్యోతి కుమార్తె కావేరి కుమారుడు అభిలుఉన్నారు. ఉద్యోగంచేసే తమను సాదే భర్త అనారోగ్య రూపంలో



మృతువు కబలించడంతో కుటుంబసభ్యులుబంధువుల రోదనలు మిన్నంటాయి. విషయం తెలుసుకున్న మెదక్ జిల్లా కోర్టు జడ్జి లక్ష్మీ శారద గ్రామానికి చేరుకొని నీలాద్రి మృతి పట్ల సంతాపం వ్యక్తం చేశారు ప్రభుత్వంతరఫున అంతక్రియల నిమిత్తం వచ్చే ఖర్చులనుఅందజేశారు. భార్య కుటుంబ సభ్యులు తమను ఆదుకోవాలని జడ్జి ముందు రోధించారు.అలాగే మెదక్ కోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు సుభాష్ చంద్రగౌడ్ అడ్వకేట్లు దుర్గా రెడ్డి శ్రీనివాస్ లోపాటు గ్రామస్తులు గోవిందరెడ్డి బాల మల్లయ్య చాకలి సత్తయ్య బాలిష్ లుఅంత్యక్రియలో పాల్గొన్నారు.

# బలహీన వర్గాలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం: మంత్రి పొన్నం ప్రభాకర్

### శనిగరం ప్రాజెక్ట్ లో చేప పిల్లలు విడుదల

### మత్స్యశాఖకు మొబైల్ మార్కెట్ లు



**హుస్నాబాద్ నియోజకవర్గం ప్రతినిధి, అక్టోబర్ 26, (తెలంగాణ పత్రిక)** బడుగు బలహీన వర్గాలకు తమ కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని రాష్ట్ర రవాణా బిసీ సంక్షేమ శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్ పునరుద్ఘాటించారు. శనివారం హుస్నాబాద్ నియోజకవర్గంలోని కోహెడ మండలం శనిగరం రిజర్వాయర్ లో సిద్దిపేట కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరితో కలిసి ఉచితంగా చేప పిల్లలను విడుదల చేశారు. అంతకు ముందు ప్రాజెక్ట్ వద్ద ప్రత్యేక పూజలు చేశారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, మారుతున్న కాలానికి అనుగుణంగా ప్రతి కుల వృత్తులు మారాలన్నారు. మత్స్యశాఖకు సంబంధించి మొబైల్ మార్కెట్ ల ఏర్పాటు తోపాటు చేపల విక్రయానికి మౌలిక వసతులు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. గంగపుత్ర, ముదిరాజ్ ల ఆర్థికాభివృద్ధికి తమ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని స్పష్టం చేశారు. సిద్దిపేట జిల్లాలో మత్స్య సహకార సంఘాలకు చేయూత ఇవ్వడంతోపాటు నీటి నిల్వలు ఉన్న ప్రతిచోట చేప పిల్లలు విడుదల చేయాలని కలెక్టర్ ను కోరారు. శనిగరం స్టేజి వద్ద ఫిష్ మార్కెట్ ను ఏర్పాటు చేస్తామని హైదరాబాద్ వెళ్లే ప్రజలు ఇక్కడ చేపలు కొనుక్కొని పోయేలా చేపల మార్కెట్ అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఇందుకోసం ప్రభుత్వ స్థలాన్ని పరిశీలించాలని హుస్నాబాద్ ఆర్డీవో రాంమూర్తికి సూచించారు. శనిగరం గెస్ట్ హౌజ్ ను పునరుద్ధరిస్తామని ఇక్కడ టూరిజాన్ని అభివృద్ధి చేస్తామని చెప్పారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర మత్స్యశాఖ అడిషనల్ డైరెక్టర్, సిద్దిపేట మత్స్యశాఖ అధికారులు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కేడం లింగమూర్తి తోపాటు సిద్దిపేట కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పూజల హరికృష్ణ, శంకర్ రాథోడ్ తదితరులు పాల్గొన్నారు.

# వట్టిపల్లికి ఎస్ ఐ లేనట్టేనా




**తెలంగాణ పత్రిక (అక్టోబర్ 26) అందోల్ నియోజకవర్గం:**–నియోజకవర్గంలోని వట్పల్లి మండల్ కి ఎస్ ఐ ఉన్నట్టా లేనట్టా అని ప్రజలు అనుకుంటున్నారు గత రెండు నెలల క్రితం వట్టిపల్లి ఎస్ ఐ ఓ రాజకీయ నాయకుని పుట్టినరోజు వేడుకలు నిర్వహించి సస్పెండ్ అయిన విషయం తెలిసిందే అయినను ఇప్పటివరకు వట్టిపల్లి మండల కి ఎస్ ఐ కేటాయించకపోవడం గమనార్ధం నిత్యం వాహనాలతో రద్దీగా ఉండే వట్టిపల్లి మండల్ మరియు బీదర్ కర్ణాటక వెళ్లే భారీ వాహనాలు వట్టిపల్లి మండల్ మీదుగా వెళ్తాయి అదే కాకుండా గుట్కాలు గంజాయి లాంటి మారక ద్రవ్యాలు సప్లై అయ్యే అవకాశం ఉంది తెలంగాణ కర్ణాటక రహదారిలో కేంద్ర బిందువుగా ఉన్న వట్టిపల్లి మండల కి ఎస్ ఐ ఎప్పుడొస్తారు అని మండలంలోని పలు గ్రామాల ప్రజలు గుసగుసలాడుకుంటున్నారు ఏదైనా కేసు నిమిత్తం పోలీస్ స్టేషన్ కి వెళ్తే కేవలం పిటిషన్లతోనే సర్దిపుచ్చుతున్నారని కొందరు బాధితులు వాపోతున్నారు ఇప్పటికైనా అధికారులు స్పందించి వట్టిపల్లి మండల కి ఎస్ ఐ నియమించగలరని వట్టిపల్లి మండల ప్రజలు కోరుతున్నారు ఇప్పటికే దొంగతనాలతో గందరగోళంగా మారిన వట్టిపల్లి మండల్ ఎస్ ఐ లేకపోవడంతో ల అండ్ అడర్ అదుపు తప్పే అవకాశం ఉందని ఈ విషయాన్ని పై అధికారులు దృష్టిలో పెట్టుకొని తొందరలోనే ఎస్ ఐ నీ నియమించగలరని ప్రజలు కోరుతున్నారు

# రైతుల ఇబ్బందులు తెలుసుకొని కొత్త ట్రాన్స్ఫార్మర్ అందజేసిన సెస్ అధికారులు



బోయినపల్లి, తెలంగాణ పత్రిక అక్టోబర్ అక్టోబర్ 26: రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండలం నర్సింగ పూర్ గ్రామంలో SS - IX వ ట్రాన్స్ఫార్మర్ అధికంగా లోడ్ ఉన్నందున రైతులు ఇబ్బంది పడుతున్నారని బోయిన్ పల్లీ సెస్ ఏఈ బోయినపల్లి సెస్ డైరెక్టర్ కొట్టేపల్లి సుధాకర్ ,దృష్టికి రాగానే అదనంగా 63 కె వి ఏ సామర్థ్యం గల ట్రాన్స్ఫార్మర్ ను సాంక్షన్ చేయడం జరిగింది. క్షేత్ర స్థాయిలో పనులు కూడా పూర్తి చేసి 15 మంది రైతులకు 54 hpలు ఎటువంటి ఇబ్బందీ కలగకుండా నాణ్యమైన విద్యుత్ ని అందించాలని ఈరోజు ట్రాన్స్ఫార్మర్ నీ ప్రారంభించడం జరిగింది .. ఈ కార్యక్రమంలో సెస్ డైరెక్టర్ కోట్టేపల్లి సుధాకర్ , సెస్ ఏఈప్రశాంత్, నర్సింగ పూర్ గ్రామ ప్రతి నిధులు . జె సంపత్ రావు ,డి రమేష్,సెస్ సిబ్బంది, గ్రామ రైతులు పాల్గొనడం జరిగింది.

# కోదాడలో నవంబర్ 3 న యాదవుల సదర్ సమ్మేళనం



**కోదాడ టౌన్ అక్టోబర్ 26 తెలంగాణ పత్రిక:** కోదాడలో నవంబర్ మూడో తారీఖున బాయ్స్ హై స్కూల్ గ్రౌండ్స్ లో జరుగుతున్న యాదవుల సదర్ సమ్మేళనం కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేయుచున్న చిన్న శ్రీశైలం యాదవ్ ఈరోజు కోదాడకు విచ్చేసి కోదాడ మరియు హుజూర్నగర్ సదర్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో నవంబర్ మూడో తారీఖున జరుగుతున్న యాదవుల సదర్ సమ్మేళనం కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా మరియు యాదవుల్లో ఆర్థిక సామాజిక రాజకీయ చైతన్యం కొరకు ఈ సదర్ సమ్మేళనం ముఖ్యపాత్ర పోషిస్తూ ఒక వేదికగా నిలుస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో కమిటీ చైర్మన్ ఎన్ ఎం శ్రీకాంత్ యాదవ్, కమిటీ అధ్యక్షులు బొల్లం సిద్దు యాదవ్, కోఆర్డినేటర్ బత్తుల కిట్టు యాదవ్, హుజూర్నగర్ కమిటీ అధ్యక్షులు జక్కుల నరేందర్ యాదవ్, కోఆర్డినేటర్ మరలా వీరబాబు యాదవ్, కన్వీనర్ వీరబోయిన లింగయ్య యాదవ్, వైస్ ప్రెసిడెంట్ బొమ్మ సాయి యాదవ్, తదితర యాదవ మేధావులు పెద్దలు నాయకులు యువత పాల్గొన్నారు.

# జర్నలిస్టులకు కేటాయించిన స్థలంలో ఇళ్ల నిర్మాణానికి పూర్తి సహకారం :

## పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే గాంధీ హామీ..జర్నలిస్టు ఇళ్ల నిర్మాణం కోసం మరో 1 ఎకరా స్థలం మంజూరీ కోసం ప్రయత్నం.
## శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే గాంధీని కలిసిన జర్నలిస్టులు.





**రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం, అక్టోబర్ 26,(తెలంగాణ పత్రిక):** తెలంగాణ పీఏసీ చైర్మన్, శేరిలింగంపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే అరెకపూడి గాంధీని శనివారం శేరిలింగంపల్లి మండల జర్నలిస్టులు కలిశారు. శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్ (టీ.యు.డబ్ల్యూ.జే) ఆధ్వర్యంలో రాష్ట్ర, జిల్లా స్థాయి జర్నలిస్టు నాయకులతో కలిసి ఎమ్మెల్యేను కలిసిన జర్నలిస్టులు తమ ఇళ్ల నిర్మాణం కోసం ఎమ్మెల్యే గాంధీకి వినతిపత్రం అందజేశారు. ఎమ్మెల్యే గాంధీ సహకారంతో గతంలో చందానగర్ లోని సర్వే నెంబర్ 174లో కేటాయించిన 1 ఎకరం స్థలంలో జర్నలిస్టుల ఇళ్ల నిర్మాణం చేపట్టేందుకు సహకరించాలని, ఈ స్థలం పక్కనే ఉన్న సర్వే నెంబర్ 152లో మరో 1ఎకరా స్థలాన్ని జర్నలిస్టుల ఇళ్ల స్థలాల కోసం మంజూరీ చేసే విధంగా ఎమ్మెల్యే గాంధీ చొరవ తీసుకోవాలని కోరారు. (టీ.యు.డబ్ల్యూ.జే)రాష్ట్ర కార్యదర్శి పైళ్ల విట్టల్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు ఉప్పరి శేఖర్ సాగర్, జిల్లా ఉపాధ్యక్షుడు గంట్ల రాజిరెడ్డి, శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఉప్పరి రమేష్ సాగర్ ల ఆధ్వర్యంలో ఎమ్మెల్యేతో సమావేశమై ఇళ్ల నిర్మాణంపై చర్చించారు. ఈ సందర్భంగా జర్నలిస్టు నాయకులు మాట్లాడుతూ దశాబ్దాలుగా శేరిలింగంపల్లిలో జర్నలిస్టులుగా పనిచేస్తూ సొంత ఇళ్లు లేక ఇబ్బందులు పడుతున్న జర్నలిస్టుల కోసం ఎమ్మెల్యే గాంధీ సహకారంతో చందానగర్ లోని సర్వే నెంబర్ 174లో 1 ఎకరం భూమిని ప్రభుత్వం కేటాయించిందని అన్నారు. జర్నలిస్టులకు కేటాయించిన భూమిలో ఎమ్మెల్యే గాంధీ చేతుల మీదుగా గతంలో పూజా కార్యక్రమాలు నిర్వహించిన విషయాన్ని గుర్తుచేశారు. జర్నలిస్టుల ఇళ్ల కోసం కేటాయించిన భూమిలో ఇళ్ల నిర్మాణం చేపట్టేందుకు సహకరించాలని, భూమి కేటాయింపులో ముందుండి మంజూరు చేయించిన ఎమ్మెల్యే గాంధీ ఇళ్ల నిర్మాణంలో సైతం సహకరించాలని కోరారు. శేరిలింగంపల్లిలో జర్నలిస్టుల సంఖ్య ఎక్కువగా ఉన్న కారణంగా పక్కనే ఉన్న సర్వే నెంబర్ 152లో ఉన్న మరో 1 ఎకరా స్థలాన్ని మంజూరు చేయించే విదంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ జర్నలిస్టుల సొంతింటి కలను సాకారం చేసేందుకు చందానగర్ లో కేటాయించిన భూమిలో ఇళ్ల నిర్మాణం కోసం తనవంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. జర్నలిస్టుల ఇళ్ల స్థలాల కోసం తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సుముఖంగా ఉన్నారని తెలిపారు. చందానగర్ సర్వే నెంబర్ 152లో 1 ఎకరా స్థలం మంజూరు కోసం తాను గతంలో హామీ ఇచ్చానని, సదరు స్థలం జర్నలిస్టుల హౌసింగ్ కోసం కేటాయించేందుకు చర్యలు తీసుకుంటానని అన్నారు. శేరిలింగంపల్లి మండల జర్నలిస్టుల సొంతింటి కలను సాకారం చేసేందుకు తాను జర్నలిస్టులకు అండగా ఉంటానని, సమిష్టి కృషితో ఇళ్ల నిర్మాణం పూర్తి చేసుకుందామని అన్నారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో జర్నలిస్టు నాయకులు జగన్ రెడ్డి, రవీందర్ రెడ్డి, శ్రీనివాస్, అశోక్, వినయ్ కుమార్, బేగ్, కిషోర్ లతో పాటు శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్, టెంజు కార్యవర్గ సభ్యులు, మండల పరిధిలోని జర్నలిస్టులు పాల్గొన్నారు...

## మల్లన్నపల్లి లో బి జె పి సభ్యత్వ నమోదు



**చొప్పదండి, తెలంగాణ పత్రిక, అక్టోబర్ 26** మండల పరిధిలోని మల్లన్న పల్లి గ్రామంలో కాట్నపల్లి బి జె పి గ్రామశాఖ అధ్యక్షులు గన్ను నరసింహ రెడ్డి, మల్లన్నపల్లి గ్రామశాఖ అధ్యక్షులు బండారి సంపత్ ఆద్వర్యంలో బి జె పి పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ క్రమంలో వారు మాట్లాడుతూ గ్రామంలో 70 సభ్యత్వాలు నమోదు చేశామని తెలిపారు. గ్రామంలో అధిక సంఖ్యలో సభ్యత్వం నమోదు చేస్థామని అన్నారు. పార్టీ బలోపేతానికి కృషి చేసి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే ధ్యేయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు భక్తు శ్రీనివాస్,భక్తు సారయ్య,భక్తు లచ్చయ్య,జాడి కనకయ్య,భక్తు బిల్లు కుమార్, బండారి రాజు, భక్తు పద్మ తదితరులు పాల్గొన్నారు.

## అనుమానాస్పద స్థితిలో విద్యార్థి ఆత్మహత్య



చేర్యాల, అక్టోబర్ 26, (తెలంగాణ పత్రిక):అనుమాదాస్పద స్థితిలో విద్యార్థి చెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన చేర్యాల మండలంలోని శభాష్ గూడెం గ్రామంలో చోటుచేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన గాడి పల్లి మనోజ్ అనే విద్యార్థి పట్టణంలోని ఓ ప్రైవేట్ పాఠశాలలో ఎనిమిదవ తరగతి చదువుతున్నాడు. పరీక్షా సమయంలో సెల్ ఫోన్ వాడుతున్నాడనే కారణంతో ప్రిన్సిపాల్ విద్యార్థి తండ్రిని పిలిపించి ఆరా తీసి మందలించడంతో అవమానం భరించలేక గ్రామ శివారులో చెట్టుకు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జిల్లా ఏరియా ఆసుపత్రికి తరలించగా పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# ఫిజికల్ ఫిట్నెస్ కోసం వీక్లీ పరేడ్

### - విధి నిర్వహణ ఎంత ముఖ్యమో, ఆరోగ్య పరిరక్షణ కూడా అంతే ముఖ్యం
### - ఏఆర్ అడిషనల్ డీసీపీ సుభాష్ చంద్రబోస్



**సిద్దిపేట జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 26 (తెలంగాణ పత్రిక)** వీక్లీ పరేడ్ వల్ల సిబ్బందికి, ఫిజికల్ ఫిట్నెస్ తో పాటు, ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి బాగా ఉపయోగపడుతుందని ఏఆర్ అడిషనల్ డీసీపీ సుభాష్ చంద్రబోస్ అన్నారు. శనివారం సిద్దిపేట పెద్దకోడూర్ గ్రామ శివారులో ఉన్న సిఏఆర్ హెడ్ క్వార్టర్ లో పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు జిల్లాలోని సివిల్, ఆర్మ్డ్ రిజర్వ్ పోలీస్, సిబ్బందికి వీక్లీ పరేడ్ నిర్వహించడం జరిగిందని అన్నారు. సిబ్బంది ప్రదర్శించిన ఆర్మ్స్ డ్రిల్, స్క్వాడ్ డ్రిల్ ప్రదర్శనని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమయం దొరికినప్పుడు సిబ్బంది అధికారులు వ్యాయామం చేయడం అనేది చాలా ముఖ్యం అని, మంచి శక్తి సామర్థ్యాలతో ఎలాంటి అనారోగ్యానికి గురికాకుండా విదులు నిర్వహించడానికి మంచి అవకాశం ఉంటుందని చెప్పారు. ఫిట్నెస్ ను అనునిత్యం కాపాడుకోవాలన్నారు. ఇతర సమస్యలు ఏమన్నా ఉంటే పై ఆఫీసర్లకు చెప్పుకునే వీలుంటుందన్నారు. చెడు అలవాట్లకు లోను కాకూడదని చెప్పారు. పోలీసులు మంచి జీవన విధానాన్ని అవలంబించాలన్నారు. క్రమశిక్షణతో డ్యూటీలను నిర్వర్తించాలని జిల్లాకు, తెలంగాణ పోలిస్ శాఖకి మంచిపేరు తీసుకురావాలన్నారు. సిబ్బందికి చేయవలసిన విధులు, చేయకూడని పనుల గురించి పలు సూచనలు చేశారు. ఏదైనా వ్యక్తి గత సమస్యలు ఉన్నా, డ్యూటీల వద్ద సమస్య ఉన్నా, ఆరోగ్య సమస్య ఉన్నా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావలన్నారు. చెడు వ్యసనాలకు, చెడు స్నేహాలకు అలవాటు పడి, విధులలో నిర్లక్ష్యం వహించి పోలీస్ శాఖ ప్రతిష్టకి భంగం కలిగించే విధంగా ప్రవర్తించరాదని హెచ్చరించారు. రెగ్యులర్ గా హెల్త్ చెక్ అప్స్ చేయించుకోవాలన్నారు.వ్యాయామాన్ని నిత్య జీవితంలోనూ భాగం చేసుకోవాలన్నారు. సమయం దొరికినప్పుడు భార్యా పిల్లలతో ఉల్లాసంగా గడపాలని సూచించారు. మరియు క్రమశిక్షణతో విధులు నిర్వహించాలని తెలిపారు. సర్వేసుకు సంబంధించిన మరియు వ్యక్తిగతంగా సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో రిజర్వ్ ఇన్స్పెక్టర్లు ప్రసాద్, ధరణి కుమార్, రాజేష్, విష్ణుప్రసాద్, ఇన్స్పెక్టర్లు వాసుదేవరావు, విద్యాసాగర్, ఉపేందర్ మరియు ఎస్ఐలు ఆర్ఎస్ఐలు పోలీస్ సిబ్బంది ఏఆర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మహిళల రక్షణకై షీ టీం

### జిల్లా షీ టీం ఎస్సై హేమ



మంచిర్యాల జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 26 (తెలంగాణ పత్రిక):- మహిళలు, బాలికల రక్షణకు, వారి భద్రతకే షీ టీం పని చేస్తుందని జిల్లా షీ టీం ఎస్సై హేమ తెలిపారు. జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం విద్యార్థులకు, సిబ్బందికి మహిళలు, పిల్లలపై జరుగుతున్న లైంగిక నేరాలు వాటిపై తీసుకోవాల్సిన జాగ్రత్తలు, వారి రక్షణ, ర్యాగింగ్, ఈవ్ టీజింగ్, పోక్సో చట్టం, గుడ్ టచ్, బ్యాడ్ టచ్, టి సేఫ్ అప్, ఆత్మహత్యలు, డ్రగ్స్, బాల్య వివాహాలు, వరకట్నం తదితర చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పోలీస్ స్టేషన్ ల పరిధిలో మహిళలు, పిల్లల రక్షణ, భద్రత కొరకు షీ టీంలు, భరోసా కేంద్రాలు పనిచేస్తున్నాయని తెలిపారు. పిల్లలను, మహిళలను ఇబ్బందులు గురి చేసే వారిపై చట్టపరంగా కఠినంగా వ్యవహరిస్తామన్నారు. కమ్యూనిటీ పోలీసింగ్ తో ప్రజలకు మరింత దగ్గరగా సేవలందిస్తున్నామని, ఏదైనా సమస్య ఉంటే డయల్ 100 కాల్ చేయాలని లేదా స్థానిక పోలీస్ అధికారులకు తెలియజేయాలని సూచించారు. ర్యాగింగ్, ఈవ్ టీజింగ్, లైంగికంగా వేధించడం, వెంటపడటం ఇటువంటి పనులు చేసే వ్యక్తులపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఎవరైనా లైంగికంగా వేధిస్తే భయపడకుండా పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు. కొత్తవారిని గుడ్డిగా నమ్మవద్దని, అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సామాజిక దురాచారాల నిర్మూలన, కుటుంబ అనుబంధాలు, సైబర్ నేరాల పై అవగాహన కల్పిస్తూ, సైబర్ నేరాలపై సైబర్ క్రైమ్ టోల్ ఫ్రీ నెంబర్ 1930కి, మహిళలు, బాలికలను ఎవరైనా వేధిస్తే రామగుండం షీ టీం నెంబర్ 6303923700 కు సమాచారం ఇవ్వాలన్నారు. మహిళలకు ప్రత్యేక రక్షణ చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా షీ టీం సిబ్బంది కానిస్టేబుళ్లు శ్రావణ్ కుమార్, సతీష్, మహిళా కానిస్టేబుల్ జ్యోతి, కళాశాల అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థినిలు పాల్గొన్నారు.

# ఐకేపీ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

### - ఎమ్మెల్సీ యాదవరెడ్డి



**కుకునూరుపల్లి, అక్టోబర్ 26, (తెలంగాణ పత్రిక):**రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని,ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యాన్ని అమ్మి మద్దతుధర పొందాలని ఎమ్మెల్సీ యాదవరెడ్డి పేర్కొన్నారు. శనివారం కుకునూరుపల్లి మండల పరిధిలోని మేదీనిపూర్, మాత్పల్లి, బొబ్బయిపల్లి, తిప్పారం, గ్రామలలో ఐకేపీ మహిళా సంఘాల ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్సీ యాదవరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ రైతులందరూ పొలాల వద్ద ఆరబెట్టిన ధాన్యాన్ని శుద్ధిచేసి కొనుగోలు కేంద్రానికి తీసుకువచ్చి అధికారులకు సహకరించాలని సూచించారు. ప్రభుత్వం కనీస మద్దతు ధర ఏ గ్రేడ్ ధాన్యానికి రూ. 2320, కామన్ గ్రేడ్ కి రూ. 2300 , పొందాలని తెలిపారు. రైతులు సన్న రకం ధాన్యం కొనుగోలు కేంద్రంలు మండలంలోని కుకునూరుపల్లి, చిన్న కిష్టాపూర్ గ్రామలలో ఏర్పాటు చేయడం జరగుతుందని, ఈ కేంద్రాలలో విక్రయిస్తే ప్రభుత్వం నుండి 500 రూపాయల బోనస్ ఇవ్వడం జరుగుతుందని తెలియజేశారు. ధాన్యం కొనుగోలు కేంద్రానికి వచ్చే ముందు రైతులు రైతు బ్యాంకు ఖాతా పాస్ బుక్ జిరాక్స్, ఆధార్ కార్డు, సాగు ధ్రువీకరణ పత్రము ఏఈఓతో ధృవీకరించబడిన పత్రాలను కొనుగోలు కమిటీ కేంద్ర నిర్వాహకులకు ఇవ్వగలరని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి వెంకటేశ్వర్లు, ఏపిఎం మాగ్దూం అలి, పిఏసిఎస్ వైస్ చైర్మన్ అమరేందర్, డైరెక్టర్లు, గ్రామపంచాయతీ స్పెషల్ అధికారులు, గ్రామపంచాయతీ కార్యదర్శిలు, నాయకులు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, గ్రామ పెద్దలు, రైతులు, సీసీలు, గ్రామ సంఘం మహిళలు పాల్గొన్నారు.

# టపాసుల వ్యాపారాలపై సమగ్ర విచారణ జరపాలి

### - కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం అంజేసిన సిసిఆర్


CENTRE FOR LEGAL SERVICES
("EQUAL JUSTICE FOR ALL")
D-26-10-2024

**సిద్దిపేట జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 26(తెలంగాణ పత్రిక):** దీపావళి పండుగను పురస్కరించుని సిద్దిపేట జిల్లా వ్యాప్తంగా ఏర్పాటు చేస్తున్న టపాసుల వ్యాపారలపై సమగ్ర విచారణ జారపాలని కోరుతూ కౌన్సిల్ ఫర్ సిటిజెన్ రైట్స్ సంస్థ ఆధ్వర్యంలో నడుస్తున్న సెంట్రల్ ఫర్ లీగల్ సర్వీసెస్ ఆధ్వర్యంలో శనివారంజిల్లా కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా సిసిఆర్ సంస్థ జిల్లా అధ్యక్షుడు గుండ్ల శివ చంద్రం, సెంట్రల్ కమిటీ కార్యదర్శి సాజిద్ మాట్లాడుతూ దీపావళి పండుగను పురస్కరించుకొని ఏర్పాటు చేసే టపాసుల విక్రయు కేంద్రాలలో అంత అవకతవకలు జరుగుతున్నాయాన్నారు. దాదాపు 7 ప్రభుత్వ శాఖల అనుమతులు అవసరం అయినా వ్యాపారులు జీరో బిసినెస్ కు తేర లేపుతారని ఆరోపణలు ఉన్నాయి. వ్యాపారులు ప్రభుత్వానికి చూపే లెక్కలు ఒక విధంగా ఉంటే క్షేత్ర స్థాయిలో అన్ని అవకతవకలే నడుస్తాయని ఆరోపణలు ఉన్నాయన్నారు. టపాసులు కొనే వినియోగదారులకు కనీసం ఒరిజినల్ బిల్లు కూడా ఇవ్వరన్నది బహిరంగ రహస్యమే అన్నారు. ఇక టపాసుల ఎంఆర్పి రేట్లు చూస్తుంటే మతిపోతుందని ఎమ్మార్పి ఎంత నిర్ణయించాలి అన్న విషయం పై అవగాహన లేదన్నారు. శివ కాశి నుండి కిలోల లెక్కన తెచ్చి ఇక్కడ రెండు మూడు రోజుల పాటు అందినకాడికి దోచుకుంటున్నారని ఆరోపణలు కొన్ని సంవత్సరాలనుండి వినిపిస్తున్నయని.. ఇదంతా పండుగ వరకే ఉంటుందని ఆ తర్వాత ఎవరి పనుల్లో వాళ్ళుబిజీ అయిపోతారన్నారు. ఈ విషయం పై సీసీఆర్ సంస్థ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం అందజేశామని, ఈ సంవత్సరం.. టపాసుల వ్యాపారం పై సమగ్ర విచారణ చేపట్టి ప్రభుత్వ ఖాజనకు, అలాగే సామాన్యులా జేబులకు చిల్లు కొడుతున్న వ్యాపారులపై చట్ట రీత్యా చర్యలు తీసుకోవాలని కోరినట్లు తెలిపారు.

# హలో మాదిగ చలో జగిత్యాల



**ఎల్లారెడ్డిపేట ,తెలంగాణ పత్రిక అక్టోబర్ 26:**ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల ధర్మ యుద్ధ సభను మాదిగ ఉప కులాలు వేలాదిగా తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిస్తూ మండల కేంద్రంలోఎమ్మార్పీఎస్ ఎంఎస్పి హనుమంత సంఘాల ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది.ఎంఎస్పి జిల్లా అధ్యక్షులు కానాపురం లక్ష్మణ్ ఎస్సీ వర్గీకరణను తక్షణమే సీఎం రేవంత్ రెడ్డి అమలు చేయాలి అని డిమాండ్ చేస్తూ జగిత్యాల జిల్లాలో జరిగే ఉమ్మడి జిల్లా ధర్మ యుద్ధ మహాసభను విజయవంతం చేయాలని ఎస్సీ వర్గీకరణను తెలంగాణ రాష్ట్రంలో తక్షణమే ఉద్యోగ విద్య అవకాశాల్లోచట్టబద్ధత కల్పించి మాదిగ ఉప కులాలకు న్యాయం చేయాలని కోరుతున్నాం లేదంటే ఎమ్మార్పీఎస్ ఎమ్మెస్ పి అనుబంధసంఘాల ఆధ్వర్యంలో మంద కృష్ణ మాదిగ నాయకత్వంలో ఆందోళనలను ఉధృతం చేస్తామనిజిల్లా అధ్యక్షులు కానాపురం లక్ష్మణ్ మాదిగ ప్రభుత్వాన్ని నిలదీయడం జరిగింది.ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ జగిత్యాల జిల్లాలో నిర్వహించే ఉమ్మడి జిల్లా ధర్మ యుద్ధ మహాసభకు ముఖ్యఅతిథిగా హాజరవుతున్నారని ఈ సభను విజయవంతం చేయడానికి రాజన్న సిరిసిల్ల జిల్లాలోని అన్ని మండలాల మాదిగ మాదిగ ఉపకులాలు కుల బంధువులు ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు జిల్లా నాయకులు మండల నాయకులుఉద్యోగస్తులు నిరుద్యోగ యువకులు విద్యార్థులు మహిళలు సామాజిక న్యాయాన్ని కోరుకునే అన్ని వర్గాల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని ధర్మ యుద్ధ సభను విజయవంతం చేయాలని కోరుతున్నాం వర్గీకరణను తెలంగాణ రాష్ట్రంలో మొదటగా అమలు చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి హామీని విస్మరించారని ఇప్పటికే పాలు రాష్ట్రాలలో సుప్రీంకోర్టు తీర్పు కనుగుణంగా వర్గీకరణను అమలు చేస్తున్నారని తక్షణమే తెలంగాణ రాష్ట్రంలో కూడా అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం వర్గీకరణను అమలు చేయకుండా ఇప్పుడు వేసే ఉద్యోగాలను భర్తీ చేయరాదని ఈ సందర్భంగా ప్రభుత్వానికి గుర్తు చేస్తున్నాం.ఈ సమావేశంలో వడ్లూరు రాజంజి భగవంతు దేవయ్య రాజుపొత్తూరి రాజా అశోక్ సత్తయ్య శరవిందు సురేష్ బాబు బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి





**తెలంగాణ పత్రిక,మిర్యాలగూడ అక్టోబర్ 26:**రక్తదాతలు ప్రాణదాతలతో సమానమని మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, డీఎస్పీ రాజశేఖర్ రాజు అన్నారు. శనివారం మిర్యాలగూడ పట్టణంలోని ఎం.వి.ఆర్ కన్వెన్షన్ నందు నిర్వహించిన పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా మిర్యాలగూడ డిఎస్పి రాజశేఖర్ రాజు ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ అత్యవసర పరిస్థితుల్లో రక్తం అందుబాటులో లేకపోవడంతో ఎంతో మంది ప్రాణాలు కోల్పోతున్నారన్నారు. ఆరోగ్యవంతులైన ప్రతీ ఒక్కరుముందుకు వచ్చి రక్తదానం చేయాలన్నారు. డి.ఎస్.పి మాట్లాడుతూ ప్రతి వ్యక్తి రక్తదానం చేసే గుణాన్ని ఏర్పరచుకోవాలన్నారు అనంతరం రక్తదానం చేసిన వారికి పండ్లు, హెల్దీ డ్రింక్స్ అందజేశారు.ఈ రక్తదాన శిబిరంలో పోలీస్,యువకులు పాల్గొని 106 యూనిట్లు రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో రూరల్ సిఐ వీరబాబు, వన్ టౌన్ సిఐ కరుణాకర్, టూ టౌన్ సిఐ పి.నాగార్జున వేములపల్లి ఎస్సై డి.వెంకటేశ్వర్లు మాడుగులపల్లి ఎస్సై కృష్ణయ్య మిర్యాలగూడ పరిధిలోని పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కూతురు పుట్టినరోజు సందర్బంగా విద్యార్థులకు పుస్తకాల పంపిణి చేసిన ఉదయ్ కుమార్

గంగాధర, తెలంగాణ పత్రిక అక్టోబర్ 26 : గంగాధర గ్రామానికి చెందిన పులిచేర్ల ఉదయ్ కుమార్ వృత్తిరీత్యా సబ్ ఇన్స్పెక్టర్ గా విధులు నిర్వర్తిస్తున్నారు . తన కూతురు మొదటి పుట్టినరోజు సందర్బంగా గంగాధర కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులను పంపిణి చేశారు. ప్రధాన ఉపాధ్యాయురాలు జి. అనిత విద్యార్థులకు స్పోర్ట్స్ డ్రెస్సులు కావాలని కోరగా తన కోరిక మేరకు 150 మంది పిల్లలకు, విద్యార్థులకు స్పోర్ట్స్ డ్రెస్సులు అందజేస్తానని ఎస్ ఐ ఉదయ్ కుమార్ తెలిపారు . అలాగే ఈ పాఠశాలలో చదువుతున్న పిల్లలకు, విద్యార్థులకు ఎలాంటి అవసరం ఉన్న తన వంతుగా సహాయ సహకారాలు అందజేస్తానని ఉదయ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వారి కుటుంబ సభ్యులు పులిచర్ల సౌమ్యశ్రీ - ఉదయ్ ఎస్ ఐ. లకు సౌమ్యశ్రీ - ఉదయ్ లకు విద్యార్థులు మరియు పాఠశాల ఉపాధ్యాయులు పీడీ బాబు శ్రీనివాస్, కే రాజేశ్వర్, రఘురం,



చంద్రమౌళి ఈశ్వర్, శ్రీనివాస్, ప్రతిభ, నికిత, యాస్మిన్ రాజేశ్వరి పూర్ణిమ, సంపత్, ఉదయ్ కుమార్ తల్లి పులిచర్ల తార, పులిచర్ల శశికిరణ్, ఠాగూర్, హరికిషన్, సూర్య ప్రతాప్ రెడ్డి, రాము, హరీష్, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# వాజేడు వెంకటాపురం మండలాలను భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో విలీనం చేయాలి

**- జిఎస్పి రాష్ట్ర కార్యదర్శి పూనెం సాయి**



వెంకటాపురం, (తెలంగాణ పత్రిక) అక్టోబర్ 26 ములుగు జిల్లా, వెంకటాపురం మండల,కేంద్రంలోనిశనివారం నాడు గొండ్వాన సంక్షేమ పరిషత్ రాష్ట్ర కార్యదర్శి పూనెం సాయి ప్రకటన విడుదల చేశారు.ప్రకటనలో పేర్కొంటూ ఏజెన్సీ మండలాలైన వాజేడు,వెంకటాపురం మండలాలను భద్రాద్రి, కొత్తగూడెం జిల్లాలో విలీనం చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఆదివాసీల మండలాలను ముక్కలు చెక్కలుగా విభజించి పాలించారని,ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే దారిలో నడుస్తుందని ఆయన అవేదన వ్యక్తం చేశారు.భద్రాచలం డివిజన్ పరిధిలో ఉన్న వాజేడు,వెంకటాపురం మండలాలను ములుగు జిల్లాలో ఎలా విలీనం చేశారని,ఈ రెండు మండలాల ఆదివాసులు భద్రాచలం నియోజకవర్గం ఎమ్మెల్యేకు ఓట్లు వేస్తున్నారు,కానీ ఈ రెండు మండలాలు ములుగు జిల్లాలో ఎలా కలుపుతారని ఆయన ప్రశ్నించారు.ఏజెన్సీ ప్రాంతాల్లో టిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు ఆదివాసి చట్టాలను భూస్థాపితం చేస్తున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వాజేడు,వెంకటాపురం మండలాల ఆదివాసీల భూ సమస్యలపై ఎటునాగారం ఐటీడీఏ కు వెళ్తే భద్రాచలం ఐటిడిఏ కు వెళ్లండి అని చెబుతున్నారని,ఈ రెండు మండలాల ఆదివాసీల పరిస్థితి ఏమిటో భద్రాచలం ఎమ్మెల్యే ఆదివాసులకు స్పష్టమైన సమాధానం చెప్పాలని ఆయన మీడియా ముఖంగా కోరారు.వాజేడు వెంకటాపురం మండలాలను భద్రాద్రి, కొత్తగూడెం జిల్లాలో విలీనం చేయాలని త్వరలో ధర్నా కార్యక్రమం నిర్వహిస్తామని ఆయన తెలిపారు.

# సీఎం సహాయ నిధి పేద ప్రజలకు వరం : బక్కూరి నరేష్

మేడిపల్లి, భీమారం. అక్టోబర్ 26 (తెలంగాణ పత్రిక) భీమారం మండల కేంద్రానికి చెందిన పలువురు అనారోగ్యంతో ప్రయివేట్ ఆస్పత్రిలో చికిత్స పొందగా వారికి ఆర్థిక సాయం కోసం సీఎం సహాయ నిధికి దరఖాస్తు చేసుకోగా వారికి వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ చొరవతో మంజూరైన చెక్కులను కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు బక్కూరి నరేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు బాధిత కుటుంబాలు అయిన పల్లి చిన్నోళ్ళ ధర్మయ్య 21,500/- రూపాయలు, ఒళ్ళాల గంగు 40,000/-రూపాయలు, బిళ్ళ గంగరాజం 32,500/- రూపాయలు, పల్లి వెంకట్రాజు 47,000/- రూపాయల చెక్కులను బాధిత కుటుంబాలు అందించడం జరిగింది. ఈ సందర్భంగా బక్కూరి నరేష్ మాట్లాడుతూ సీఎం సహాయ నిధి పేద ప్రజలకు వరం అని తెలిపారు. బాధిత కుటుంబ సభ్యులు ఆది శ్రీనివాస్, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్



కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రశాంత్, సంజీవ్, స్వామి రెడ్డి, గండి శ్రీనివాస్, రాజేందర్, ధ్యావనపెల్లి రాకేష్, హైమత్, ప్రదీప్, కార్తీక్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# మెరిట్ జాబితాపై అభ్యంతరాలు ఉంటే తెలియజేయండి

**- జిల్లా ఆసుపత్రుల ప్రధాన కార్యాలయం పర్యవేక్షకులు డా, ఎం కోటేశ్వర్**

మంచిర్యాల జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 26 (తెలంగాణ పత్రిక):- తెలంగాణ వైద్య విధాన పరిషత్ జిల్లా ఆసుపత్రుల ప్రధాన అధికారి కార్యాలయం పరిధిలో సివిల్ అసిస్టెంట్ సర్జన్ స్పెషలిస్టులు, సివిల్ అసిస్టెంట్ సర్జన్ పోస్టులను ఒప్పంద పద్ధతిలో భర్తీ చేసే ప్రక్రియలో ప్రాథమిక మెరిట్ జాబితాపై ఏమైనా అభ్యంతరాలు ఉంటే ఈ నెల 28వ తేదీ నుండి 30వ తేదీ లోగా తెలియజేయాలని జిల్లా ఆసుపత్రుల ప్రధాన కార్యాలయం పర్యవేక్షకులు డా, ఎం కోటేశ్వర్ ఒక ప్రకటనలో తెలిపారు. మెరిట్ జాబితాను జిల్లా అధికారిక వెబ్సైట్ %ట్ట్రజూం:// ఝఅఎష్ట్రవతీఋశ్రీ.వశ్రీఖఅస్త్రుఋ.స్త్రశీజ.ఱఅ% లో, కార్యాలయ నోటీసు బోర్డులో ఉంచడం జరిగిందని, అభ్యర్థులకు ఏమైనా అభ్యంతరాలు ఉన్నట్లయితే ఈ నెల 28 నుండి 30వ తేదీ లోగా ఉదయం 10.30 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు కార్యాలయ పనివేళలలో జిల్లాలోని నస్పూర్ గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని ఎఫ్-24లో గల జిల్లా ఆసుపత్రుల ప్రధాన కార్యాలయం పర్యవేక్షకులకు వ్రాత పూర్వకంగా సమర్పించవచ్చని తెలిపారు.

# సెలవు పెట్టిన న్యాల్కల్ కస్తూర్బా గాంధీ పాఠశాల ఎస్ఓ ని తక్షణమే సస్పెండ్ చేయాలి

**- ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎర్రోళ్ల మహేష్ డిమాండ్ చేశారు**

సంగారెడ్డి జిల్లా బ్యూరో అక్టోబర్. 26( తెలంగాణ పత్రిక ) సంగారెడ్డి జిల్లా కేంద్రంలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రికి 8 మంది విద్యార్థినిలు అనారోగ్యానికి గురయ్యారు వైద్యులు చికిత్స చేయడం జరుగుతుంది ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎర్రోళ్ల మహేష్ మాట్లాడుతూ సంగారెడ్డి జిల్లా కేంద్రంలో నాల్కల్ మండలంలోని ఉన్నటువంటి కస్తూర్బా పాఠశాల పరిస్థితి గృహాల్లో ఎన్నో రోజులుగా అక్కడ విద్యార్థులుకు ఫుడ్ పాయిజన్ అవ్వడం జరుగుతుంది కానీ అక్కడికి ఏ ఒక్క అధికారి వెళ్లి పరిశీలించినటువంటి పరిస్థితి లేదు నిన్న 14 మంది విద్యార్థినీలకు అయ్యింది ఏరియా హాస్పిటల్ తీసుకెళ్లి ట్రీట్మెంట్ అందించిన సరిగ్గా అందలేని పరిస్థితి ఉండే నిన్న అర్ధరాత్రి విద్యార్థినీలు తల్లిదండ్రులకు ఫోన్ చేసి మీ పిల్లలు పరిస్థితి బాగోలేదు ఊపిరాడట్లేదు మీరు రేపు ఉదయం రండి అని చెప్పడం జరిగింది విద్యార్థిని తల్లిదండ్రులు ఈరోజు ఉదయం పోవడం జరిగింది వాళ్ళు శ్వాస తీసుకోవడం ఇబ్బందిగా ఉంది తక్షణమే గవర్నమెంట్ హాస్పిటల్ కి సంగారెడ్డి జిల్లా కేంద్రానికి తీసుకురావడం జరిగింది. ఇక్కడ జిల్లా అధికారులు ఉన్నప్పటికీ రాలేకపోవడం చాలా నిర్లక్ష్యంగా వహించడం జరిగింది. ట్రీట్మెంట్ పూర్తిగా అందిన తర్వాత జిల్లా అధికారి డీఈఓ రావడం



జరిగింది . విద్యార్థులతో మాట్లాడితే కనీసం వాళ్లకి భోజనం పెట్టడంలో ఎస్ఓ నిర్లక్ష్యంగా వహిస్తుందని అన్నారు వారానికి ఒకసారి ఒక్క గుడ్డు ఒక అరటి పండు పెట్టడం జరుగుతుందని విద్యార్థినిలు తల్లిదండ్రులు విద్యార్థినిలు చెప్పడం జరిగింది. ఇప్పటికైనా జిల్లా అధికారులు డీఈవో తక్షణమే కస్తూర్బా పాఠశాలను విజిట్ చేయాలని అలాగే అక్కడున్నటువంటి హెల్త్ నర్స్ పైన నైట్ డ్యూటీ చేస్తున్న టీచర్ పైన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాము లేనియెడల ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని హెచ్చరిస్తున్నాను ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు, రవి,శ్రీను, తదితరులు పాల్గొన్నారు

# కాలనీ అభివృద్ధిలో నా మద్దతు ఎప్పుడు ఉంటుంది

**- ఎమ్మెల్యే కేపీ.వివేకానంద,**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి/కుత్బుల్లాపూర్,అక్టోబర్ 26,( తెలంగాణ పత్రిక)శనివారం పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద 125 గాజులరామారం డివిజన్ పరిధిలోని కైలాష్ హిల్స్ కాలని రోడ్డు నెం.2 లోని ఆర్ జె వి హరివిల్లు అపార్ట్మెంట్ వాసులు ఎమ్మెల్యే కేపీ.వివేకానంద ని మర్యాద పూర్వకంగా కలిసి తమ కాలనీలో భూగర్భ డ్రైనేజీ సమస్యను ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు, దీనిపై ఎమ్మెల్యే వెంటనే స్పందిస్తూ సంభందిత అధికారులకు యు జి బి పనులు చేపట్టాలని, స్థానికులకు ఎలాంటి ఇబ్బందులూ కలగకుండా చూడాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అపార్ట్మెంట్ అధ్యక్షుడు మాధవ రావు, సురేష్, హరికృష్ణ, నాగరాజు, భాస్కర్ రెడ్డి, నితిన్, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు..



# పేకాట దందాలో బీఆర్ఎస్ నాయకుడి అరెస్టు

**- పేకాట ఆడుతూ పట్టుపడ్డ ఉప్పల్ భారత్ నగర్ కు చెందిన పిల్లి నాగరాజు,**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి/ ఉప్పల్ అక్టోబర్ 26( తెలంగాణ పత్రికఉప్పల్ కు చెందిన బి ఆర్ ఎస్ నాయకుడు పిల్లి నాగరాజు పేకాట ఆడుతూ, మరో కొంత మందితో పేకాట ఆడిస్తూ పోలీసులకు శుక్రవారం పట్టుబడ్డాడు. పోచారం పోలీస్ స్టేషన్ పరిధిలో కోరేముల తన సొంత ఫామ్ హౌస్ లో పిల్లి నాగరాజు కొంతకాలంగా పేకాట దందా చేస్తున్నాడు. తాను పేకాట ఆడుతూ, మిగతా వాళ్ళతో ఆడిస్తున్నాడు. పక్కా సమాచారంతో పోలీసులు పేకాట స్థావరం పై దాడి చేసి నాగరాజు తో పాటు మరో తొమ్మిది మందిని అరెస్టు చేశారు.



# ఓర్పుగా విని, వివరంగా తెల్సుకోని, ప్రజా సమస్యలను పరిష్కారించే నాయకుడు కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె.పి.వివేకానంద

మేడ్చల్ జిల్లా ప్రతినిధి/ కుత్బుల్లాపూర్, అక్టోబర్ 26,( తెలంగాణ పత్రిక) ప్రతి రోజు రెండు వందల నుండి మూడు వందల వరకు ప్రజలు తమ సమస్యలను విన్నవించుకోవడానికి ఎమ్మెల్యే కె.పి.వివేకానంద ని కలవడానికి వస్తుంటారు, ఓర్పుతో మొదటి వ్యక్తి నుండి చివరి మనిషి వరకు సమస్యలు వినడం, పరిష్కారించడం ఎమ్మెల్యే నైజం.ఎమ్మెల్యే కె.పి.వివేకానంద వారి సమస్యలను ఓర్పుగా విని సంబంధిత అధికారులతో ఫోన్లో మాట్లాడి సమస్య పరిష్కరించాలని సూచనలు చేస్తుంటారు. ఎంతో దూరం నుండి వచ్చిన మా సమస్యను వినడమే కాకుండా సమస్య పరిష్కారం కోసం చొరవ చూపడం చాలా ఆనందంగా ఉందని బాధితులు తమ సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు..



# రాత్రిపూట టీ తాగితే ఏమౌతుందో తెలుసా..?

టీ తాగడం వల్ల కలిగే నష్టాల గురించి మీకు తెలుసుకోవాలనే ఆసక్తి చూపినందుకు ధన్యవాదాలు. టీ అనేది చాలా మందికి ఇష్టమైన పానీయం. అయితే అతిగా తాగడం వల్ల కొన్ని ఆరోగ్య సమస్యలు వచ్చే అవకాశం ఉంది.రాత్రిపూట టీ తాగడం వల్ల కలిగే నష్టాల గురించి తెలుసుకోవడం చాలా ముఖ్యం.టీ అనేది చాలా మందికి ఇష్టమైన పానీయం అయినప్పటికీ, రాత్రిపూట అది కొన్ని సమస్యలకు దారితీయవచ్చు.రాత్రిపూట టీ తాగడం వల్ల కలిగే నష్టాలు:టీలో కెఫిన్ ఉంటుంది. కెఫిన్ మన మెదడును ఉత్తేజపరుస్తుంది మరియు నిద్రను ప్రేరేపించే హార్మోన్ మెలటోనిన్ ఉత్పత్తిని తగ్గిస్తుంది. దీని వల్ల నిద్రలేమి, నిద్రలో గడబడలు వంటి సమస్యలు వచ్చే అవకాశం ఉంది. కెఫిన్ మన హృదయ స్పందన రేటును పెంచి, రక్తపోటును పెంచి, ఆందోళనను కలిగిస్తుంది. రాత్రిపూట ఇది మన మనస్సును ఉత్తేజితం చేయడం వల్ల నిద్రకు అంతరాయం కలిగిస్తుంది.టీలో ఉండే కొన్ని పదార్థాలు కొంతమందిలో జీర్ణ సమస్యలను కలిగిస్తాయి. ముఖ్యంగా పడుకునే ముందు తాగినప్పుడు, ఇది అజీర్ణం, గ్యాస్ మరియు అసిడిటీ వంటి సమస్యలకు దారితీయవచ్చు.ఎక్కువ మొత్తంలో టీ తాగడం మూత్రపిండాలపై ఒత్తిడిని పెంచుతుంది. రాత్రిపూట టీ తాగడం వల్ల రాత్రిపూట పదే పదే మూత్రం వస్తుంది.కెఫిన్ రక్తపోటును పెంచే అవకాశం ఉంది. అధిక రక్తపోటు ఉన్నవారు రాత్రిపూట టీ తాగడం మరింత హానికరం.ఏమి చేయాలి:రాత్రిపూట టీ తాగడం మానుకోవడం లేదా కెఫిన్ రహిత టీని తాగడం మంచిది.నిద్రకు కనీసం 2-3 గంటల ముందు టీ తాగడం మానుకోవడం మంచిది.నిద్రకు ముందు వెచ్చని పాలు తాగడం లేదా హెర్బల్ టీ తాగడం మంచిది.ఆరోగ్యకరమైన జీవనశైలిని అనుసరించడం ముఖ్యం.ముఖ్యమైన విషయం:ప్రతి ఒక్కరి శరీరం ఒకటి కాదు. కొంతమందికి కెఫిన్ ప్రభావం ఎక్కువగా ఉండవచ్చు.ఏదైనా ఆరోగ్య సమస్య ఉంటే, డాక్టర్‌ను సంప్రదించడం మంచిది.ముగింపు:రాత్రిపూట టీ తాగడం వల్ల కలిగే నష్టాల గురించి తెలుసుకొని, ఆరోగ్యకరమైన నిద్ర కోసం కొన్ని జాగ్రత్తలు తీసుకోవడం చాలా ముఖ్యం.



# నర్సంపేటలో మహాత్మా జ్యోతిబాపూలే విగ్రహా ఏర్పాటు చేయాలి

**- మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రం అందచేత**

**- బీసీ సంక్షేమ సంఘం జిల్లా నాయకులు డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్**

నర్సంపేట అక్టోబర్ 26( తెలంగాణ ప్రతిక ప్రతినిధి)వరంగల్ జిల్లా నర్సంపేట పట్టణంలోని సెంట్రల్ బ్యాంక్ ఎదురుగా అంగడి సెంటర్ దగ్గరలో ఉన్న సెంట్రల్ బ్యాంకు ముందు గత కొన్ని సంవత్సరాల నుండి మహాత్మా మహానీయులైన జ్యోతిబాపూలే ఆయన సతీమణి సావిత్రిబాయి పూలే జయంతి, వర్ధంతి కార్యక్రమాలను బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుంది. కావున మహానీయులైన మహాత్మా జ్యోతిబాపూలే, సావిత్రి బాయి ఫూలే దంపతుల విగ్రహాలను ఏర్పాటు చేసుకోవడానికి అనుమతి ఇవ్వవలసిందిగా నర్సంపేట మున్సిపల్ కమిషనర్ కు బీసీ సంక్షేమ విజ్ఞాపన పత్రాన్ని ఇవ్వడం జరిగిందని వరంగల్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జ్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నందగిరి రజనీకాంత్ అడ్వకేట్, భేతి విశ్వబంధు (భాస్కర్), పట్టణ ఉపాధ్యక్షుడు మద్దెల శ్యాం కుమార్ యాదవ్, గట్టు ఆనంద్, పట్టణ కార్యదర్శి గాండ్ల శ్రీనివాస్, ఓడపెల్లి రమేష్, మర్రి క్రాంతి కుమార్, గోపగాని నాగరాజు, శీరంశెట్టి రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# టీజీఎస్ఆర్టీసీ కార్గో సేవలు ఇంటి వద్దకే




తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ తన కార్గో సేవలను మరింతగా విస్తరించేందుకు సిద్ధమైంది. తమ ప్రత్యామ్నాయ ఆదాయాన్ని పెంచుకునేందుకు గాను లాజిస్టిక్స్(కార్గో) సేవలను టీజీఎస్ఆర్టీసీ మరింతగా విస్తరిస్తోందన్నారు రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారుఇందులో భాగంగానే రాజధాని హైదరాబాద్ లో వేగవంతమైన సేవలను అందించేందుకు హెూం డెలివరీ సౌకర్యాన్ని కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు.ఆదివారం (అక్టోబర్ 27) నుంచి హైదరాబాద్‌లోని 31 ప్రాంతాల నుంచి హెూం డెలివరీ సేవలు అందుబాటులో ఉంటాయని మంత్రి పొన్నం ప్రభాకర్ వివరించారు. టీజీఎస్ఆర్టీసీ లాజిస్టిక్స్ సెంటర్స్ నుంచి హైదరాబాద్‌లో ఎక్కడికైనా హెూం డెలివరీ చేయవచ్చని చెప్పారు. రాబోయే రోజుల్లో ఇంటి నుంచి ఇంటి వరకు సేవలు అందించేలా లాజిస్టిక్స్ విభాగాన్ని టీజీఎస్ఆర్టీసీ అభివృద్ధి చేస్తోందని తెలిపారు.ప్రజలందరూ హెూం డెలివరీ సదుపాయాన్ని ఉపయోగించుకోవాలని వినియోగదారులను మంత్రి పొన్నం ప్రభాకర్ కోరారు. ఇంటి వద్దకే కార్గో సేవలతో తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ప్రజలకు మరింతగా చేరువకానుంది.

# రైతులు దళారులకు ధాన్యాన్ని అమ్మి నష్టపోవద్దు

- కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలి
- బిఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పులపాలు చేసింది
- దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి



తొగుట, అక్టోబర్ 26, (తెలంగాణ పత్రిక):ప్రభుత్వం ధాన్యం కొనుగోలుపై ప్రత్యేక దృష్టి సారించిందని, అన్నదాతలు దళారులకు ధాన్యాన్ని అమ్మి నష్టపోవద్దని దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. శనివారం తొగుట మండలంలోని లింగాపూర్, జప్తిలింగారెడ్డిపల్లి, వెంకట్రావుపేట, తుక్కాపూర్, ఎల్లారెడ్డిపేట గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయా కేంద్రాల్లో శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ రైతు సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని, దీనిని దృష్టిలో పెట్టుకొని సీఎం రేవంత్ రెడ్డి సారధ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇందులో భాగంగానే సన్న రకం ధాన్యానికి రూ.500 బోనస్ ప్రకటించిందని, ఈ సీజన్ నుండే బోనస్ ను వర్తింపజేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలలోనే రైతులు దాన్యాన్ని విక్రయించాలని, కేవలం వారం రోజులలోపే రైతుల ఖాతాలలో ప్రభుత్వం ధాన్యం డబ్బులు వెయ్యనున్నట్లు చెప్పారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రన్ని అప్పులపాలు చేసందని, కేసీర్ కుటుంబం తెలంగాణ రాష్ట్రన్ని దోచుకుందని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం కృషి చేస్తుందని, రైతులు ఎవరూ ఆందోళన చెందవద్దని, గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఏక కాలంలో లక్ష రూపాయల రుణమాఫీ చేసిందని గుర్తు చేశారు. అలాగే దేశంలోనే ఏ రాష్ట్రంలో జరగని విధంగా తెలంగాణ రాష్ట్ర రైతన్నలకు రెండు లక్షల రుణమాఫీ చేసిన ఘనత సీఎం రేవంత్ రెడ్డికి దక్కుతుందని హర్షం ప్రకటించారు. రైతు భరోసాపై బిఆర్ఎస్ నాయకులు చేస్తున్న అసత్య, నిరాధార, దుష్ప్రచారాన్ని ఎవరూ పట్టించుకోవద్దని, రుణమాఫి కానీ రైతులు ఆందోళన చెందవద్దని తొందరలోనే ప్రతి రైతుకు రుణమాఫి చేస్తామని, రైతుభరోసా అందిస్తామని హామీ ఇచ్చారు. అలాగే ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా ప్రతి పేదవారికి సొంత ఇంటి కల నిజం చేస్తామని, ఐకెపి సెంటర్లలో రైతుల వద్దు సకాలంలో కొనుగోలు చేయాలని ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రతి సెంటర్లో కాంగ్రెస్ కార్యకర్తలు రైతులకు సంహరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కో ఆర్డినేటర్ చెరుకు విజయ్ రెడ్డి (అమర్), మాజీ ఎంపీపీలు గాంధారి లతా నరేందర్ రెడ్డి, గంట రేణుకా రవీందర్, మాజీ సర్పంచ్ లు అనిత నర్సింలు, పాగాల కొండల్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు అక్కం స్వామి, ఉపాధ్యక్షులు అనిల్, శ్రీనాకర్ రెడ్డి, సీనియర్ నాయకులు చేపూరి సత్యనారాయణగౌడ్, మహిపాల్ రెడ్డి, మల్లారెడ్డి, యెన్నం భూపాల్ రెడ్డి, పంది రాజు, రాములు, సంతోష్, స్వామి, చిక్కుడు ఉపల్లయ్య, రాజు, భాస్కర్, లింగాల కృష్ణ, షాహిన్ పాషా, కనకయ్య, జీడిపల్లి స్వామి, నరేష్, ఎన్ఎస్యుఐ మండల అధ్యక్షులు ప్రవీణ్, కాంగ్రెస్ యూత్ నాయకులు షఫీ, ప్రశాంత్, సాజిద్, పాల్గొన్నారు.

## ఉదయం ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో నిత్యవసర సరుకుల పంపిణీ



ఉమ్మడి కరీంనగర్ బ్యూరో, అక్టోబర్ 26 (తెలంగాణ పత్రిక) : జగిత్యాల జిల్లా కోరుట్ల మండలంలోని తిమ్మాయపల్లి గ్రామానికి చెందిన వడ్డెర కాలనీలో పూరి గుడిసెలో నివసిస్తున్న దండుగుల సీతారాం (58) 4 రోజుల క్రితం అనారోగ్యంతో చనిపోయాడు. అతనికి భార్య, కొడుకు, కూతుర్లు ఉన్నారు. నిరుపేద కుటుంబం కావడంతో దహన సంస్కారాలు కూడా చేయలేని పరిస్థితి. వారికి సహాయం చేయవలసిందిగా భార్య ఎర్రవ్వ మన ఉదయం ఫౌండేషన్ సభ్యులని సంప్రదించాగా శనివారం 25 కిలోల బియ్యంతో పాటు 15 రకముల నిత్యవసర సరుకులు, వేయి రూపాయల నగదు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు పంచతి బాలరాజు, దొంతి మధు, పల్లపు సంతోష్, పంచతి అరవింద్, ఉడుత మనోజ్, గజార్ల సాయి తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ విలేఖరికి ఘన సన్మానం



నస్పూర్, అక్టోబర్ 26, తెలంగాణ పత్రిక: నస్పూర్ అండ్ శ్రీరాంపూర్ ప్రెస్ క్లబ్ లో జరిగిన సన్మాన సభలో ఐ ఎన్ టి యూ సి నేతృత్వంలో ప్రజాపక్షం పత్రిక శ్రీరాంపూర్ విలేఖరిగా పనిచేస్తున్నటువంటి కుమ్మరి సతీష్ "తెలంగాణ రాష్ట్ర ఉత్తమ విలేకరి" గా ప్రథమ స్థానానికి ఎంపిక చేసి హైదరాబాదులో తెలంగాణ ప్రెస్ అకాడమీ చైర్మన్ చేతుల మీదుగా ఈ అవార్డు అందుకున్న సందర్భంగా కోల్ బెల్టు ఏరియా శ్రీరాంపూర్ ప్రాంతానికి చెందిన సతీష్ సింగరేణి కార్మిక కుటుంబం నుండి ఈరోజు ఈ ప్రాంత వాసులు గర్వపడే స్థాయికి చేరి ఈ ప్రాంతానికి పేరు ప్రతిష్టలు తీసుకువచ్చే విధంగా తన పాత్రికేయ వృత్తికి న్యాయం చేస్తున్నందుకు సంతోషంగా ఉందని అలాగే భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి ఎదిగి ఈ ప్రాంతానికి వన్నె తీసుకురావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ.. శనివారం ఐ ఎన్ టి యూ సి నాయకులు ఆయనకు శుభాకాంక్షలు తెలుపుతూ ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సన్మాన కార్యక్రమంలో ఐ ఎన్ టి యూ సి కేంద్ర సీనియర్ ఉపాధ్యక్షులు బ్రాంచ్ ఉపాధ్యక్షులు జెట్టి శంకర్రావు, కేంద్ర నాయకులు కలవేణ శ్యామ్, గరిగే స్వామి, జిల్లా ప్రధాన కార్యదర్శి భీమ్ రవి, ఏరియా నాయకులు వెంగళ కుమారస్వామి, గోపాల్ రెడ్డి, మహేందర్ రెడ్డి, సుధాకర్, శరత్, రాజయ్య, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్మికులకు కనీస వేతనాలు 26 వేల రూపాయలు అమలు చేయాలి

- మున్సిపాలిటీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి
- మున్సిపల్ కమిషనర్ టి. మోహన్ కి వినతి పత్రం సమర్పించిన
- మున్సిపల్ సంఘం ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు కే. రవిచంద్రన్, రాష్ట్ర కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి





తెలంగాణ పత్రిక / రంగారెడ్డి జిల్లా బ్యూరోతెలంగాణ రాష్ట్ర మున్సిపల్ స్టాఫ్ అండ్ ఔట్ సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) ఆధ్వర్యంలో జగిత్యాల జిల్లా మెట్ పల్లి మున్సిపాలిటీలో 2024 అక్టోబర్ 26న మున్సిపల్ పారిశుద్ధ కార్మికుల సమస్యలపై సమావేశం జరిగింది.ఈ సందర్భంలో, మున్సిపల్ సంఘం ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు కే. రవిచంద్రన్ మరియు రాష్ట్ర కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి కార్మికుల సమస్యలను పరిష్కరించడానికి మున్సిపల్ కమిషనర్ టి. మోహన్ కి వినతి పత్రం సమర్పించారు.అనంతరం, వారు మెట్ పల్లి మున్సిపాలిటీలో కార్మికులకు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని, గత 25-30 సంవత్సరాలుగా పనిచేస్తున్న కార్మికులను తక్షణమే పర్మనెంట్ చేయాలని, కార్మికులకు పనిముట్లు, బట్టలు, సబ్బులు, నూనెలు, పండుగ సెలవులు, సీ.ఎ.లు వంటి అనేక ప్రయోజనాలు ఇవ్వాలని పేర్కొన్నారు.అలాగే, మున్సిపల్ కార్మికులకు ప్రభుత్వమే ట్రెజరీ ద్వారా జీరో వన్ జీరో హెడ్ ప్రకారం వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్మికుల పెండింగ్ లో ఉన్న ఏడు నెలల ఏరియాస్‌ను తక్షణమే విడుదల చేయాలని కమిషనర్ ను కోరారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ సంఘం రాష్ట్ర నాయకురాలు మధురమ్మ, కార్యదర్శి హుస్సేన్, అధ్యక్షులు లక్ష్మణ్, నాయకులు శ్రీకాంత్, సుమన్ మరియు ఇతరులు పాల్గొన్నారు.

## హరి హర క్షేత్ర నిర్మాణానికి దేవసాని బాలచందర్ చంద్రకళ దంపతుల విరాళం



మేడ్చల్ జిల్లా ప్రతినిధి/ఉప్పల్,అక్టోబర్ 26( తెలంగాణ పత్రిక)హరిశనివారంచిల్కానగర్ ( శివాలయం) హరి హర క్షేత్రం పునర్నిర్మాణం కొరకై గ్రామ పెద్దలు దేవసాని బాలచందర్ చంద్రకళ దంపతులు హరిహర క్షేత్రం కమిటీ అధ్యక్షులు దాసరి కృష్ణ, కమిటీ సభ్యుల సమక్షంలో గుడి నిర్మాణానికి 5,11,116 /- రూపాయలు విరాళంగా ప్రకటించడం జరిగినది అలాగే తన వంతు సహాయంగా గుడి నిర్మాణానికి ఎల్లవేళలా కృషి చేస్తానని మాట ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు దాసరి కృష్ణ, కమిటీ సభ్యులు గోనే శ్రీకాంత్, బూర్గుల రమేష్, గోనే అంజయ్య, బోడ విద్యాసాగర్, షామీర్పేట చంద్రయ్య, ఆడెపు అంజయ్య, సంగి స్వామి యాదవ్, అమృత రావు, శంభు ప్రసాద్ సార్, ఓర్సు శేఖర్, కావలి నరసింహ, కృష్ణ ముదిరాజ్, పెండెం నాగార్జున, చోటే మియా భక్తులు గ్రామస్తులు పాల్గొన్నారు,

# జర్నలిస్ట్ల సమస్యలు తప్పక పరిష్కరిస్తా

- ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి /ఉప్పల్,అక్టోబర్ 26( తెలంగాణ పత్రిక)కాప్రా నూతన ప్రెస్ క్లబ్ కమిటీ ప్రమాణస్వీకారానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి,ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ తన దృష్టికి వచ్చిన జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.నూతనంగా అధ్యక్షుడైన శ్రీనివాస్ చారి కి ప్రధాన కార్యదర్శి శంకర్ కు వర్కింగ్ ప్రెసిడెంట్ విజయ కుమార్ కి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సభ అధ్యక్షులు మోత వెంకటరెడ్డి,బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సోమ శేఖర్ రెడ్డి ,కార్పొరేటర్లు దేవేందర్ రెడ్డి ,ప్రభుదాస్ , శ్రీదేవి మాజీ కార్పొరేటర్లు కొత్త రామారావు, పావని రెడ్డి ,శ్రీనివాస్ రెడ్డి రాష్ట్ర నాయకులు ప్రవీణ్ ముదిరాజ్, సాయి జెన్ శేఖర్ ,పత్రికా విలేకరులు అందరూ పాల్గొన్నారు.

## జిపి కార్మికుల మండల కమిటీ ఎంపిక...



- అధ్యక్ష-ప్రధాన కార్యదర్శులు,రాములు-సునీల్.




(తెలంగాణ పత్రిక) నెల్లికుదురు అక్టోబర్ 26 :తెలంగాణ గ్రామపంచాయతీ కారో బార్లు,వర్కర్ల మండల యూనియన్ కమిటీ అధ్యక్షులుగా ఎర్రబెల్లి గూడెం గ్రామానికి చెందిన బండారి రాములు, ప్రధాన కార్యదర్శిగా హేమ్ల తాండకు చెందిన గుగులోతు సునీల్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.మండల కేంద్రం నెల్లికుదురులో ఆ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు దూబర్ల సాయిలు అధ్యక్షతన శనివారం జరిగిన సమావేశంలో కమిటీ ఎంపిక జరిగింది.ఉపాధ్యక్షులు పిచ్చయ్య, ఎం యాకయ్య, కోశాధికారి గువ్వ శ్రీను, ముఖ్య సలహాదారులుగా రవి,యాకాలు,ఉప్పలయ్యల తో పాటు మరో 9 మందిని కార్యవర్గ సభ్యులుగా ఎంపిక చేశారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రాములు,సునీల్ లు మాట్లాడుతూ.. గ్రామపంచాయతీ కారోబార్,కార్మికులకు నష్టం వాటిల్లే జీవో 51 రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిపి కార్మికులను పర్మినెంట్ చేసి ఇన్సూరెన్స్ కల్పించాలని కోరారు తమ ఎంపికకు సహకరించిన రాష్ట్ర జిల్లా నాయకులతో పాటు దూబర్ల సాయిలు కు మండల నాయకులకు సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో వివిధ గ్రామాల జిపి కారోబార్లు,కార్మికులు పాల్గొన్నారు.

## నిర్ణీత తేమ ఉన్న ధాన్యాన్ని కొనుగోలు చేయాలి



నూతనకల్ అక్టోబర్ 26 (తెలంగాణ పత్రిక) మండల పరిధిలోని నూతనకల్, ఎర్ర పహాడ్ గ్రామాలలో ఐకెపి కేంద్రాలలో ఎంపీడీవో సునీత, మండల అగ్రికల్చర్ ఆఫీసర్, తహసిల్దార్ శ్రీనివాసరావు కలిసి కొనుగోలు కేంద్రాలను పరిశీలించడం జరిగింది.అన్ని మౌలిక వసతులు సక్రమంగా ఏర్పాటు చేయాలి.దాన్యము కొనుగోలు చేసిన వెంటనే ట్యాబ్ ఎంట్రీ పూర్తి చేయాలని కోరడం జరిగింది.శుభ్రపరచిన,నిర్ణీత తేమ శాతం తో ఉన్న ధాన్యము వెంటనే కొనుగోలు చేయాలని చెప్పడం జరిగింది. రైతులకు ఎటువంటి ఇబ్బంది కలగనివ్వకుండా కొనుగోలు చేయాలని సూచించడం జరిగింది.కొనుగోలు కేంద్రం ఐకెపి నిర్వాహకులు రైతులు పాల్గొన్నారు

## కాలనీ అభివృద్ధి లో నా మద్దతు ఎప్పుడు ఉంటుంది

మేడ్చల్ జిల్లా ప్రతినిధి/కుత్బుల్లాపూర్,అక్టోబర్ 26,( తెలంగాణ పత్రిక) శనివారం పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద 125 గాజులరామారం డివిజన్ పరిధిలోని కైలాష్ హిల్స్ కాలని రోడ్డు నెం.2 లోని ఆర్ జె వి హరివిల్లు అపార్ట్మెంట్ వాసులు ఎమ్మెల్యే కేపీ.వివేకానంద ని మర్యాద పూర్వకంగా కలిసి తమ కాలనీలో భూగర్భ డ్రైనేజీ సమస్యను ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు,దీనిపై ఎమ్మెల్యే వెంటనే స్పందిస్తూ సంభందిత అధికారులకు యు జి బి పనులు చేపట్టాలని, స్థానికులకు ఎలాంటి చూడాలని ఆదేశించారు

## విద్యుత్ శాఖ (డి.ఈ), (ఏ.ఈ) లకు ఘన సన్మానం చేసిన మాచారెడ్డి విద్యుత్తు సబ్ డివిజన్ ఆర్టిజన్లు

కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 26 తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా మాచారెడ్డి సెక్షన్ విద్యుత్ కార్యాలయంలో, ట్రాన్స్ఫర్ పై వచ్చి నూతన పదవి బాధ్యతలు స్వీకరించిన (డి ఈ) కళ్యాణ్ చక్రవర్తిని, (ఏ. ఈ)తిరుపతి రెడ్డిని శనివారం మాచారెడ్డి విద్యుత్తు సబ్ డివిజన్ ఆర్టిజన్లు, శాలువాలతో, పూలమాలతో, ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా డివిజనల్ ఇంజనీర్ మాట్లాడుతూ, ఆర్టిజన్ లందరూ కలిసి సన్మానించడం సంతోషంగా ఉందని, ఇదే స్ఫూర్తితో సంస్థను, అభివృద్ధి బాటలో ముందుకు నడపాలని అన్నారు. (ఏ.ఈ) తిరుపతిరెడ్డి మాట్లాడుతూ, విద్యుత్ ఆర్టిజన్ల సన్మానించడం సంతోషంగా ఉందని, ప్రతి ఆర్టిజన్ సేఫ్టీ ప్రికాషన్స్ పాటిస్తూ, మీ మీ సబ్ స్టేషన్లలో మీయొక్క డ్యూటీ లను సేఫ్టీగా చేయాలని సూచించారు. అటు ప్రజలతో, ఇటు అధికారులతో, మమేకమై, మనమందరం ఒక కుటుంబం లాగా సేవలందించాలన్నారు. మనం ప్రజలకు చేసిన సేవ, మంచితనం కలకాలం ప్రజల్లో గుర్తుండిపోతాయని ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు. ఈ



సన్మాన కార్యక్రమంలో,కామారెడ్డి జిల్లా ఆర్టిజన్ యూనియన్, సీనియర్ అడ్వైజర్ నాంపల్లి, సునీల్,వెంకటేష్, సద్దిరాజిరెడ్డి, బి. రాజేందర్, కే బాలేశం, లతోపాటు ఆర్టిజన్లు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సంఘ భవనం కోసం నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యే కి వినతిపత్రం

(చందుర్తి మండలం. తెలంగాణ పత్రిక. అక్టోబర్ 26) రాజన్న సిరిసిల్ల : చందుర్తి మండల కేంద్రం లో ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షులు తుపాకుల రవి ఆధ్వర్యంలో, ముదిరాజ్ మండల సంఘ సభ్యులు శనివారం వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ను మర్యాద పూర్వకంగా కలిశారు. మండల కేంద్రంలో ముదిరాజ్ సంఘం భవన నిర్మాణం కోసం , మరియు మరిగడ్డ గ్రామంలో మృత్య కారులు చేపలు అమ్ముకోవడానికి షెల్టర్ వసతి కోసం షెడ్డు ఏర్పాటు చేయాలని వినతి పత్రం అందజేశారు . ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ సానుకూలంగా స్పందించి నిధులు మంజూరు చేసి భవన నిర్మాణాన్ని త్వరలోనే చేపడుతామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమం లో చందుర్తి ముదిరాజ్ సంఘం ఉపాధ్యక్షులు,జంగిలి సురేష్, ప్రధాన కార్యదర్శి జీడీ వెంకటేశం, ముదిరాజ్ సంఘ సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.



## యూనియన్ బ్యాంకులో 1,500 లోకల్ బ్యాంక్ ఆఫీసర్ పోస్టులు

తెలంగాణ పత్రిక పెబ్బేరు టౌన్ ప్రతినిధి. యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, మానవ వనరుల శాఖ, సెంట్రల్ ఆఫీస్- దేశవ్యాప్తంగా యూబీఐ శాఖల్లో లోకల్ బ్యాంక్ ఆఫీసర్ పోస్టుల భర్తీకి ఆన్లైన్ దరఖాస్తులను ఆహ్వానిస్తోంది. అర్హులైన అభ్యర్థులు నవంబర్ 13వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవచ్చు.

**ఖాళీల వివరాలు,...**

లోకల్ బ్యాంక్ ఆఫీసర్ (%వాదీూ%) (జేఎంజీఎస్-%×% స్కేల్): 1,500 పోస్టులు (ఎస్సీ- 224బీ ఎస్టీ- 109బీ ఓబీసీ- 404బీ ఈడబ్ల్యూఎస్- 150బీ యూఆర్- 613)

**రాష్ట్రాల వారీగా ఖాళీలు: ....**

ఆంధ్రప్రదేశ్- 200, అస్సాం- 50, గుజరాత్- 200, కర్ణాటక- 300, కేరళ- 100, మహారాష్ట్ర- 50, ఒడిశా- 100, తమిళనాడు- 200, తెలంగాణ- 200, పశ్చిమ్ బెంగాల్- 100.

**అర్హతలు: ..**

గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం/ సంస్థ నుంచి ఏదైనా విభాగంలో రెగ్యులర్ బ్యాచిలర్ డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి.

**వయోపరిమితి: ...**

01.10.2024 నాటికి 20 నుంచి 30 సంవత్సరాల మధ్య ఉండాలి.

**బేసిక్ పే స్కేల్: ...**

నెలకు రూ.48,480-రూ.85,920.

**ఎంపిక ప్రక్రియ: ..**

ఆన్లైన్ పరీక్ష/ గ్రూప్ డిస్కషన్/ అప్లికేషన్స్ స్క్రీనింగ్/ పర్సనల్ ఇంటర్వ్యూ ఆధారంగా.

**దరఖాస్తు రుసుము: ..**

జనరల్/ ఈడబ్ల్యూఎస్/ ఓబీసీ అభ్యర్థులకు రూ.850. ఎస్సీ/ ఎస్టీ/




దివ్యాంగ అభ్యర్థులకు రూ.175.

**ఆన్లైన్ పరీక్ష/ సబ్జెక్టులు: ...**

రీజనింగ్ %డ% కంప్యూటర్ ఆప్టిట్యూడ్ (45 ప్రశ్నలు- 60 మార్కులు), జనరల్/ ఎకానమీ/ బ్యాంకింగ్ అవేర్నెస్ (40 ప్రశ్నలు- 40 మార్కులు), డేటా అనాలిసిస్ %డ% ఇంటర్ప్రెటేషన్ (35 ప్రశ్నలు- 60 మార్కులు), ఇంగ్లిష్ లాంగ్వేజ్ (35 ప్రశ్నలు- 40 మార్కులు), ఇంగ్లిష్ లాంగ్వేజ్- లెటర్ రైటింగ్ %డ% ఎస్సే (2 ప్రశ్నలు- 25 మార్కులు).

**తెలుగు రాష్ట్రాల్లో పరీక్ష కేంద్రాలు..**

అమరావతి, అనంతపురం, ఏలూరు, గుంటూరు,విజయవాడ, కడప, కాకినాడ, కర్నూలు, నెల్లూరు, ఒంగోలు, రాజమహేంద్రవరం, శ్రీకాకుళం, తిరుపతి, విశాఖపట్నం, విజయనగరం, హైదరాబాద్, సికింద్రాబాద్, కరీంనగర్, ఖమ్మం, వరంగల్. ముఖ్య తేదీలు...

ఆన్లైన్ దరఖాస్తులు/ ఫీజు చెల్లింపు ప్రారంభం 24.10.2024.

ఆన్లైన్ దరఖాస్తులు/ ఫీజు చెల్లింపు చివరి తేదీ 13.11.2024.

## హైడ్రా కు వంద రోజులు...

రాజేంద్రనగర్ ప్రతినిధి,అక్టోబర్ 26( తెలంగాణ పత్రిక).హైడ్రా ఏర్పాటుచేసిన వంద రోజులలో రాష్ట్ర చరిత్రలో 300 అక్రమ నిర్మాణాల హైడ్రా నేలమట్టం చేసింది . ప్రభుత్వ ఆస్తులు, చెరువుల పరిరక్షణ కోసం జూలై 19న జీవో 99 తో హైడ్రా ఏర్పాటుకాగా జూలై 26 నుంచి కూల్చివేతలు మొదలు పెట్టింది ప్పటి వరకు 30 ప్రాంతాల్లో 300 ఆక్రమణలను కూల్చివేసింది .100 రోజుల్లో 120 ఎకరాలను అక్రమ దారుల నుండి హైడ్రా కాపాడి ప్రభుత్వానికి అప్పజెప్పింది.జి హెచ్ఎంసితో పాటు 27 మున్సిపాలిటీ లు, 33 గ్రామాల్లో హైడ్రా దూకుడు ప్రదర్శించింది.సినీ నటుడు అక్కినేని నాగార్జున %చీ% కన్వెన్షన్ కూల్చివేతతో దేశవ్యాప్తంగా హైడ్రా పేరు మారు మోగింది.తాజాగా ప్రభుత్వ అనుమతి తో కట్టిన నిర్మాణాలను కూల్చమని హైడ్రా స్పష్టం చేసింది .జీవో 191 తో హైడ్రా కు ప్రభుత్వం పూర్తి అధికారం ఇచ్చింది.జి హెచ్ఎంసి చట్టం లోని 374 %దీ% అధికారాలను హైడ్రా కు తెలంగాణ సర్కార్



బదలాయించింది.పట్టణంలో వరద ముంపు సమస్య పరిష్కారం, ట్రాఫిక్ నియంత్రణ, చెట్ల సంరక్షణ పై హైడ్రా ఫోకస్ పెట్టింది .

## నేడు జరిగే మెదక్ ఎంపీ రఘునంధన్ రావు పర్యటనను విజయవంతం చేయండి

**- బీజేపీ పట్టణ అధ్యక్షులు మనోహర్ యాదవ్**

గజ్వేల్ నియోజకవర్గంలో ప్రతినిధి, అక్టోబర్ 26, (తెలంగాణ పత్రిక):వివిధ కార్యక్రమాల నిమిత్తం ఆదివారం గజ్వేల్ పట్టణంకు విచ్చేస్తున్న మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్ రావు పర్యటనను బీజేపీ కార్యకర్తలు, నాయకులు విజయవంతం చేయాలని బీజేపీ గజ్వేల్ పట్టణ అధ్యక్షులు దేవులపల్లి మనోహర్ యాయావ్ పిలుపునిచ్చారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ



ఆదివారం గజ్వేల్ పట్టణంలోని శిశుమందిర్ పాఠశాలలో అదనపు గదుల శంకుస్థాపన, కంప్యూటర్ గదులు ప్రారంభోత్సవం చేస్తారని పేర్కొన్నారు. దొంతుల ప్రసాద్ గార్డెన్స్ సంఘాపూర్ రోడ్ లో ఆజాదీ డిఫెన్స్ అక్కడమీ నూతన కార్యాలయాన్ని ప్రారంభిస్తారని తెలిపారు. ఆయా కార్యక్రమాలలో బీజేపీ వివిధ శాఖల శ్రేణులు, బీజేపీ కుటుంబసభ్యులు తప్పనిసరిగా సకాలంలో హాజరు కావాలని కోరారు. ఎంపీ పర్యటన విజవంతం చేయడానికి అందరూ తమవంతు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు.

## తపస్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా ఆదిరెడ్డి, గంగయ్య

ఉమ్మడి కరీంనగర్ బ్యూరో, అక్టోబర్ 26 (తెలంగాణ పత్రిక) : జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం కేంద్రంలో తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర కార్యదర్శి వీరమల్ల వెంకట రమణ రావు ఆధ్వర్యంలో తపస్ కొడిమ్యాల మండల శాఖ ఎన్నికలు జరిగాయి. కొడిమ్యాల మండల అధ్యక్షులుగా ఏనుగు ఆదిరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా గంగయ్యలను ఏక గ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా తపస్ రాష్ట్ర కార్యదర్శి వీరమల్ల వెంకట రమణ రావు మాట్లాడుతూ స్కూలు డ్రెస్సుల్లో నాణ్యత ఉండే విదంగా చూడాలని, ప్రభుత్వం వెంటనే 5 డీఏలను, పీఆర్సీనీ ప్రకటించాలని, 317 జిఓను రద్దు చేయాలనీ, పెండింగ్ లో ఉన్న అన్ని బిల్లులను క్లియర్ చేయాలని, ఎస్జిటిలకు ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కు కల్పించాలని, బీఈడీ చేసిన సెకండరీ గ్రేడ్ టీచర్స్ తో 10000 వేల పోస్టులు మంజురు చేసి పిఎస్హెచ్ఎమ్ పోస్టులు భర్తీ చేయాలని, కేజీవివి, మోడల్ స్కూల్ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రాంత



ఉపాధ్యాయ సంఘం జిల్లా కార్యదర్శి గోనే శ్రీనివాస్, జిల్లా సహ కార్యదర్శి కల్యాణ్, తపస్ మండల బాధ్యులు గుడి భూపతి రెడ్డి, బొమ్మ సురేష్, ప్రవీణ్రెడ్డి, రాజన్న, వెంకటేశం, మన్మధ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సాఫ్ట్ బాల్ పోటీల్లో గాయత్రి విద్యానికేతన్ విద్యార్థినీల ప్రతిభ

పెద్దపల్లి ప్రతినిధి,అక్టోబర్-26 (తెలంగాణ పత్రిక):తెలంగాణ సాఫ్ట్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఇటీవల వరంగల్ లో నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్ సాఫ్ట్ బాల్ ఛాంపియన్ షిప్ (బాలికలు) లో పెద్దపల్లి పట్టణంలోని గాయత్రి విద్యానికేతన్ కి చెందిన అల్లెంకి మహాలక్ష్మి (9వ), పడాల హాసిని (9వ), ఎ. లాస్య ప్రియ (8వ)లు పాల్గొని తమ ప్రతిభ చూపి ప్రశంసా పత్రాలు అందుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో గాయత్రి విద్యా సంస్థల ఛైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, కేవలం చదువు ఒక్కటే కాకుండా ఇలాగే ఆటల్లో కూడా ప్రతిభ చూపిస్తూ ముందు ముందు మరెన్నో పతకాలు సాధించి తల్లిదండ్రులకు, పాఠశాలకు తద్వారా మన జిల్లా కు గొప్ప పేరు తీసుకొని రావాలని, వారికి ప్రశంసా పత్రాలు అందజేసి ప్రతిభ చూపిన విద్యార్థులను, కృషి చేసిన వ్యాయామ ఉపాధ్యాయురాలు స్రవంతి లను అభినందించారు. విద్యార్థుల లక్ష్య సాధన దిశలో గాయత్రి విద్యా సంస్థల



యాజమాన్యం సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ రజనీ శ్రీనివాస్, ప్రిన్సిపాల్ విజయ్ పాల్గొన్నారు.

## తాజా మాజీ సర్పంచులకు మద్దతు తెలిపిన బహుజన సేన ఆర్గనైజేషన్ జిల్లా అధ్యక్షుడు జింక శ్రీధర్

(రాజన్న సిరిసిల్ల ప్రతినిధి.తెలంగాణ పత్రిక. అక్టోబర్. 26)రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రం లో గత తొమ్మిది రోజులుగా సిరిసిల్ల జిల్లా కేంద్రంలో తాజా, మాజీ సర్పంచులు చేస్తున్న రిలే నిరాహార దీక్షు బహుజన సేన రాజన్న సిరిసిల్ల ఆర్గనైజేషన్ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా బహుజనసేన అధ్యక్షుడు జింక శ్రీధర్ మాట్లాడుతూ దేశానికి పల్లెలే పట్టుకొమ్మలని చెప్పే ప్రభుత్వాలు గ్రామ సర్పంచుల యొక్క పెండింగ్ బిల్లులు ఇవ్వకపోవడం చాలా బాధాకరమని, సర్పంచుల యొక్క కుటుంబలు అప్పుల బాధతో ఆత్మహత్యలు చేసుకుంటున్నారని అన్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి తాజా మాజీ సర్పంచులకు న్యాయం చేయవలసిందిగా కోరుకున్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా తాజా, మాజీ సర్పంచుల జేఏసీ అధ్యక్షుడు అక్కనపల్లి కరుణాకర్ బహుజన సేన నాయకులకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బహుజన సేన నాయకులు లక్కే



సాగర్, ఆరెల్లి రాజు, నేదురు శ్రీకాంత్, లక్కే దినాకర్, కుమ్మరి దీపక్, అలవాల రాము, భూముల ప్రశాంత్, ముత్త మధు, అన్నవేని రంజిత్ తదితరులు పాల్గొన్నారు

## నాగరాజు మోహన్‌కు 2 లక్షల 20 వేల ఎల్ వో సి అందజేసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్, అక్టోబర్ 26( తెలంగాణ పత్రిక)చర్లపల్లి డివిజన్ పరిధిలోని భగవాన్ కాలనీ కుషాయిగూడ కి చెందిన నాగ రాజ మోహన్ అనారోగ్యం తో బాధపడుతూ నిమ్స్ లో జాయిన్ అయ్యాడు.ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో 2,20,000/- రూపాయల ఎల్ ఓ సి నీ డాక్టర్ ఏ ఎస్ రావు నగర్ డివిజన్ లోనీ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బాధితుడికి అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు మహేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## నిర్ణీత తేమ ఉన్న ధాన్యాన్ని కొనుగోలు చేయాలి

నూతనకల్ అక్టోబర్ 26 (తెలంగాణ పత్రిక) మండల పరిధిలోని నూతనకల్, ఎర్ర పహాడ్ గ్రామాలలో ఐకెపి కేంద్రాలలో ఎంపీడీవో సునీత, మండల అగ్రికల్చర్ ఆఫీసర్, తహసిల్దార్ శ్రీనివాసరావు కలిసి కొనుగోలు కేంద్రాలను పరిశీలించడం జరిగింది. అన్ని మౌలిక వసతులు సక్రమంగా ఏర్పాటు చేయాలి.దాన్యము కొనుగోలు చేసిన వెంటనే ట్యాబ్ ఎంట్రీ పూర్తి



చేయాలని కోరడం జరిగింది.శుభ్రపరచిన,నిర్ణీత తేమ శాతం తో ఉన్న ధాన్యము వెంటనే కొనుగోలు చేయాలని చెప్పడం జరిగింది. రైతులకు ఎటువంటి ఇబ్బంది కలగనివ్వకుండా కొనుగోలు చేయాలని సూచించడం జరిగింది.కొనుగోలు కేంద్రం ఐకెపి నిర్వాహకులు రైతులు పాల్గొన్నారు

## బదిలీపై వెళ్లిన విద్యుత్ ఉద్యోగులకు ఘన సన్మానం

రాయికల్ అక్టోబర్ 26(తెలంగాణ ప్రతిక):రాయికల్ సెక్షన్ పరిధి నుండి బదిలీపై వెళ్లిన విద్యుత్ అధికారులను రాయికల్ విద్యుత్ కార్యాలయంలో విద్యుత్ సిబ్బంది ఘనంగా సన్మానించారు.జగిత్యాల రూరల్ ఏడిఈ గా పనిచేసిన హరీష్ కుమార్,రాయికల్ ఏఈ అర్జున్, సీనియర్ లైన్ ఇన్స్పెక్టర్ రమేష్ బాబు, లైన్ ఇన్స్పెక్టర్ మల్లారెడ్డి, లైన్మెన్ కుమార్,అసిస్టెంట్ లైన్మెన్ నారాయణ లకు పూల గుచ్చం అందజేసి శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా విద్యుత్ సిబ్బంది మాట్లాడుతూ బదిలీపై వెళ్తున్న అధికారులు కిందిస్థాయి ఉద్యోగులకు పూర్తి సహాయ సహకారాలు అందించారని కొనియాడారు.ప్రతి ఉద్యోగికి బదిలీ సహజమని,బదిలీపై వెళ్లిన చోట మంచి సేవలు అందించి పేరు ప్రఖ్యాతులు పొందాలని ఆకాంక్షించారు. అలాగే రాయికల్ సెక్షన్ పరిధిలోకి బదిలీపై వచ్చి నూతనంగా బాధ్యతలు స్వీకరించిన రాయికల్ ఏఈ నవీన్,సబ్ ఇంజనీర్ సంతోష్,ఎస్ఎల్ఐ దేవేందర్,ఎల్ఐ చంద్రమౌళి,లైన్మెన్ ఆంజనేయులు,ఏఎల్ఎం కుమార్ అధికారులను శాలువాలతో



ఘనంగా సన్మానించి స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో బి.లక్ష్మీరాజం,దమ్మగంగారెడ్డి,లక్ష్మీనారాయణ,గంగరాజు,శ్రీనివాస్,అజయ్,శేఖర్,శ్రీనివాస్,కాంట్రాక్టర్ నరసింహారెడ్డి,విద్యుత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి తో భేటీ అయిన ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు



తెలంగాణ పత్రిక జుక్కల్ ప్రతినిధి: జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు శుక్రవారం ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారిని వారి నివాసంలో ర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా కామారెడ్డి జిల్లాలోనే మొదటగా బిచ్కుంద ఐ.టి.ఐ ను అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ గా అప్ గ్రేడ్ చేసినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా జుక్కల్ నియోజకవర్గానికి ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ ను తక్షణమే మంజూరు చేయాలని ముఖ్యమంత్రి గారికి విజ్ఞప్తి చేశారు. లెండి మరియు నాగమడుగు ప్రాజెక్టు పనులను త్వరగా పూర్తి చేయాలని ఎమ్మెల్యే గారు కోరగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించారు.

# శంషాబాద్ శ్రీ నారాయణ కళాశాలలో ఘనంగా ఫ్రెషర్స్ డే వేడుకలు







శంషాబాద్ ప్రతినిధి,అక్టోబర్ 26,( తెలంగాణ పత్రిక) రంగారెడ్డి జిల్లా శంషాబాద్ ఎంఎంఆర్ గార్డెన్ లో శ్రీ నారాయణ కళాశాల నిర్వహించిన ఫ్రెషర్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా వై సిద్దేశ్వర్ ముదిరాజ్, పి పాండు పాల్గొన్నారు. ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం విద్యను అభ్యసించడానికి వచ్చిన విద్యార్థులకు ద్వితీయ సంవత్సరపు విద్యార్థులు స్వాగతం పలికారు. ఈ వేడుకలలో పబ్లిక్ పరీక్షలలో ప్రతిభను కనపరిచిన విద్యార్థినీ విద్యార్థులు కే.సతీష్, ఎస్. సంజనతో పాటు వివిధ గ్రూపులలో టాపర్స్ గా నిలిచిన విద్యార్థులకు మోమేంటోస్, సర్టిఫికెట్స్ తో పాటు ప్రైజ్ మనీ ని అందజేశారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థినీ విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు, డీజే స్టెప్పులు ఎంతో అబ్బురపరిచాయి. కార్యక్రమంలో పాల్గొన్న సిద్దేశ్వర్ ముదిరాజ్ మాట్లాడుతూ విద్యార్థులు ఒక ఉన్నత లక్ష్యాన్ని ఏర్పరుచుకోని కష్టపడి చదివి లక్ష్యాన్ని చేరుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డా,,రాంబాబు, డైరెక్టర్లు రాజు,దేవేందర్ కేశవర్ధన్ రెడ్డి, అధ్యాపకులు అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## సిపిఎం గ్రామ కార్యదర్శిగా పరికి మధుకర్ ఎన్నిక



నర్సంపేట అక్టోబర్ 26( తెలంగాణ పత్రిక ప్రతినిధి) వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం ఉప్పరపల్లి గ్రామ భారత కమ్యూనిస్టు పార్టీ(మార్క్సిస్టు) సిపిఎం గ్రామ కార్యదర్శిగా పరికి మధుకర్ ను పార్టీ సభ్యులందరూ కలిసి శుక్రవారం రోజున జరిగిన గ్రామ మహాసభలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్టు సిపిఎం మండల కార్యదర్శి నవీన్ల స్వామి తెలిపారు ఈ సందర్భంగా మధుకర్ మాట్లాడుతూ ఎర్రజెండా అభివృద్ధికై నాపై నమ్మకంతో గ్రామ కార్యదర్శిగా ఎన్నుకున్న పార్టీ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు, పార్టీ అభివృద్ధి తో పాటు ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటాలు చేయడానికి సిద్ధంగా ఉంటారని ఆయన అన్నారు.

# జనగామ జిల్లాకు సర్వాయి పాపన్న నామకరణం చేయాలి

### - మోకుదెబ్బ రమేష్ గౌడ్ డిమాండ్

నర్సంపేట అక్టోబర్ 26( తెలంగాణ పత్రిక ప్రతినిధి)కామారెడ్డి జిల్లా లో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టో లో ప్రకటించిన విధంగా జనగామ జిల్లా కు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పేరు పెట్టాలని గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ తెలిపారు. నర్సంపేట పట్టణంలో మోకుదెబ్బ జిల్లా కమిటీ సమావేశం శనివారం జరిగింది. ఈ సందర్భంగా రమేష్ గౌడ్ మాట్లాడుతూ త్వరలో కుల గనన జరిగి స్థానిక ఎన్నికలు జరుగక ముందే జనగామ జిల్లా పేరును మార్చాలన్నారు. సర్వాయి పాపన్న గౌడ్ జిల్లాగా మారిన అనంతరం స్థానిక ఎన్నికలు జరిగితే బాగుంటుందన్నారు. తెలంగాణా రాష్ట్ర గీత కార్పొరేషన్ కు చైర్మన్, పాలక మండలిని నియమించడంతో పాటు కార్పొరేషన్ నిర్వహణ కోసం 500 కోట్లు బడ్జెట్ కేటాయించాలని పేర్కొన్నారు. గత ప్రభుత్వం హయాం లో గీత కార్మికులకు చెల్లించాల్సిన బీసీ కార్పొరేషన్ బకాయిలు, పెండింగ్ లో ఉన్న ఆబకారి శాఖ ఎక్స్ గ్రేషియా నిధులు వెంటనే విడుదల చేయాలన్నారు. తాటి చెట్ల పై నుంచి పడి చనిపోయిన గీత కార్మికులకు పది లక్షలు, శాశ్వతంగా వికలాంగులయిన వారికి ఐదు లక్షలు తక్షణమే చెల్లించాలని, యాభై సంహాత్సరాలు నిండిన ప్రతి గీత కార్మికుడికి నెలకు ఐదు వేలు పింఛన్ ఇవ్వాలని రమేష్ గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో మోకుదెబ్బ జిల్లా అధ్యక్షులు గోపగాని వెంకట్ గౌడ్, రాష్ట్ర కార్యదర్శి మద్దెల సాంబయ్య గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు జూలూరి హరిప్రసాద్ గౌడ్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పంజాల వెంకట్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి బోడిగే మల్లేశం గౌడ్, జిల్లా ప్రచార కార్యదర్శి జునూరి నరేష్ గౌడ్, యువజన సంఘం డివిజన్ కార్యదర్శి నాంపల్లి వెంకట్ గౌడ్, ఖానాపురం, చెన్నారావు పేట మండలాల అధ్యక్షులు గోడిశాల మల్లయ్య గౌడ్, మేరుగు గంగాధర్ గౌడ్, కమలాపురం గౌడ సంఘం అధ్యక్షులు గాదెగోని వీరాస్వామి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థుల పరిచయ వేదికలో పాల్గొన్న నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

### - విద్యార్థులు మంచి భవిష్యత్తుకు మార్గం వేసుకోవాలి

### - స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రాం , ఉద్యోగ ఉపాధి అవకాశాలకు వేదిక కానున్న నర్సంపేట

నర్సంపేట అక్టోబర్ 26( తెలంగాణ పత్రిక ప్రతినిధి)నర్సంపేట పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల అటానమస్ లో నూతన విద్యార్థుల పరిచయ వేదిక కార్యక్రమానికి నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ మల్లం నవీన్ అధ్యక్షత వహించగా ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి పాల్గొని మాట్లాడుతూ... విద్యార్థులు అధ్యాపకుల కృషితో కళాశాల స్వయం ప్రాతిపత్తిని పొందిందని కళాశాల అభివృద్ధికి గతంలో కృషి చేశామని ప్రస్తుతం 20 లక్షల రూపాయలతో నూతన క్లాస్రూమ్లు నిర్మాణం జరిగిందని స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రాం 20 నుండి 25 కంప్యూటర్ సిస్టమ్స్ ఏర్పాటు చేసి డిగ్రీ పూర్తయిన వెంటనే స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రాం ద్వారా శిక్షణ ఇచ్చి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పిస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం విద్య వైద్యం పట్ల చిత్తశుద్ధితో ఉందని గతంలో నర్సంపేట నియోజకవర్గంలో 5 కస్తూరిబా స్కూలు రెండు మోడల్ స్కూల్స్ ఏర్పాటు చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఈ కళాశాల అభివృద్ధికి మరిన్ని నిధులు తెచ్చి విద్యార్థులకు పూర్తి సౌకర్యాలు కల్పిస్తామని మహిళా విద్యార్థినీలు హాస్టల్ భవనం నిర్మించి వసతి కల్పిస్తామని అన్నారు అనంతరం డిగ్రీ ద్వితీయ సంవత్సరం విద్యార్థిని రచించిన ఆంగ్ల పుస్తకాన్ని ఆవిష్కరించడం జరిగింది. దాంతోపాటు వరంగల్ లోని కిట్స్ కళాశాలలో మరియు ఆన్లైన్లో ఏర్పాటుచేసిన క్విజ్ లిటరేచర్ కాంపిటీషన్లో ఉన్నత ఫలితాలను సాధించిన విద్యార్థినులకు ప్రశంస పత్రాలు అందించి అభినందనలు తెలియజేశారు . ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు విద్యార్థి నీ విద్యార్థుల తల్లిదండ్రులు కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

# ఐఎంఏ మాజీ అధ్యక్షులకు ఘనంగా వీడ్కోలు

### - నూతన అధ్యక్షులుగా రాధా రమణ



కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 26 తెలంగాణ పత్రిక కామారెడ్డి ఐఎంఏ మాజీ అధ్యక్షులకు ఘనంగా వీడ్కోలు కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి డాక్టర్ అరవింద గౌడ్ మాట్లాడుతూ మాజీ అధ్యక్షులు డాక్టర్ రమణ సేవలు అమోఘమైనవని ఏ చిన్న సమస్య వచ్చినా నేనున్నానంటూ స్పందించి ముందుకు వచ్చి సమస్యను పరిష్కరించే దిశగా కృషి చేశారని అందుకు ఆయనను అయ్యే తరపు నుండి ఘనంగా సన్మానిస్తున్నాం అన్నారు. అనంతరం ఐఎంఏ లో అధ్యక్షుని పదవీకాలం సంవత్సరం ఉంటుందని, మిగతా సభ్యుల కాలం రెండు సంవత్సరాలు ఉంటుందని రమణ సంవత్సర కాలంగా అధ్యక్షులు



కొనసారాని ప్రస్తుతం నూతన అధ్యక్షులుగా డాక్టర్ రాధా రమణను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎంఏ కార్యదర్శి డాక్టర్ పవన్, సీనియర్ డాక్టర్లు డాక్టర్ రామలింగం, డాక్టర్ శ్యామ్, డాక్టర్ వెంకట్రాజం, డాక్టర్ విజయలక్ష్మి, డాక్టర్ పరమేశ్వర్, డాక్టర్ కేబీఎన్ రెడ్డి, డాక్టర్ నరేందర్రావు, డాక్టర్ వెంకటేశ్వర గౌడ్, డాక్టర్ పుట్ట మల్లికార్జున్, డాక్టర్ వెంకట్, డాక్టర్ మల్లికార్జున్, డాక్టర్ బాలరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# రక్తానికి ప్రత్యామ్నాయం లేదు...

### -2 సంవత్సరాల చిన్నారికి సకాలంలో బి నెగిటివ్ రక్తం అందజేత..

### -ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ మరియు రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు..

కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 26 తెలంగాణ పత్రికకామారెడ్డి జిల్లా కేంద్రంలోని శిశురక్ష వైద్యశాలలో రక్తహీనతతో బాధపడుతున్న రెండు సంవత్సరాల చిన్నారి దీక్షిత (2) కి అత్యవసరంగా బి పాజిటివ్ రక్తం అవసరం కావడంతో వారికి కావాల్సిన రక్తం కోసం రక్తనిధి కేంద్రాలలో సంప్రదించినప్పటికీ అందుబాటులో లేకపోవడంతో వారి కుటుంబ సభ్యులు ఐవీఎఫ్ సేవాదని రాష్ట్ర చైర్మన్ రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు ను సంప్రదించడంతో వెంటనే స్పందించి వ్యవసాయ విస్తరణ అధికారి అశోక్ రెడ్డి సహకారంతో సకాలంలో బి నెగిటివ్ రక్తాన్ని అందజేయడం జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ సంవత్సరానికి నాలుగు సార్లు రక్తదానం చేస్తూ ఆపదలో ఉన్న ఎందరో గర్భిణీ స్త్రీలకు,డెంగ్యూ వ్యాధితో బాధపడుతున్న వారికి, అనీమియా వ్యాధిగ్రస్తులకు,వివిధ ఆపరేషన్ల నిమిత్తమై రక్తాన్ని అందజేస్తున్న రక్తదాత వ్యవసాయ విస్తరణ




అధికారి అశోక్ రెడ్డి కి తెలంగాణ టూరిజం కార్పొరేషన్ పూర్వ చైర్మన్,ఐవిఎఫ్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా తరఫున,ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ కామారెడ్డి జిల్లా తరఫున అభినందనలు తెలియజేశారు, వైద్యరంగం ఎంతగానో అభివృద్ధి చెందినప్పటికీ రక్తానికి ప్రత్యామ్నాయం ఇప్పటివరకు అందుబాటులో లేదని మానవత్వంతో ఉన్న వ్యక్తులు ఆపదలో ఉన్నవారికి సకాలంలో రక్తాన్ని అందజేయడానికి ముందుకు వచ్చి ప్రాణదాతలు కావాలని విజ్ఞప్తి చేశారు.

# గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ బరిలో బీజేపీ అభ్యర్థిగా గురువారెడ్డికి అవకాశం



గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, అక్టోబర్ 26, (తెలంగాణ పత్రిక): విద్యావేత్త, బీజేపీ సీనియర్ నేత దారం గురువారెడ్డి అధిష్టానం ఆశీస్సులతో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఆశావహుల జాబితాలో ముందంజలో ఉన్నట్లు తెలుస్తోంది. పార్టీ అధిష్టానం ఆదేశానుసారం గెలుపు కోసం వ్యూహ రచనతో ముందుకెళ్తున్నారు. మెదక్, కరీంనగర్, అదిలాబాద్, నిజామాబాద్ ఉమ్మడి జిల్లాల పరిధిలోని 42 మంది ఎమ్మెల్యేలలో ఏడుగురు బీజేపీ ఎమ్మెల్యేలు, నలుగురు ఎంపీలు ప్రాదినిథ్యం వహిస్తుండడం ఆయనకు కలసి వచ్చే అంశం కాగా, వారు సైతం దారం గురువారెడ్డికి సంపూర్ణ మద్దతు ప్రకటించినట్లు ప్రచారం జరుగుతుంది. అలాగే వివాదరహితుడిగా పేరు తెచ్చుకున్న గురువారెడ్డి తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ లో క్రియాశీలకంగా వ్యవహరిస్తూ హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ లోని అవినీతి అక్రమాలను బహిర్గతం చేయడం పార్టీలో మంచి పేరు తెచ్చి పెట్టింది. అంతేకాకుండా టిసిఏ ఆధ్వర్యంలో గత పది ఏండ్లుగా వందలాది రాష్ట్ర స్థాయి క్రికెట్ క్రీడా పోటీలు నిర్వహించి లక్షలాది మంది యువతలో మంచి ఫాలోయింగ్ సంపాదించు కోగా, ప్రస్తుతం గ్రాడ్యుయేట్ యువత, ఉద్యోగ, ఉపాధ్యాయుల మద్దతు కోసం తీవ్ర ప్రయత్నం చేస్తున్నారు. అంతేకాకుండా గ్రాడ్యుయేట్ ఓటర్ నమోదులో క్రియాశీలకంగా వ్యవహరించడంతోపాటు ప్రచార కార్యక్రమాన్ని సైతం చేపట్టారు. కాగా బిఆర్ఎస్ ఇమేజ్ రోజురోజుకు దిగజారుతు%శీ%డదం, కాంగ్రెస్ ప్రభుత్వ పాలనపై వ్యతిరేకత వ్యక్తం అవుతుండడం తనకు పూర్తిగా కలసి వస్తుందని గురువారెడ్డి భావిస్తూ చాప నీరులా తన ప్రచార కార్యక్రమాన్ని ముమ్మరం చేశారు. ఆయన ప్రయత్నం ఏ మేరకు ఫలిస్తుందో వేచి చూద్దాం.

## తరచు ప్రమాదాలతో రక్తమోడుతున్న వెల్లుల్ల రహదారి



మెట్టుపల్లి, 26,అక్టోబర్, ( తెలంగాణ పత్రిక ). ప్రమాదాల నియంత్రణ కోసం ఏర్పాటు చేయాల్సిన స్పీడ్ బ్రేకర్స్ లేక ప్రమాదాలతో తరచూ వెల్లుల రహదారి రక్త మోడుతోందని మాజీ ఎమ్మెల్యే కొమిరెడ్డి జ్యోతక్క ధ్వజమెత్తారు. ఆమె శనివారం హైదరాబాదు నుండి చరవాణి ద్వారా మెట్పల్లిలోని స్థానిక విలేకరులతో మాట్లాడారు. శుక్రవారం వెల్లుల్ల ఎల్లమ్మ సమీపంలో జరిగిన ద్విచక్ర వాహనాల ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులు మృతి చెందిన దానిపై ఆమె ఆవేదన వ్యక్తం చేస్తూ జరిగిన సంఘటనపై విచారణ వ్యక్తం చేశారు. రహదారిపై ప్రమాదాల నివారణ కోసం ప్రభుత్వం పటిష్టమైన చర్యలు చేపట్టినప్పటికీ అధికారుల నిర్లక్ష్యం ప్రమాదానికి కారణమవుతుందని అన్నారు. రహదారుల పై ప్రమాదాలను అరికట్టడానికి తీసుకోవాల్సిన చర్యలపై సంబంధిత ఆర్ అండ్ బి అధికారులతో మాట్లాడినట్లు తెలిపారు. రాష్ట్రంలోని ప్రసిద్ధిగాంచిన ప్రముఖ వెల్లుల్ల ఎల్లమ్మ దేవాలయాన్ని రాష్ట్రంలోని నలుమూలల నుండి ప్రతివారం వేలాదిగా భక్తులు దర్శిస్తుంటారని, దీంతోపాటు మెట్పల్లి, ఆత్మకూర్ రహదారిపై నిత్యం వందల కొద్ది వాహనాలు నడవడమే గాక వెల్లుల మార్గం గుండా భీమ్గల్ వరకు ఎంతో మంది ప్రయాణిస్తుంటారని తెలిపారు. నిత్యం రద్దీగా ఉండే ఇలాంటి రహదారిపై గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం అనువైన చోట స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయకుండా గాలికి వదిలేయడంతో ప్రజలు మృత్యువాత పడుతున్నారని ధ్వజమెత్తారు. గత ప్రభుత్వ హయాంలో వెల్లుల్ల రోడ్డును రిపేర్ల పేరిట నాసిరకమైన పనులు చేపట్టి కాంట్రాక్టర్లు డబ్బులు దండుకున్నారని ఫలితంగా ప్రయాణించడానికి వీలు లేని వెల్లుల రోడ్డుపై ప్రయాణాలు చేస్తూ ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, దీనికి ప్రస్తుత స్థానిక ఎమ్మెల్యే సంజయ్ కుమార్ బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. నిత్యం రాకపోకలతో రద్దీగా ఉండే వెల్లుల ఎల్లమ్మ సమీపంలో ప్రమాదాల నివారణకు అనువైన చోట స్పీడ్ బ్రేకర్లు ప్రమాద సూచిక బోర్డులు ఏర్పాటు చేసి అధికారులు ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టాలని అలాగే స్థానిక ఎమ్మెల్యే ఉత్సవ విగ్రహం లా మారకుండా ప్రమాదాలకు కారణమవుతున్న వెల్లుల్ల ఎస్ ఆర్ ఎస్ పి ప్రధాన వంతెన పై సైడ్ వాల్స్ నిర్మించాలని వంతెన కు సమీపంలో రాత్రిపూట వెలగకుండా ఉన్న హైమాస్ లైట్ ను పునరుద్ధరించాలని కోరారు.

## సి ఎం,మంత్రులు,ఎమ్మెల్యే చిత్ర పటాలకు పాలాభిషేకం



చొప్పదండి, తెలంగాణ పత్రిక, అక్టోబర్ 26 కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం లో చేనేతలకు చేయూత కింద నేతన్న సబ్సిడీ పథకం లో భాగంగా తొలి విడతలో రూపాయులు 37.49 కోట్లు విడుదల మరియు నూలు రంగు రసాయనాలు కొనుగోలులో 40% రాయితీ ఇచ్చి మొత్తం రూపాయిలు 45 కోట్లు ఇచ్చిన సందర్భంగా కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు నిజానాపురం చందు ఆద్వర్యంలో చేనేత సహకార సంఘం పవర్ లూమ్ సంఘం,చేనేత కార్మిక సంఘం నాయకులు, కాంగ్రెస్ కార్యకర్తలు తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి,జౌళి శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు,బీసీ సంక్షేమ శాఖ మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్, చొప్పదండి శాసన సభ్యులు డాక్టర్ మేడిపల్లి సత్యం చిత్రపటాలకు పాలాభిషేకం చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో చేనేత సంఘం పవర్ లూమ్ సంఘం,పద్మశాలి సంఘం నాయకులు అనుమాండ్ల నర్సయ్య, ఎన్నం మునిందర్,ఎలిగేటి తిరుపతి వొళ్లల కృష్ణహరి,సిరిపురం ప్రభాకర్, పెంటి భూమయ్య,రాజేశం,లచ్చన్న, కళ్యాణపు శ్రీనివాస్,మల్లమ్మ ,సత్తమ్మ కాంగ్రెస్ నాయకులు మున్సిపల్ ఛైర్మెన్ గుర్రం నీరజ భూంరెడ్డి, మార్కెట్ ఛైర్మెన్ కొత్తూరి మహేష్,జిల్లా అధికార ప్రతినిధి పెరుమండ్ల గంగయ్య,మాజీ పట్టణ అధ్యక్షులు ముద్దం తిరుపతి గౌడ్, మార్కెట్ వైస్ చైర్మన్ మునిగాల రాజేందర్,మచ్చ రమేష్ ,గుర్రం రమేష్, కడారిశంకర్, మునిగాల సుధాకర్, తొడేటి డేవిడ్, చిలుముల స్వప్న,గుంటి స్వరూప,సునీత, పెద్ది రాజేందర్, అనుమాండ్ల సత్యం,జహంగీర్,పాలేరు ప్రసాద్ పాల్గొన్నారు.

## సిపిఎం 3వ జిల్లా మహాసభల లోగో ఆవిష్కరణ



తెలంగాణ పత్రిక అక్టోబర్ 26 వీపనగండ్ల మండలం సిపిఎం జిల్లా సమావేశం. సిఐటియు జిల్లా కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం మూడవ జిల్లా మహాసభలు వీపనగండ్ల మండల కేంద్రంలో నవంబర్ 10, 11 తేదిలలో నిర్వహిస్తున్న సందర్భంగా లోగో ఆవిష్కరణ, ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండీ జబ్బార్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పుట్ట ఆంజనేయులు, బాల్ రెడ్డి, జి ఎస్ గోపి, మేకల ఆంజనేయులు, జిల్లా నాయకులు ఎం.రాజు, ఎస్.రాజు, ఆర్ఎన్.రమేష్, అజయ్, సాయిలీల పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి పై విరుచుకుపడ్డ ఒడితల ప్రణవ్...

- నువ్వు మగాడివి ఐతే..ఎమ్మెల్యే పదవికి రాజీనామా చెయ్
- ముఖ్యమంత్రి,మంత్రులపై కౌశిక్ వ్యాఖ్యలు అర్ధరహితం
- ఆరోపణలు తప్ప అభివృద్ధిపై ద్యాస లేదు
- ఎం.ఎల్.సీ గా ఉన్న సమయంలో ప్రజలకు నీవు చేసింది శూన్యం
- దళితులకు అన్యాయం చేసింది నీవు కాదా?
- మొగోడివైతే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి మళ్ళీ హుజురాబాద్ లో గెలువ్వూ



హుజురాబాద్ అక్టోబర్ 26 (తెలంగాణ పత్రిక) హుజురాబాద్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి వ్యవహారతీరుపై హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంఛార్జి వొడితల ప్రణవ్ తీవ్ర ఆగ్రహన్ని వ్యక్తం చేశారు.కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి,మంత్రుల మీద అసత్యపు ఆరోపణలు చేస్తున్నారని,పార్టీ మారిన ఎమ్మెల్యేల పట్ల మాట్లాడే కౌశిక్ రెడ్డి నిజంగా మొగోడు అయితే హుజురాబాద్ నియోజకవర్గంలో తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి మళ్లీ గెలిచి చూపించాలని అన్నారు.గత పదేళ్లలో బిఆర్ఎస్ ప్రభుత్వం అనేక స్కాంలు చేస్తే,10 నెలల్లో కాంగ్రెస్ ప్రభుత్వం అనేక స్కీములు ప్రవేశపెట్టామని అన్నారు. పదేపదే ప్రెస్ మీట్ పెట్టి కాంగ్రెస్ నాయకులపై మాట్లాడితే పెద్ద లీడర్ అవుతానని అనుకోవడం కౌశిక్ రెడ్డి భ్రమ అని కెసిఆర్,కేటీఆర్ మెప్పు పొందడానికి ఇలా మాట్లాడుతున్నాడని ఎద్దేవా చేశారు.గతంలో తాను చెప్పినట్టుగా కౌశిక్ రెడ్డి ఒక బ్లాక్మెయిల్ స్టార్ అని సూసైడ్ పేరు చెప్పి హుజురాబాద్ లో గెలిచాడని అన్నారు.హుజురాబాద్ మార్కెట్ విషయంలో ఇక్కడి ప్రజలకు తీవ్ర అన్యాయాన్ని చేశాడని,దళితుల పట్ల వివక్ష చూపెట్టాడని కేవలం ఓట్ల కోసం మాత్రమే వారిని వాడుకున్నాడని,ఎమ్మెల్సీ గా ఉన్న సమయంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పదవులు ఇవ్వకుండా,పూర్తి స్థాయిలో దళిత బంధు ఇవ్వకుండా అన్యాయం చేశాడని అన్నాడు.ఎమ్మెల్సీగా,ప్రభుత్వ విప్ గా రెండు సంవత్సరాలు ఉండి ఇక్కడ ప్రజలకు అభివృద్ధి కూడా చేయలేదని ఎమ్మెల్సీగా ఉన్న సమయంలో తాను హుజురాబాద్ ప్రజలకు ఏం చేశాడో చెప్పాలని అన్నాడు.అధికారంలోకి వచ్చిన పది నెలలలోపే తాము 10 కోట్ల నిధులను అభివృద్ధి చేసి చూపెట్టమని హుజురాబాద్,జమ్మికుంట ప్రభుత్వ ఆసుపత్రులకు 30 లక్షలు కేటాయించామని అలాగే ఏల్లుగా ఎదురుచూస్తున్నటువంటి హుజురాబాద్ గ్రౌండ్ ట్రాకర్,ధమ్మక్కపేట గ్రామస్తుల నీటి సమస్యను పరిష్కారం చేస్తున్నామని త్వరలోనే వాటన్నిటికీ సంబంధించిన ప్రొసీడింగ్స్ ఇస్తామని అన్నారు.నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇవ్వకుండా అడ్డుకొని వారి ఉసురుపోసుకున్న పార్టీ బిఆర్ఎస్ అని నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించిన ప్రభుత్వం కాంగ్రెస్ అని అన్నారు.ప్రభుత్వానికి,ప్రజలకు తాను వారధిగా ఉంటూ ప్రజాసమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు.ఆరు గ్యారెంటీలు అమలు చేశామని,పదేళ్లు అధికారంలో ఉండి రైతులకు రుణమాఫీ చేయలేదని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన 8 నెలల్లోనే రుణమాఫీ చేసిందని సాంకేతిక కారణాల వలన ఆగిన వారికి త్వరలోనే చేస్తామని అన్నారు.

# ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారికి రక్తదానం చేసి వారిపాలిట దేవుళ్ళుగా మారండి

- పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో “మెగా రక్త దాన శిబిరం”
- ముఖ్య అతిధులుగా హాజరైన జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా,జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్.
- రక్తదానం చేసి మిగితా వారికి ఆదర్శంగా నిలిచిన జిల్లా ఎస్పీ.



సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, తెలంగాణ పత్రిక అక్టోబర్ 26:రాజన్న సిరిసిల్ల జిల్లా సిరిసిల్ల పట్టణంలోని పోలీస్ అమరవీరుల సంస్కరణ వారోత్సవాల్లో భాగంగా( ఫ్లాగ్ డే) శనివారం రోజున సిరిసిల్ల పట్టణ పరిధిలోని పద్మనాయక ఫంక్షన్ హాల్ లో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సిరిసిల్ల,కరీంనగర్, మంచిర్యాల,వరంగల్ రెడ్ క్రాస్ సొసైటి వారి సహకారంతో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరానికి ముఖ్య అతిధిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించిన జిల్లా కలెక్టర్, ఎస్పీ.రక్తదాన శిబిరానికి విశేష స్పందన సుమారుగా 650 మంది పోలీస్ అధికారులు, సిబ్బంది, యువత పాల్గొని రక్తదానం చేయగా,రక్తదానం చెసిన వారికి ప్రశంస పత్రలను అందించి అభినందించిన జిల్లా కలెక్టర్, ఎస్పీ.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆమరవీరులు సమాజం కోసం, దేశం కోసం, రేపటి తరాల మంచి భవిష్యత్తు కోసం ప్రాణత్యాగాలు చేశారని వారి త్యాగాలను వెలకట్టలేమన్నారు. అమరుల త్యాగ ఫలంగానే ఈరోజు ప్రజలందరూ శాంతియుతంగా, ప్రశాంతంగా ఉన్నారన్నారు.రక్త దానం చేయడం అనేది ఒక సామాజిక సేవా కార్యక్రమం అని, క్లిష్ట పరిస్థితులల్లో ,ఉన్నప్పుడూ ఆపదలో ఉన్న ప్రాణాలు రక్షించడానికి ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ప్రతి ఒక్కరూ ఇటువంటి సామాజిక సేవలలో పాల్గొని తోటి వారి ప్రాణాలను కాపాడటములో తమవంతు సహాయము గా రక్త దానం చేయాలన్నారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ అమరవీరుల సంస్కరణ వారోత్సవాల్లో భాగంగా ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిబిరానికి పెద్ద సంఖ్యలో యువకులు ముందుకు వచ్చి ఉత్సాహంగా పాల్గొనడం అభినందించ దగ్గ విషయం అని ,విధి నిర్వహణనే లక్ష్యంగా ప్రాణత్యాగం చేసి అమరులైన పోలీసులను ఈ సమాజం ఎప్పటికీ మరువదని, వారి జ్ఞాపకార్థం ప్రతి సంవత్సరం పోలీస్ ఫ్లాగ్ డే నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.ప్రజల ధన మాన ప్రాణాలను కాపాడుతూ సంఘవిద్రోహ శక్తుల చేతుల్లో బలైన అమర పోలీసులు వీరులను స్మరించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు.రెగ్యులర్ పోలీసింగ్ తో పాటు ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారిని ఆదుకునేందుకు,రాష్ట్రంలో ఉన్న ఎంతోమంది తలసేమియా, సికిల్ సెల్ అనీమియా,డెంగ్యూ వ్యాధిగ్రస్తులకు రక్తం చాలా అవసరం వారికి సహాయం కోసం అమరవిరుల స్మరకర్ధం ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో సుమారు 600 మంది పోలీస్ అధికారులు, సిబ్బంది,జిల్లాలోని యువకులు పాల్గొని విజయవంతం చేయడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో వేములవాడ ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి, అదనపు ఎస్పీ చంద్రయ్య, డిఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి, సి.ఐ లు, ఆర్.ఐ లు,ఎస్.ఐ లు సిబ్బంది పాల్గొన్నారు.

# అభివృద్ధికి శాఖల వారీగా మౌలిక వసతుల కల్పన పై ప్రతిపాదనలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్





మెదక్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 26: తెలంగాణ పత్రిక శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మెదక్ నియోజకవర్గ అభివృద్ధిపరిచేందుకు ఆయా శాఖల వారీగా ప్రతిపాదనలు తయారు చేయడంపై ఇరిగేషన్, ఆర్ అండ్ బి, దేవాదాయ, వైద్య, మున్సిపాలిటీ, టూరిజం అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ. మెదక్ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ప్రధమ స్థానంలో నిలపాలని మెదక్ జిల్లా శాసనసభ్యులు అహర్నిశలు కృషి చేస్తున్నారని జిల్లా అభివృద్ధిపై శాఖల వారీగా ప్రతిపాదనలు తయారుచేసి అందించిన పక్షంలో రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు దృష్టికి తీసుకుని వెళ్లి నియోజకవర్గ అభివృద్ధికి చర్యలు తీసుకుంటామని సూచించారని చెప్పారు. ఈ సందర్భంగా అధికారులతో సమావేశమై నియోజకవర్గ అభివృద్ధిపై ప్రతిపాదన సిద్ధం చేసే దిశగా చర్చిస్తున్నట్లు చెప్పారు. మెదక్ ఎంట్రన్స్ లో వెల్కమ్ బోర్డు సరికొత్త ఆలోచనలతో మెదక్ అంటే మెతుకు సీమ బియ్యం గింజ బ్యాక్ గ్రౌండ్ వచ్చే విధంగా చూపరులను ఆకట్టుకునే విధంగా తయారు చేయించాలన్నారు, యానిమల్ బర్త్ కంట్రోల్ సెంటర్స్ ఏర్పాటు చేయడంతో పాటు ఈ సెంటర్లో కుక్కల,కోతులజంతు జనన నియంత్రణ చర్యలు చేపట్టడం, వైద్య కళాశాల ప్రాంగణంలో హాస్పటల్, స్టాఫ్ క్వార్టర్స్ సిబ్బంది వసతి గృహాలు, ఎస్టిమేట్స్ సిద్ధం చేయడం, టూరిజం అభివృద్ధిఏడుపాయల వనదుర్గ దేవాలయానికి సంబంధించి రోడ్డు వైడింగ్ హొటల్ కం టూరిజం గెస్ట్ హౌస్, మెయిన్ రోడ్ నుంచి ఏడుపాయల టెంపుల్ వరకు సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు, పార్కింగ్ స్థలాలు,మెదక్ చర్చి, సంబంధించి వచ్చే డిసెంబర్ నాటికి చర్చి వంద సంవత్సరాలు పూర్తి చేసుకుని సెలబ్రేషన్స్ నిర్వహించడం జరుగుతుందని చర్చి పరిసర ప్రాంతాలలో ప్రభుత్వ పరంగా మెదక్ చర్చి ప్రాంగణం లో సభ్యులతో సమన్వయంతో అభివృద్ధికి ఎస్టిమేట్స్ తయారు చేయాలన్నారు. మెదక్ బస్టాండ్ మోడ్రనైజేషన్, సరికొత్త ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్, మున్సిపాలిటీ పరిధిలో చిల్డ్రన్స్ పార్క్, ఇరిగేషన్ చెరువులు మినీ ట్యాంక్ బండ్స్, మెదక్ పోర్ట్ అభివృద్ధి, పంచాయతీరాజ్ ఆర్ అండ్ బి బ్రిడ్జెస్, యువజన క్రీడల నిర్వహణ శాఖ ఆధ్వర్యంలో స్విమ్మింగ్ పూల్ ఏర్పాటు చేసే దిశగా నివేదిక తయారు చేయాలన్నారు. మౌలిక సదుపాయాలు కల్పనతో జిల్లా అభివృద్ధి ఇతర జిల్లాలతో పోటీ తత్వంలో ఆదర్శంగా తీర్చిదిద్దాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు జడ్పీ సీఈఓ ఎల్లయ్య, డిఆర్డిఓ శ్రీనివాసరావు, ఆర్ అండ్ బి పంచాయతీరాజ్, ఇరిగేషన్ ,దేవాదాయ వైద్య, తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## రైతును రాజును చేస్తామని మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం



తెలంగాణ పత్రిక అక్టోబర్ 26 పెబ్బేరు టౌన్ రైతుల సమస్య పై నిరసన తెలిపేందుకు బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు దిలీప్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర సాదకలు రైతు పక్షపాతి అయినా కేసీఆర్ ప్రభుత్వం హయాంలో వ్యవసాయ పండుగల ఉండిదని రైతు రాజులగా కొనసాగేవారు అని గుర్తు చేశారు. కానీ రైతు సంక్షేమాని తుంగలో తొక్కిన కాంగ్రెస్ సర్కార్ అని విమర్శించారు. ఈ కార్యక్రమంలో పెబ్బేరు మున్సిపల్ చైర్ పర్సన్ కరుణశ్రీ సాయినాథ్, మున్సిపల్ వైస్ ఛైర్మన్ కర్రెస్వామి, మాజీ ఎంపీటీసీలు ఐజిక్, సురేష్ బాబు, రాజశేఖర్, విశ్వరూపం, మజీద్, అఖిల్ చారీ, నరేష్, సంతోష కుమార్, డి శ్రీనివాసులు, శేఖర్ చారీ తదితరులు పాల్గొన్నారు.

# పొగాకు వాడకం నివారణపై సాంస్కృతిక సారదుల కళా ప్రదర్శన

కోనరావుపేట, తెలంగాణ పత్రిక అక్టోబర్ 26: రాజన్న సిసిల్ల జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో కొనరావుపేట మండలం మర్తనపేట గ్రామంలో తెలంగాణ సాంస్కృతిక సారథి పొత్తూరి రాజు కళా బృందం కళా ప్రదర్శన ఇచ్చారు.డ్రగ్స్,తంబాకు మత్తు పదార్థాలకు యువత బానిస కావద్దని,పొగాకు వాడకం వల్ల జీవితాలు పాడు అవుతాయని ,అదేవిధంగా తెలంగాణ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఆరు గ్యారంటీ ల ను అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని పాట,మాట ద్వారా చక్కని కళా ప్రదర్శన ఇచ్చారు. అదేవిధంగా గ్రామంలో ఉన్నటువంటి ప్రతి ఒక్కరు కూడా గ్రామపంచాయతీ సిబ్బందికి తడి పొడి చెత్తను వేరువేరు చేసి గ్రామపంచా సిబ్బందికి అందించాలని అదేవిధంగా పరిసరాల పరిశుభ్రత సీజనల్ వ్యాధులపై చక్కని పాటలు పాడి ప్రజలను చైతన్య పరిచారు. అదేవిధంగా సీజనల్ వ్యాధులు పట్ల ప్రతి ఒక్కరు తగు జాగ్రత్తగా ఉండాలని , తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. స్వచ్ఛదనం పచ్చదనంపై గ్రామ



ప్రజలకు పాటల ద్వారా అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో సాంస్కృతిక సారధి వేములవాడ టీం లీడర్ పొత్తూరి రాజు. కళాకారులు గడ్డం దేవయ్య పూదూరు సంజీవ్ అంతర్పుల ఝాన్సీ లావణ్య కిన్నర శ్రీలత అనుముల శిరీష , గ్రామ ప్రజలు అధికారులు పాల్గొన్నారు.

# గూడూరు బ్లాక్ కాంగ్రెస్ పార్టీ వైస్ ప్రెసిడెంట్ గా పెసరి శివ

పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం :- అక్టోబర్ 26. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):- గూడూరు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కత్తి స్వామి ప్రత్యేక సమావేశము ఏర్పాటు చేసి, గూడూరు మండల కేంద్రానికి చెందిన పెసరి శివను గూడూరు బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులుగా నియమిస్తూ నియామక పత్రాన్ని అందజేశారు. ఇట్టి కార్యక్రమానికి జిల్లా కాంగ్రెస్, బ్లాక్ కాంగ్రెస్, మండల కాంగ్రెస్ నాయకులు హాజరయ్యారు.అనంతరం పెసరి శివ మాట్లాడుతూ.. నా మీద నమ్మకంతో ఈ పదవికి ఎంపిక చేసినందుకు, సహకరించిన జిల్లా పార్టీ అధ్యక్షులు జెన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారులు వేం నరేందర్ రెడ్డి, మహబూబాబాద్ పార్లమెంటు సభ్యులు పోరిక బలరాం నాయక్, మహబూబాబాద్ శాసన సభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్, జిల్లా నాయకులు ఏపూరి రవీందర్ రెడ్డి, సొసైటీ చైర్మన్ చల్లా లింగా రెడ్డి, మాధవపెద్ది అమరేందర్ రెడ్డి, యాకుబ్ పాషా, వేం శ్రీనివాస్ రెడ్డి, గూడూరు మాజీ ఎంపీపీ. నూనావత్ రమేష్ నాయక్, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నూనావత్ రాధ, గూడూరు, కేసముద్రం, ఇనుగూర్తి బ్లాక్ కాంగ్రెస్, మండల నాయకులు కన్నెబోయిన వెంకన్న, కోరే కుమార స్వామి, కుందే కిషన్, గోపగాని యాదగిరి, హెచ్చు. శివకృష్ణ, మండల మల్లేష్, నూనావత్ విజయ్, మండల సీనియర్ నాయకులకు, సహకరించిన పార్టీ పెద్దలకు పత్రికపరంగా





పేరుపేరునా కృతజ్ఞతలు తెలియచేస్తూ, నాపై ఉంచిన ఈ బాధ్యతను తూ.చా. తప్పకుండా నిర్వహిస్తూ, పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు.

# ఎంపీడీవో కార్యాలయంలో ఖాళీ కుర్చీలు దర్శనమిస్తున్నాయి



తెలంగాణ పత్రిక (అక్టోబర్ 26) సంగారెడ్డి వట్టి పల్లీ:-మండల కేంద్రంలోని వట్టిపల్లి ఎంపీడీవో కార్యాలయంలో ఖాళీ కుర్చీలు దర్శనమీయడం ఘమనార్హం ఎప్పుడూ రద్దీగా ఉండే ఎంపీడీవో కార్యాలయం లో ఇలా ఖాళీ కుర్చీలు దర్శనం ఇవ్వడంతో మండలంలోని ప్రజలు ఇబ్బందులు గురవుతున్నారు పలు మారుమూల గ్రామాల నుండి ప్రజలు మండలానికి వస్తారు ఆ సమయానికి సిబ్బంది లేకపోవడంతో ఎంపీడీవో కార్యాలయానికి వచ్చిన ప్రజలు వెను దిరుగుతున్నారు సమస్యలతో కార్యాలయానికి వస్తే పని అవుతుందో లేదో కార్యాలయంలో సిబ్బంది ఉంటారో లేదో



అని ప్రజలు ఖాళీ కుర్చీలను చూసి మండిపడుతున్నారు ఇప్పటికైనా దీనికి సంబంధించిన అధికారులు ఎవరైతే ఉన్నారో తక్షణమే వారి పై చర్య తీసుకోవాలని వారికి కేటాయించిన పోస్టులలో తప్పకుండా సిబ్బంది ఉండే విధంగా చూసుకోవాలని మండల కేంద్రంలోని ప్రజలు కోరుకుంటున్నారు

# హెచ్ఐవి, ఎయిడ్స్ నివారణపై అవగాహన సదస్సు

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, తెలంగాణ పత్రిక అక్టోబర్ 26: రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఇన్ఫోసెమ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ప్రజలకు హెచ్ఐవి/ఎయిడ్స్ పై అవగాహనా కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ డైరెక్టర్ మహేష్ మాట్లాడుతూ హెచ్ఐవి ఒకరినుండి ఒకరికి నాలుగు విదాలుగా వ్యాపిస్తుందని, సరియైన అవగాహన లేని అసురక్షిత లైంగిక సంబంధాలు, అసురక్షిత సూదులు సిరంజీలు వాడడం, కలుషిత రక్త మార్పిడి మరియు హెచ్ఐవి సోకినా తల్లి నుండి బిడ్డకు వ్యాప్తి చెందుతుందని అన్నారు. హెచ్ఐవి సోకినా వారు ఏ ఆర్ టి మందులు వాడటం ద్వారా మాములు జీవితం గడపవచ్చని, అలాగే హెచ్ఐవి సోకినా తల్లి సరియైన జాగ్రత్తలు తీసుకుంటే పుట్టబోయే బిడ్డకు హెచ్ఐవి రాకుండా ఉంటుందని అన్నారు. తెలంగాణ స్టేట్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ సహకారంతో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో దినేష్, నరేష్, అంజయ్య, మరియు సభ్యులు పాల్గొన్నారు.

# పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవం సందర్భంగా రక్తదానం

**- రక్తదానం చేసిన ఉపాధ్యాయుడు**

ఎల్లారెడ్డిపేట, తెలంగాణ పత్రిక అక్టోబర్ 26:రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం బొప్పాపూర్ గ్రామానికి చెందిన ఉపాధ్యాయుడు ముత్యాల శ్రీనివాస్ రెడ్డి తో పాటు గొల్లపల్లి గ్రామానికి చెందిన అందే రాజు రక్తదానం చేశారు. పోలీసుల అమరవీరుల సంస్మరణ దినోత్సవాలను పురస్కరించుకొని సిరిసిల్ల జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయగా ముత్యాల శ్రీనివాస్ రెడ్డి ఇప్పటివరకు స్వచ్ఛందంగా ఎన్నోసార్లురక్తదానం చేసి ప్రజల పోలీసుల మన్ననలు పొందారు. గ్రామ ప్రజలు అభినందించారు.



# నిజామాబాద్ వీక్లీ మార్కెట్ లో గుర్తు తెలియని మహిళ మృతి

నిజామాబాద్ జిల్లా ( తెలంగాణ పత్రిక) అక్టోబర్ 26 నిజామాబాద్ నగరంలోని వీక్లీమార్కెట్ ( అంగడిబజార్ ) కల్లు బట్టి వద్ద ఒక మహిళ మృతి చెందింది.ఈ సంఘటన శనివారం మధ్యహ్నాంజరిగింది.సుమారు 35-40 సంవత్సరాలవయసు గల మహిళ వీక్లీ మార్కెట్, కల్లు భట్టిదగ్గర పడిపోయి చనిపోయిందని, ఎవరైనా గుర్తు పట్టిన చో నిజామాబాద్ ఒకటవ టౌన్ పోలిస్స్టేషన్ లో గాని, సెల్ నంబర్ 8712659837 కుసమాచారం అందించాలని ఎస్ హెచ్ఐ రఘుపతి తెలిపారు. మహిళ మృతదేహంను జిల్లా జనరల్ ఆసుపత్రి మార్చూరి కి తరలించినట్టు తెలిపారు.



# జిల్లా కేంద్రంలో 8వ రోజు కొనసాగుతున్న మాజీ సర్పంచ్ల రిలే నిరాహార దీక్షలు..



**- ఈనెల 28 వరకు ప్రభుత్వం స్పందించకుంటే, రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళనలు**

**- రిలే నిరాహార దీక్షలో మాజీ సర్పంచ్ల వ్యాఖ్యలు..**

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, తెలంగాణ పత్రిక అక్టోబర్ 26:రాజన్న సిరిసిల్ల జిల్లా సిరిసిల్ల పట్టణంలోని జిల్లా తాజా మాజీ సర్పంచ్ల జేఏసీ ఆధ్వర్యంలో సర్పంచులకు రావాల్సిన పెండింగ్ బిల్లులు తక్షణమే విడుదల చేయాలని రిలే నిరాహారదీక్షలు 8వ రోజుకు చేరిన నిరాహార దీక్ష, జిల్లా కార్యవర్గ కమిటీ ఇల్లంతకుంట, ముస్తాబాద్, తంగళ్ళపల్లి మండల సర్పంచులందరూ రిలే నిరాహారదీక్షలో పాల్గొన్నారు..సర్పంచుల యొక్క ఉద్యమాన్ని 8వ రోజు జరిగే రిలే నిరాహార దీక్షగా మాత్రమే చూడద్దని, మేము గత 8 నెలల నుంచి రాష్ట్ర ప్రభుత్వాన్ని సర్పంచులకు రావాల్సిన పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని శాంతియుతంగా అడుగుతూనే ఉన్నామని అయినా సర్పంచ్ల పట్ల రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందని, అందుకే రిలే నిరాహార దీక్షలు చేపడుతున్నామని ఈనెల 28వ తారీకు వరకు మాకు గనుక స్పందన రాకపోతే తర్వాత జిల్లా. జేఏసీ భవిష్యత్ కార్యచరణ నిర్ణయించి చేసే ఏ కార్యక్రమానికైనా రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలని మాట్లాడారు.రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో చేసే ఉద్యమం కి 28న రాష్ట్ర ప్రభుత్వం గనుక స్పందించకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని జిల్లాల సర్పంచులు కూడా పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామని వివిధ జిల్లా సర్పంచులు మాకు మద్దతు తెలపడం జరుగుతుంది అన్నారు..మా దీక్షకు మద్దతుగా ముస్తాబాద్ మండల్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బొంపల్లి సురేందర్ రావు సామాజిక ఉద్యమకారులు పాల్గొని సర్పంచులు చేసే ఉద్యమానికి ఎల్లవేళలా మా మద్దతు ఉంటు%శీ%దని చెప్పడం జరిగింది. వీరికి తాజా మాజీ సర్పంచ్ల జేఏసీ కమిటీ రాజన్న సిరిసిల్ల జిల్లా పక్షాన కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు అక్కెనపల్లి కరుణాకర్, ప్రధాన కార్యదర్శి దుమ్మ అంజయ్య, ఉపాధ్యక్షులు గణప శివజ్యోతి,కార్యదర్శిలు,గున్నాల లక్ష్మణ్, సిరికొండ శ్రీనివాస్, దోమకొండ ఎల్లం , కోల నరసయ్య,తాడేపు ఎల్లం, గాండ్ల సుమతి, చల్ల నారాయణ తదితర జిల్లా సర్పంచులు పాల్గొన్నారు..

# నూతన ఎస్సై కి సన్మానించిన తుంగతుర్తి టిడబ్ల్యూజేఎఫ్ జర్నలిస్టులు

తుంగతుర్తి : అక్టోబర్ 26. ( తెలంగాణ పత్రికా )ప్రతినిధి : తుంగతుర్తి మండల కేంద్రంలో నూతన ఎస్ఐ గా ఇటీవల బాధ్యతలు చేపట్టిన రుద్ర క్రాంతి కుమార్ ఎస్సై గారికి టి డబ్ల్యూ జేఎఫ్ యూనియన్ జర్నలిస్టులందరు శనివారం రోజున శాలువా కప్పి సన్మానించారు. అనంతరం రుద్ర క్రాంతి కుమార్ ఎస్ఐ గారు మాట్లాడుతూ జర్నలిస్టులందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. జర్నలిస్టులు ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జమున, ఓరుగంటి సుభాష్, షేక్ జానీ, అక్కెనపల్లి రాములు, పోతురాజు వెంకన్న, అశోక్, బండి కిరణ్ కుమార్, శశిధర్ తదితరులు జర్నలిస్టులు పాల్గొన్నారు.



# చేగుంట లో సి సి ఎల్ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించిన తాసిల్దార్ సత్యనారాయణ

**- క్రికెట్ స్పాన్సర్ గా పరంజ్యోతి. కో స్పాన్సర్ గా ఉస్సాముద్దీన్**

అక్టోబర్ 26 ( తెలంగాణ పత్రిక) చేగుంట : చేగుంట మండలకేంద్రంలో సి సి ఎల్ 3 క్రికెట్ టోర్నమెంట్ ప్రారంబించిన చేగుంట ఎమ్మార్వో సత్యనారాయణ, సి సి ఎల్ క్రికెట్ కు స్పాన్సర్ గా అయిత పరంజ్యోతి.ఈ క్రికెట్ టోర్నమెంట్ కు నాలుగు మండలు చేగుంట చిన్నశంకరంపేట్, నర్సింగ్, దౌల్తాబాద్, మండలల నుండి క్రీడాకారులు పాల్గొన్నారు, మొత్తం 10టీం పాల్గొన్నారు సి సి ఎల్ క్రికెట్ టోర్నమెంట్ విన్నర్ టీం కి 40వెల రూపాయలు, రన్నర్ టీం 30వెల రూపాయలు అందిస్తారని నిర్వకులు తెలిపారు,





# నుడా పరిధిలో 4511 మందికి ఎల్ ఆర్ ఎస్ కు అవకాశం: కేశ వేణు

నిజామాబాద్ జిల్లా ( తెలంగాణ పత్రిక ) అక్టోబర్ 26 నిజామాబాద్ అర్బన్ డెవలప్ మెంట్ అథారిటీ పరిధిలో ఎల్ ఆర్ ఎస్ కోసం 2020 సంవత్సరంలో నిర్దేశిత ఫీజు చెల్లించిన ప్లాట్ల యజమానులకు ప్లాట్ల రెగ్యులరైజ్ కోసం ప్రభుత్వం అవకాశం కల్పించినట్లు నుడా చైర్మన్ కేశ వేణు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. మొత్తం 4511 మంది ప్లాట్ల యజమానులకు ఈ అవకాశం ఉందని, దీనిని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.



# మెట్ పల్లి మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

**- ఏఐటీయూసీ రాష్ట్ర నాయకులు**

మెట్టుపల్లి, 26,అక్టోబర్, ( తెలంగాణ పత్రిక )ఏఐటియుసి మున్సిపల్ కార్మిక రంగం రాష్ట్ర అధ్యక్షులు కే రవిచంద్రన్, కార్యదర్శి వి జైపాల్ రెడ్డి మెట్పల్లి మున్సిపల్ కార్మికులను కలిసి సమావేశమై చర్చించి సమస్యల పైన మున్సిపల్ కమిషనర్ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ కార్మికులకు గత ప్రభుత్వం పెంచిన 1000 రూపాయలు ఏడు నెలల బకాయిలు చెల్లించాలని ఇ ఎస్ ఐ తక్షణమే అమలు చేయాలని వారికి ఇవ్వాల్సిన పనిముట్లు పారాలు, చీపిరిలు, సబ్బులు, బూట్లు, బ్లౌజులు, వెంటనే ఇవ్వాలి అలాగే వీరికి జీతాలు 1 నుండి 5 తారీకు లోపు జీతాలు ఇవ్వాలి రెవెన్యూ కు సంబంధం లేకుండా కార్మికులందరికీ 01 0 హెడ్ ట్రెజరీ ద్వారా వేతనాలు ఇవ్వాలి సి ఎల్ పండగ సెలవులు డి ఎం ఏ సర్క్యులర్ ప్రకారం అమలు చేయాలి అలాగే క్యేటరింగ్ ల వారీగా ఉద్యోగులుగా గుర్తించాలి పై



సమస్యల మీద తక్షణమే పరిష్కరించాలని కోరారు ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం డి ఉస్మాన్, నాయకురాలు మధురమ్మ, మున్సిపల్ కార్మిక అధ్యక్షులు బి లక్ష్మణ్, ఎల్ శ్రీకాంత్, టి సుమన్, వాజిద్, ఇతర మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు.

# కోరేం గ్రామంలో వడ్ల కొనుగోలు కేంద్రం ప్రారంభోత్సవం

బోయినిపల్లి, తెలంగాణ పత్రిక అక్టోబర్ 26: రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలంలోని కోరేం గ్రామం లో ఐకేపీ వడ్ల కొనుగోలు కేంద్రాన్ని శనివారం కోరేం సింగిల్ విండో చైర్మెన్ తీపిరెడ్డి కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ వడ్ల కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వడ్లను తూకం వేసి తరలించడం జరుగుతుందన్నారు. రుణమాఫీ కానీ రైతులకు ఈ నెల చివరి వరకు రెండు లక్షల రూపాయలు రుణమాఫీ అవుతుందన్నారు సన్న వడ్లకు 500 రూపాయల బోనస్ ను ప్రభుత్వం చెల్లిస్తుందని రైతులు దీనిని వినియోగించుకోవాలన్నారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ రోమల అజయ్, సంబు ఈలేందర్,పులి హనుమండ్లు, మొగిలి



నర్సయ్య,డప్పు వెంకట్ రెడ్డి,బాపురెడ్డి, దండు రాయమల్లు, కల్లేపల్లి హనుమండ్లు, బత్తిని రాజేశం, పాల్గొన్నారు.

# మహా సిమెంట్ ఆధ్వర్యంలో మేస్త్రీలకు అవగాహన సదస్సు

మహా సిమెంట్ ఆధ్వర్యంలో మేస్త్రీలకు అవగాహన సదస్సు తెలంగాణ పత్రిక జుక్కల్ ప్రతినిధి: కామారెడ్డి జిల్లాపెద్ద కొడపగల్ మండల కేంద్రంలో శుక్రవారం జై భవాని ట్రేడర్స్ ఆధ్వర్యంలో మహా సిమెంట్ పై మేస్త్రీలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన భవనం కట్టడంలో మేస్త్రీలకు మెలకువలను తెలియజేశారు. సిమెంట్, ఇసుక, కంకర, నీళ్ల కలుపు మోతాదులను, గాలి తొలగించే విధానాన్ని వివరించారు. ఐఎస్ఐ మార్క్ ఉన్న సిమెంట్ బస్తాలని ఉపయోగించాలని, వాటర్ క్యూరింగ్ చేసే పద్ధతిని తెలిపారు. సరి పాలలో సిమెంట్, ఇసుక, కంకర, నీళు కలుపు మోతాదును వివరించారు. అదనంతరం మేస్త్రీలకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ రీజనల్ మేనేజర్ ప్రవీణ్ కుమార్ సేల్స్ మేనేజర్ సిసింద్రీ. టెక్నికల్



మేనేజర్ నవీన్ మేస్త్రీలు ఉన్నారు.

# పూల్లగూర నరసింహ్మ మృతదేహానికి నివాళులు అర్పించిన మాజీ ప్రజా ప్రతినిధులు

తెలంగాణ పత్రిక : పాలుగల్ మండలం ప్రతినిధి ఈరోజు పాన్ గల్ మండలం బహుదూర్ గూడెం గ్రామానికి చెందిన పూల్లగూర నరసింహ్మా అనారోగ్యం తో బాధపడుతూ ఈరోజు అర్ధరాత్రి మరణించారు. గ్రామ నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న పానుగల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, మధుసూదన్ రెడ్డి,మాజీ జడ్పీటీసీ కేతేపల్లి రవినరేందర్ గౌడ్, మృతదేహానికి పూల మాల వేసి నివాళులు అర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసి ఆర్థిక సాయం అందించారు, కార్యక్రమంలో విష్ణు, దర్గయ్య,తిరుపతయ్య నాయుడు,స్వామి,రాజయ్య,రాంబాబు, శివ,శివుడు,కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, జూపల్లి యువసేన నాయకులు తదితరులు పాల్గొన్నారు,అదేవిధంగా తెల్లారాలపల్లి లో సంగనమౌని శ్యాలమ్మ నిన్న మరణించడం జరిగింది, గ్రామ నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న పానుగల్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈ రోజు వారి నివాసనానికి వెళ్లి వారి కుటుంబాని పరామర్శించి ప్రగాఢ సంతాపం తెలియజేశారు,



# మహబూబ్ సుబ్హాని దర్గా ఉర్సు మహెూత్సవం కుల మతాలకు అతీతంగా అన్నదాన కార్యక్రమంలో

తెలంగాణ పత్రిక అక్టోబర్ 26 రాయికోడ్ మండల కేంద్రంలోని మహబూబ్ సుబ్హాని దర్గా ఉరుసు మహెూత్సవం శుక్రవారం వైభవంగా నిర్వహించారు. మత పెద్దలు గంధంతో ఊరేగింపుగా బయలుదేరి మహబూబ్ సుభాని దర్గా నిషాని వద్ద ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో దర్శించుకుని పూజించారు. గంధం తీసుకునేందుకు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. స్థానిక మాజీ సర్పంచ్ కేదార్నాథ్ పటేల్ మాజీ సర్పంచ్ నవీన్ ,వరం వైస్ చైర్మన్ తుకారాం మైనార్టీ కమిటీ సభ్యులు సదర్: మక్సుద్, నయాబ్ సదర్: ఫసియోద్దీన్, ఆరిఫ్, జావిద్, గరీబ్, అజీముద్దిన్, షాకీర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కుల మతాలకు అతీతంగా నేడు అన్నదాన కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని కమిటీ సభ్యులు కోరారు.



# బోధన్ లో ఒకే ట్రాక్ పై రెండు రైళ్లు తప్పిన పెను ప్రమాదం

**- రైల్వే అధికారుల రెప్ప పాటు తప్పిదం**
**- గంట వ్యవది లో ట్రాఫిక్ ఇబ్బందులు పడ్డ జనం**
**- హుట హుటిన రైల్వే అధికారుల అప్రమత్త తో తప్పిన ప్రమాదం**



బోధన్ నియోజకవర్గం ప్రతి నిధిఅక్టోబర్ 26 ( తెలంగాణ పత్రిక )బోధన్ పట్టణం లోని రైల్వే స్టేషన్ నందు ఆగి ఉన్న గూడ్స్ రైలు నిజామాబాద్ వెళ్ళడానికి ముందుకు కదిలింది. కొంత దూరం శక్కర్ నగర్ రైల్వే స్టేషన్ వరకు వెళ్లిన గూడ్స్ రైలు మళ్ళీ తిరిగి వెనుకకు తిరిగి వచ్చింది.గూడ్స్ రైలు వచ్చిన కొద్దీ పాటి సమయ వ్యవదిలోనే రాయలసీమ ఎక్స్ప్రెస్ వేగంగా దూసుకొని వచ్చింది. అది గమనించిన స్థానిక పట్టణ ప్రజలు అగ్రహం వ్యక్తం చేసారు. అధికారుల రెప్ప పాటు ఆలస్య అప్రమత్తత ఉంటే పెను ప్రమాదం జరిగేదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు. గంట వ్యవధిలో ప్రజలకు ట్రాఫిక్ సమస్యలు ఎదురయ్యాయి. సంవత్సరంలో ఒకానొకసారి ఇలా ప్రమాద తప్పిదం జరుగుతుందని రైల్వే అధికారులు తెలిపారు. ఈ బోధన్ రైల్వే గేట్ వల్ల రోడ్డు గుండా ప్రయాణించే ప్రయాణికులకు గంటల వ్యవధిలో ట్రాఫిక్ ఇబ్బందులు సమస్య గా మారింది.

# జాతీయ బీసీ యువజన వేములవాడ అర్బన్ మండల కమిటి నియామకం

వేములవాడ, తెలంగాణ పత్రిక అక్టోబర్ 26: రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ అర్బన్ మండల కమిటీని నియమిస్తూ సంఘం జిల్లా అధ్యక్షుడు దండు వినోద్ ఒక ప్రకటన విడుదల చేసారు. అధ్యక్షునిగా కోమీరే వెంకట సాయి, ఉపాధ్యక్షుడిగా మ్యాకల మనోహర్, ప్రధాన కార్యదర్శిగా కొలుగూరి జలన్, కార్యదర్శిగా పల్లెమీది శేఖర్, కోశాధికారిగా తిప్పరవేణి వినయ్, కార్యవర్గ సభ్యులుగా అగ్గే రంజిత్, ముద్దంగుల గణేష్ నియమించబడ్డాడు.



# ప్రమాద కరంలో అంగన్వాడి కేంద్రం





తెలంగాణ పత్రిక( అక్టోబర్ 26) సంగారెడ్డి వత్తిపల్లి:- మండల కేంద్రంలోని నిర్జప్ల గ్రామం లోని అంగన్వాడి కేంద్రం ప్రమాద దశలో ఉంది సుమారుగా 30 మంది పిల్లలతో ఈ అంగన్వాడి కేంద్రాన్ని నడిపిస్తున్నారు అంగన్వాడి టీచర్లు.మేఘమాల, బాలమణి అయలుగా. సుశీల , చంద్రమ్మ లు ఉన్నారు ఈ ఊరికి రెండు అంగన్వాడీ కేంద్రాలు ఉన్నవి పేరుకి మాత్రమే రెండు అంగన్వాడీ కేంద్రాలు ఒకే బిల్డింగ్‌లో రెండు అంగన్వాడి కేంద్రాల పిల్లలని పంపుతున్నారు ఉన్న ఒక్క కేంద్రమన్న సరిగ్గా ఉందా అంటే అది కూడా శిధిలావస్థకు చేరింది తలుపులు కిటికీలు కూడా లేకుండా కుట్టుపక్కల ముళ్ళ పోదళతో పాములు తెల్లు వచ్చే అవకాశం ఉందని ఇలా ప్రమాదకర ఉన్న అంగన్వాడి కేంద్రానికి పిల్లల్ని పంపించలంటే పిల్లల తల్లిదండ్రులు భయభ్రాంతులకు గురవుతున్నారు అంగన్వాడి కేంద్రానికి గర్భిణీ స్త్రీలు కూడా మధ్యాహ్నం భోజనానికి వస్తూ ఉంటారు ఇదిలా ఉంటే కనీసం తలుపులు లేకపోవడం కిటికీలు లేకపోవడం గమనించాల్సిన ఇప్పటికైనా సంబంధించిన అధికారులు నూతన భవనాన్ని నిర్మించాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు స్థలం మాత్రం కేటాయించారు భవనం ఇంకా నిర్మాణానికి నోచుకోకపోవడం ఈ విషయాన్ని పై అధికారులు దృష్టిలో పెట్టుకొని వెంటనే భవన నిర్మాణానికి కావలసిన టెండర్లకు గాని దానికి కావాల్సిన డబ్బులను శాంక్షన్ చేయడం లేనియెడల అంగన్వాడీ కేంద్రం అద్వాన స్థితిలో ఉంది అందులో చిన్నపిల్లలు పైకప్పు ముడిపడిన తప్పించుకుని స్థితిలో ఉండరు ఎందుకు అనగా వారందరూ ఐదు సంవత్సరాలు లోపు పిల్లలు కాబట్టి దయచేసి అధికారులు ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకొని స్పందించగలరు అని గ్రామస్తులు కోరుతున్నాను

# వారానికి ఒకసారి ఇంటిలోని మంచి నీటి వనరులను శుభ్రంగా కడుకోవాలి

తెలంగాణ పత్రిక: పానుగల్ మండలం ప్రతినిధి పాన్ గల్ మండల వైద్యాధికారి డాక్టర్ చంద్రశేఖర్ ఆదేశానుసారం కేతేపల్లి గ్రామంలో ఫ్రైడే డ్రైడే చేయిస్తూ ప్రజలకు కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ రామయ్య, ఆయుష్మాన్ ఆరోగ్యమందిర్ వైద్యాధికారి తార శశాంక్, హెల్త్ అసిస్టెంట్స్ రామచందర్, పంచాయతీ కార్యదర్శి పరుశురాం, పలు సూచనలు చేశారు. కీటక జనిత వ్యాధులైన మలేరియా, డెంగి, చికెన్ గునియా, వ్యాదులు రాకుండా ప్రతి ఒక్కరు వ్యక్తిగత పరిశు భ్రతపాటిస్తూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. వారానికి ఒకసారి ఇంటిలోని మంచినీటివనరులను నీటితొట్లను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకొని పాత నీటిని పారబోసి కొత్త నీటిని పట్టుకోవలన్నారు. దీనివలన దోమల లార్వా వృద్ధి చెందకుండా దోమల వ్యాప్తిని అరికట్టవచ్చు అన్నారు. ఈగల వలన అతిసారవ్యాది, టైఫాయిడ్ జ్వరం వచ్చే ప్రమాదం ఉంది, ప్రతి



ఒక్కరు వ్యక్తిగత పరిసరాల పరిశుభ్రత పాటిస్తే ఆరోగ్యంగా ఉంటారు. అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆశ కార్యకర్తలు చినమ్మ, సంధ్య, కవిత, పాల్గొన్నారు.

# సంగారెడ్డి జిల్లా పాఠశాలల్లో గ్రంధాలయాలు

జహీరాబాద్, అక్టోబర్ 26( తెలంగాణ పత్రిక ) మండలంలోని పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు రూం టు రీడ్ సంస్థ సహకారంతో 30 పాఠశాలలకు శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఇందులో జహీరాబాద్ పట్టణంలో గల ఎంఆర్ హేచ్ఎస్ పాఠశాలలో వారు వెల్లడించిన వివరాల ప్రకారం...ఒక్కో పాఠశాలకి 777 పుస్తకాలను అందజేస్తూ గ్రంధాలయాలు ఏర్పాటు చేసి ఇవ్వడం జరిగిందని తెలుపుతూ, ఈ గ్రంధాలయాలను అందరు సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు. ఈ శిక్షణలో భాగంగా జహీరాబాద్, మునిపల్లి, మొగుడంపల్లి, కోహీర్ మండలాల పాఠశాలలకు సంబంధించి 30 పాఠశాలల నుంచి ప్రధానోపాధ్యాయులకు శిక్షణ కార్యక్రమాన్ని ఇవ్వడం జరిగిందని తెలిపారు. దీనిలో భాగంగా 1వ తరగతి బోధనాభ్యాసం గురించి, లైబ్రరీ కార్యక్రమాలను గురించి ప్రధానోపాధ్యాయులకు శిక్షణను ఇవ్వడం జరిగిందని, 1వ తరగతికి



పాఠ్యప్రణాళికను గురించి బోధనా ప్రణాళికను గురించి టీచర్లకు శిక్షణ అందించడం జరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా మండల విద్యాధికారి బసవరాజు, జాఫర్ అలీ, అడాడమిక్ మానిటరింగ్ అఫెసర్ అనురాధ, పాల్గొన్నార

# పరిశ్రమల అనుమతులు సకాలంలో పూర్తి చేయాలి

**- జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ**
**- డీఏపీసీ- టీఎస్ ఐ పాస్, టీ ప్రైడ్ పై సమీక్ష సమావేశంలో కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ**

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, తెలంగాణ పత్రిక అక్టోబర్26:రాజన్న సిరిసిల్ల జిల్లా సిరిసిల్ల పట్టణంలోని పరిశ్రమల ఏర్పాటుకు అనుమతుల విషయంలో జాప్యం లేకుండా సకాలంలో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ అధికారులను ఆదేశించారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని మినీ కాన్ఫరెన్స్ హాలులో పరిశ్రమల, ఆయా శాఖల ఉన్నతాధికారులతో శనివారం డీఏపీసీ- టీఎస్ ఐ పాస్, టీ ప్రైడ్ పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జిల్లాలో పరిశ్రమల ఏర్పాటుకు ఇప్పటిదాకా ఎన్ని దరఖాస్తులు వచ్చాయి? అనుమతి కోసం ఎన్ని పెండింగ్ లో ఉన్నాయి?. ఏ ఏ కారణాలతో నిలిచిపోయాయో ఆయా శాఖల ఉన్నతాధికారులను అడిగి తెలుసుకున్నారు. డీఏపీసీ- టీఎస్ ఐ పాస్ కింద పీసీబీ -2, సెస్, ఫ్యాక్టరీస్, నీటి పారుదల శాఖ వద్ద ఒక్కో అప్లికేషన్ పెండింగ్ లో ఉన్నట్లు కలెక్టర్ దృష్టికి జీఎం ఇండస్ట్రీస్ గణేష్ రాం తీసుకెళ్లారు. టీ ప్రైడ్ కింద..టీ ప్రైడ్ కింద ఎస్సీ లకు 21, ఎస్టీలకు 19,



దివ్యాంగులకు ఒకటి, పావలా వడ్డీ కింద 2 యూనిట్స్ మంజూరయ్యాయని జీఎం ఇండస్ట్రీస్ గణేష్ రాం తెలిపారు. ఈ సమావేశంలో ఇండస్ట్రీస్ ఏడీ భారతి, డిస్ట్రిక్ట్ ఫైర్ ఆఫీసర్ శ్రీనివాస్ రెడ్డి, ఎల్డీఎం మల్లికార్జున్, జిల్లా ఇరిగేషన్ అధికారి అమరేందర్ రెడ్డి, సెస్ ఎండీ శ్రీనివాస్ రెడ్డి, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ స్వప్న, డీటీసీపీఓ అన్సార్, లేబర్ ఆఫీసర్ నజీర్ అహ్మద్, డీటీడీఓ జనార్ధన్, రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత గుగులోతు చక్రు మృతి

పెద్ద గూడూరు /కొత్తగూడ/ గంగారం:- అక్టోబర్ 26. (తెలంగాణ పత్రిక ప్రతినిధి) మండల కేంద్రం పరిధిలోని, వెంగంపేట గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, గుగులోతు చక్రు అకస్మాత్తుగా మరణించడం పట్ల గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ, వారి పార్థివ దేహాన్ని సందర్శించి, నివాళులు అర్పించి, వారి ఆత్మకి శాంతి చేకూరాలని, చక్రు కుటుంబానికి ఎల్లవేళలా అండదండగ ఉంటామని, వారి కుటుంబసభ్యులని ఓదారుస్తూ.. తమ వంతు సహాయంగా 20 వేల రూపాయలను అందించారు. ఈ ఆర్థిక సహాయం గ్రామ పెద్దలు కుందూరు శోభన్ రెడ్డి, గ్రామ సర్పంచ్ కట్ల భవానివిష్ణు, ఉపసర్పంచ్ బొమ్మగాని దుర్గయ్య, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బొడ్డు సూర్యనారాయణ, మాజీ ఎంపీటీసీలు, సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ జిల్లా, మండల, గ్రామాల సీనియర్ నాయకులు, కార్యకర్తలు



అందరి అండదండలతో ఆర్థిక సహాయం చేశారు.

Editor, Printer,Publisher and Owned by B.VENKATESHAM, Printed at RAMANI WEB OFFSET PRINTERS, H.No. 8-82/11/1,Auto Nagar, Village: Bommakal, Mdl and District: Karimnagar - 505001, Telangana State.
Published at H No.9-10/7A, Krishna Nagar, Bommakal Vill, Mdl and Dist : Karimnagar - 505001,Telangana State. Editor : B.VENKATESHAM, Cell : 8941110143

# విద్యావేత్త నరేందర్ రెడ్డి పై కాంగ్రెస్ పార్టీ నజర్

**- అధిష్టానం పిలుపు తో..హుటాహుటిన ఢిల్లీకి పయనం**

**- పలువురు ఢిల్లీ పెద్దలతో భేటీ అయ్యే అవకాశం**

**- గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ముందు వరుసలో నరేందర్ రెడ్డి**

**హుజురాబాద్ అక్టోబర్ 26 (తెలంగాణ పత్రిక)**కోడ్ కూయక ముందే గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలపై వాడి వేడి పెరిగిపోతుంది. నోటిఫికేషన్ రాకముందే అధికార కాంగ్రెస్ పార్టీలో ఆసక్తికర చర్చ మొదలైంది. అదృష్టం ఉంటే కోరుకున్న రాజకీయ పార్టీ నుంచి టికెట్ రావచ్చు అనుకుంటారు కొందరు. కానీ అధికార కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకోవడంతో ఇప్పటికే ప్రచారంలో ముందు వరుసలో దూసుకుపోతున్న ప్రముఖ విద్యావేత్త డాక్టర్ వి నరేందర్ రెడ్డిని సరైన వ్యక్తిగా భావించి ఢిల్లీ పెద్దల నుండి పిలుపు వచ్చినట్లు తెలిసింది. నరేందర్ రెడ్డి గత కొన్ని నెలలుగా ప్రచారంలోకి దిగి తమదైన శైలిలో ప్రచారం చేపడుతూ ముందుకు దూసుకుపోతున్నారు. దీంతో పట్టభద్రుల మండలి పోరులో కాంగ్రెస్ పార్టీ తరఫున ఆశావహులలో ముందు వరుసలో నిలిచారు. ఎమ్మెల్సీ ఎన్నికలపై నజర్ వేసిన అధికార కాంగ్రెస్ పార్టీ పెద్దలు, సీఎం రేవంత్ రెడ్డి గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలు జరిగే నిజామాబాద్, ఆదిలాబాద్, మెదక్, కరీంనగర్ జిల్లాల్లో కాంగ్రెస్ పార్టీలో టికెట్ ఆశిస్తున్న వారిలో విద్యాసంస్థల అధినేతగా, సామాజికవేత్తగా, సంఘసంస్కర్తగా, ప్రజాబలం కలిగిన నాయకుడిగా వి నరేందర్ రెడ్డి ముందు వరుసలో నిలవడంతో పార్టీ అధిష్టానం నజర్ ఆయన పై పడింది. అంతేకాక నరేందర్ రెడ్డికి ఆయా జిల్లాల్లో పట్టభద్రుల నుంచి కూడా మద్దతు పెరుగుతుండటం, పట్టభద్రులను నమోదు చేయడంలో కూడా నరేందర్ రెడ్డి ముందు వరుసలో నిలవడం ఆయనకు కలిసి వచ్చిన అంశంగా భావిస్తున్నారు. పలువురు ఆశావహులు పోటీ పడుతుండటంతో ఈసారి డాక్టర్లు, విద్యావేత్తలు. న్యాయవాదులు, మేధావులు బరిలో ఉంటున్నట్లు ప్రకటించడంతో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలను కాంగ్రెస్ అధిష్టానం ఎంతో ఛాలెంజ్ గా తీసుకొని గెలుపు గుర్రాన్ని బరిలో నిలపాలని భావిస్తుంది. కరీంనగర్ పట్టభద్రుల నియోజకవర్గం ఎమ్మెల్సీగా విద్యావేత్త నరేందర్ రెడ్డి అయితే సరైన వ్యక్తి అని భావిస్తున్నట్లుగా తెలిసింది. అంతేకాకుండా ఇప్పటివరకు ఎమ్మెల్సీగా కొనసాగుతున్న కాంగ్రెస్ నేత తాటిపర్తి జీవన్ రెడ్డి పదవీకాలం 2025 మార్చి 29తో ముగియనుండడంతో అధిష్టానం ఈసారి కొత్త వ్యక్తికి అవకాశం ఇచ్చే అవకాశాలు మెండుగా ఉన్నట్లుగా ప్రచారం జరుగుతుంది. ఇంకా ఆరు మాసాల సమయం ఉన్నప్పటికీ ప్రధాన రాజకీయ పార్టీలు ఇప్పటినుంచే ఎమ్మెల్సీ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకుంటూ గెలుపు గుర్రాలపై దృష్టి సారించడముతో అక్టోబరులో గ్రాడ్యుయేట్ల నమోదు ప్రక్రియ ప్రారంభం కానుండడంతో ఇప్పటినుంచే ఆశావహులు సైతం ఎన్ రోల్ పై ఫోకస్ పెట్టడంతో పాటు టిక్కెట్టు కోసం కూడా పోటీ పడుతున్నారు. కరీంనగర్ కాంగ్రెస్ అభ్యర్థిగా సరైన వ్యక్తిగా భావించిన పార్టీ అధిష్టానం ఆల్ఫోర్స్ విద్యాధినేత వి.నరేందర్ రెడ్డి అయితేనే సరైన వ్యక్తిగా భావించి ఆయనకు శనివారం కాంగ్రెస్ పార్టీ అధిష్టానం నుంచి పిలుపు రావడం ఆయన హుటాహుటిన హైదరాబాద్ కు బయలుదేరి వెళ్లడం చర్చనీయాంశమయింది. నరేందర్ రెడ్డికి రాష్ట్రవ్యాప్తంగా విద్యాసంస్థలు ఉండడం, తన స్టూడెంట్స్ పట్టభద్రులు సుమారు 40 వేలకు పైగా ఉండి ఓటర్లుగా నమోదు చేసుకునేందుకు సిద్ధంగా ఉండడం ఆయనకు కలిసి వచ్చే అంశం. అందరికంటే ముందుగా నరేందర్ రెడ్డి ఎమ్మెల్సీ ప్రచార కార్యాలయాన్ని కరీంనగర్,



నిజామాబాద్, ఆదిలాబాద్ లో ప్రారంభించడంతో పాటు ప్రచారంలో దూసుకుపోవడం, ఏ పార్టీ వారు టికెట్ ఇచ్చిన ఇవ్వకపోయినా ఇండిపెండెంట్ గా నైనా పోటీ చేసేందుకు సిద్ధంగా ఉన్నానని ప్రకటించడంతో అధిష్టానం అలాంటి వ్యక్తిని ముందే పార్టీ టికెట్ ఇచ్చి ప్రకటిస్తే 100% విజయం సాధిస్తాడని నిర్ధారణకు వచ్చినట్లు రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు. ఏదిఏమైనాప్పటికీ విద్యావేత్త నరేందర్ రెడ్డి కి శనివారం కాంగ్రెస్ పార్టీ అధిష్టానం, సీఎం రేవంత్ రెడ్డి నుంచి పిలుపు రావడంతో ఆయన హుటాహుటిన హైదరాబాద్ కు వెళ్లడం ఆయన వర్గీయుల్లో టికెట్ నరేందర్ రెడ్డి కి వస్తుందన్న చర్చ మొదలైంది. కచ్చితంగా నరేందర్ రెడ్డికి అధికార కాంగ్రెస్ పార్టీ టికెట్ వస్తుందన్న ప్రచారం విస్తృతంగా జరుగుతుంది. ఒకవేళ ఆయనకు టికెట్ కనుక ఇచ్చినట్లయితే గెలుపు నల్లేరు మీద నడకే నని.. భారీ మెజారిటీతో గెలుపొందే అవకాశాలు మెండుగా ఉన్నాయని ఆయన అభిమానులు, ఆయన పూర్వ విద్యార్థులు, పట్టభద్రులు పలు విద్యాసంస్థల నిర్వాహకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

## ఎస్సీ ఎస్టీ ప్రత్యేక అభివృద్ధి నిధుల ఖర్చు పై సమీక్షిస్తాం

**డిబిఎఫ్ బృందానికి రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య హామి.**



**దుబ్బాక ప్రతినిధి, అక్టోబర్26 (తెలంగాణ పత్రిక):**దళిత,గిరిజన ప్రత్యేక అభివృద్ధి నిధుల ఖర్చుతో పాటు సంక్షేమ పథకాల అమలు పై త్వరలో సమీక్ష నిర్వహించి అభివృద్ధి ఫలాలు ఎస్సీ ఎస్టీ లకు అందే విధంగా చర్యలు తీసుకుంటామని రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య అన్నారు.ఎస్సీ,ఎస్టీ అభివృద్ధి నిధుల పై కమిషన్ సమీక్షించాలని దళిత బహుజన ఫ్రంట్ వ్యవస్థాక అధ్యక్షుడు కొరివి వినయ్ కుమార్,జాతీయ కార్యదర్శి పి.శంకర్ అధ్వర్యంలో డిబిఎఫ్ బృందం కమిషన్ చైర్మన్ ను కలిసి చర్చించారు. ఈ సందర్భంగా బక్కి వెంకటయ్య మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.అర్.అంబేద్కర్ అందించిన రాజ్యాంగ ఫలాలు అణగారిన వర్గాలకు అందేవిధంగా కమిషన్ ప్రయత్నం చేస్తుందన్నారు.వివక్ష,అంటరానితనం అత్యాచారాల %శ్రీ%ను నిరోధించడంతో పాటు విద్య,ఉపాధి,భూమి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామన్నారు.ఎస్సీ ఎస్టీ అట్రాసిటి కేసులకు 41 సిఅర్పి ని వర్తింప చెయవద్దని త్వరలో కేంద్ర సామాజిక మంత్రి తో పాటు,జాతీయ ఎస్సీ ఎస్టీ కమిషన్ లను ఎస్సీ ఎస్టీ సంఘాల బృందం తో కలుస్తున్నామన్నారు.ఈ కార్యక్రమం లో కమిషన్ సభ్యులు జిల్లా శంకర్, రాముబాబు నాయక్ , ప్రొపెసర్ తడ్క యాదగిరి, డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పులి కల్పన తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ హాస్పిటల్ లో మెరుగైన వైద్య సేవలు అందించాలి

**సూర్యాపేట ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్**



**తెలంగాణ పత్రిక సూర్యాపేట జిల్లా ప్రతినిధి అక్టోబర్ 26 :** పేదవారికి ప్రభుత్వ హాస్పిటలలో మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. శనివారం సూర్యాపేట ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ ని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలు ఎంతో నమ్మకం తో ప్రభుత్వ హాస్పిటల్ కి వస్తున్నారని వారి నమ్మకాన్ని నిజం చేసేలా కార్పొరేట్ స్థాయి వైద్య సేవలు ప్రభుత్వ హాస్పిటల్ లో సేవలు అందించాలని సూచించారు.మాత శిశు సంరక్షణ కేంద్రం పరిశీలించి ప్రసవాలు రోజు వారీగా, నెల వారీగా ఎన్ని అవుతున్నాయని సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.మాత శిశు సంరక్షణ కేంద్రానికి వచ్చే పెషేంట్స్ వివరాలను ఆన్లైన్ లో నమోదు చేయాలని సూచించారు.ప్రసూతి కోరకు తీసుకొచ్చిన ఆశ కార్యకర్తలతో కలెక్టర్ మాట్లాడి వారికి అందుతున్న సేవల గురించి అడిగి తెలుసుకున్నారు.తదుపరి ఎమర్జెన్సీ చైల్డ్ కేర్ సెంటర్ ను పరిశీలించి తక్కువ బరువు తో పుడుతున్న బేబి లకు,పచ్చ కామెర్లు వచ్చిన బేబీ లకు,నెలలు రాకముందు పుట్టిన బేబీ లకు అందిస్తున్న చికిత్స లను సిబ్బంది ని అడిగి తెలుసుకున్నారు.అలాగే ఊపిరితిత్తులలో నిమ్ము తో ఇబ్బంది పడుతున్న మరియన్న తో కలెక్టర్ మాట్లాడి వైద్య సేవలు అందించాలని సిబ్బంది కి సూచించారు.ఒపీ, ఐపీ రిజిస్టర్లు, సిబ్బంది హాజరు కి సంబంధించిన రిజిస్టర్లని పరిశీలించారు.సిబ్బంది సమయ పాలన పాటిస్తూ ప్రజలకి వైద్య సేవలు అందించాలని అన్నారు.రోగ నిర్ధారణ పరీక్షలు చేసే టి హబ్ సెంటర్ ని , సెంట్రల్ డ్రగ్



సెంటర్,ఫార్మసి స్టోర్ లను పరిశీలించి వివరాలను అడిగి తెలుసుకొని అన్ని రకాల మందులు అందుబాటులో ఉంచుకోవాలని లేని వాటిని ముందుగానే తెప్పించుకోవాలని ఆదేశించారు. మందులు లేవు చెప్పకూడదని లోని వాటిని వెంటనే తేప్పించాలని అన్నారు.జి జి హేచ్ ఆవరణలో నిర్మిస్తున్న నూతన బిల్డింగ్ ని కలెక్టర్ పరిశీలించారు. కూలీలను ఎక్కువ గా ఏర్పాటు చేసుకొని త్వరగా పూర్తి చేసి అందుబాటులోకి తీసుకొచ్చేలాగా కృషి చేయాలని కాంట్రాక్టర్ కి సూచించారు.ఈ కార్యక్రమం లో రెసిడెన్సి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ విజయ్ కుమార్, డాక్టర్ సంధ్య, డాక్టర్ ప్రశాంతి, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా పరిషత్ హై స్కూల్లో పాము కలకలం



**వెంకటాపురం (తెలంగాణ పత్రిక) అక్టోబర్ 26**వెంకటాపురం మండల కేంద్రమైన పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం ఉదయం భారీ కట్ల పాము తరగతి గదిలోకి ప్రవేశించి కలకలం రేపింది. పాఠశాలలో ఆరో తరగతి నుండి పదవ తరగతి వరకు సుమారు 580 మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. విద్యార్థులు, పాఠశాల ఉపాధ్యాయులు, పాఠశాల ప్రాంగణంలోకి చేరుకునే సమయంలో గదులు శుభ్రం చేసే వారికి తరగతి గదిలో సుమారు 6 అడుగుల పైగా పొడవున్న కట్లపాము కనపడింది. దీంతో వారంతా హ హాకారాలు చేస్తూ తరగతి గది నుండి బయటకు పరుగులు తీశారు. ఇరుగు పొరుగు వారికి పాము సమాచారం తెలిసింది. పాఠశాల ఉపాధ్యాయులు క్లాస్ రూమ్ లో పాము విషయం పై వెంకటాపురం అటవీశాఖ అధికారులకు చరవాణి ద్వారా సమాచారం ఇచ్చిన వారి నుండి ఎటువంటి స్పందన లేదు అప్పటికే గదిలో అటు ఇటు సంచరిస్తున్న భారీ కట్లపామును ఇరుగుపొరుగు వారు హతమార్చారు. తరగతి గదిలోకి పాము జొరబడటంతో విద్యార్థులు, ఉపాధ్యాయులు, భయ భ్రాంతులకు గురయ్యారు. పామును చంపి వేయడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.

# ఉద్యోగఉపాధ్యాయులకు నగదు రహిత వైద్య సేవలను అందించేందుకు కృషి చేస్తా..

**పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి**



**హుజురాబాద్ అక్టోబర్ 26 (తెలంగాణ పత్రిక)**జమ్మికుంట ప్రైవేటు ఉద్యోగ, ఉపాధ్యాయులకు అన్ని ఆసుపత్రులలో నగదు రహిత వైద్య సేవలు అందించే విధంగా శాయశక్తుల కృషి చేస్తానని రాజ్యాంగంలో కల్పించబడ్డ హక్కులను దరి చేర్చబడమే లక్ష్యంగా పనిచేస్తానని పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ డాక్టర్ వి నరేందర్ రెడ్డి స్పష్టం చేశారు... శనివారం జమ్మికుంట పట్టణ కేంద్రంలో పట్టభద్రుల ఓటరు నమోదు అవగాహన కార్యక్రమంలో భాగంగా పలు పాఠశాలల్లో ప్రచారం నిర్వహించారు... జమ్మికుంట కు విచ్చే సిన నరేందర్ రెడ్డి కి స్థానిక యువత అయ్యప్ప టెంపుల్ నుండి గాంధీ విగ్రహం వరకు బైక్ ర్యాలీతో ఘన స్వాగతం పలికారు...మహాత్మా గాంధీ,డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాలకు పూల మాల వేసి నివాళులర్పించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలలకు అనుమతులు ఇచ్చే సమయంలో కఠినతరమైన నిబంధనలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి ఫైర్ సేఫ్టీ,క్రీడా మైదానాలు, నీటి వసతుల తదితర అంశాలను ప్రభుత్వం పరంగా అందించేందుకు కృషి చేస్తారని అన్నారు... రాబోయే రోజుల్లో ప్రైవేటు పాఠశాలల్లో పనిచేసే ఉపాధ్యాయులకు మినిమమ్ బేసిక్ శాలరీ ( ఎంబీస్)అమలు జరిగే విధంగా ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరిస్తామని అన్నారు.. రాష్ట్ర వ్యాప్తంగా ప్రైవేటు డిగ్రీ పీజీ కళాశాల యజమాన్యాలకు పెండింగ్లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలను విడుదలకు సహకరిస్తానని హామీ ఇచ్చారు..రాబోయే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో తనకు



మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలనికోరారు.. ప్రతి ఒక్క పట్టభద్రుడు నవంబర్ 6 లోపు తమ యొక్క ఓటు నమోదును చేసుకోవాలని పిలుపునిచ్చారు... మిస్డ్ కాల్ క్యాంపెయిన్ ద్వారా ఓటరు నమోదు కార్యక్రమం చేపడుతున్నామని ప్రతి ఒక్కరూ ఈఅవకాశాన్నివినియోగించుకోవాలని పిలుపునిచ్చారు.. ఈ కార్యక్రమంలో యూత్ నాయకులు అర్జున్, చిరంజీవి, రత్నాకర్, సుమంత్ తదితరులు పాల్గొన్నారు.

# నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవు

**జిల్లా కలెక్టర్ ఎం.మనుచౌదరి**

**సిద్దిపేట జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 26 (తెలంగాణ పత్రిక):** ఆయిల్ ఫామ్ సాగులో ప్రగతిని సాధించడానికి అధికారులు ఖచ్చితంగా పనిచేయాలని, ఎవరైన నిర్లక్ష్యంగా వ్యవహరిచినట్లు గుర్తించినట్లయితె వారిపై కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ ఎం.మనుచౌదరి హెచ్చరించారు. జిల్లాలో ఆయిల్ పామ్ సాగు విస్తరణపై శనివారం ఐడిఓసి లోని సమావేశ మందిరంలో వ్యవసాయ, ఉద్యాన మరియు ఆయిల్ ఫెడ్ మండల స్థాయి అధికారుల శిక్షణ మరియు సాగుపై అవగాహన కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ మను చౌదరి ముఖ్యఅతిథిగా పాల్గొని పంట సాగు పై అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లాలో ఆయిల్ పామ్ సాగుకు రైతుల గుర్తింపు, మొక్కలు నాటడం, ఎరువుల యాజమాన్యం, వ్యాధి తెగుళ్ల నివారణ, అంతర్ పంట సాగు మరియు పంటకోత పద్దతులపై అధికారులకు జిల్లా కలెక్టర్ మనుచౌదరి దిశానిర్దేశనం చేశారు. రైతులకు ఆయిల్ పామ్ సాగుకు సంబంధించి రైతులకు అవగాహన కల్పించడంతో పాటు ప్రభుత్వం ద్వారా వారికి కల్పిస్తున్న సబ్సిడీ, డిఆర్డిఓ ద్వారా అందించే ప్రోత్సాహం గురించి సంపూర్ణ సమాచారాన్ని మొదటగా అధికారులు అవగతం చేసుకోవాలని, అనంతరం రైతు సాగు సమస్యలను పరిష్కరించడంతో పాటు అభివృద్ధి దిశగా కృషి చేయాలన్నారు. ఇకపై ప్రతి నెల మండలంలోని వ్యవసాయ, ఉద్యాన, ఆయిల్ ఫెడ్ సిబ్బంది సమిష్టిగా షెడ్యూల్ ను రూపొందించుకొని దాని ప్రకారం రైతుల వద్దకు వెళ్లడం, ఆయిల్ పామ్ సాగుకు వారిని ప్రోత్సహించడం, రైతువేదికలలో అవగాహన సదస్సులను నిర్వహించడం వంటి కార్యక్రమాలు రూపొందించాలని తెలిపారు. సాగులో రైతులు ఎదుర్కొనే ఇబ్బందులను గురించి వారిద్వారా తెలుసుకోని ఎప్పటికప్పుడు వాటిని మీ రికార్డులలో నమోదు చేసుకొని పై అధికారులకు పంపించాలని ఆదేశించారు. జిల్లాలో వ్యవసాయ, ఉద్యాన మరియు ఆయిల్ ఫెడ్ శాఖల మండల అధికారులు సమన్వయంతో మండలాల్లో పర్యటించాలని, జిల్లాలోని ప్రతి నియోజక వర్గం వారీగా జిల్లా స్థాయి అధికారులతో సమావేశాలు నిర్వహించాలని సూచించారు. జిల్లాలో ఆయిల్ పామ్ సాగు పై రాష్ట్ర మంత్రి ప్రత్యేక దృష్టి సారించారని, వారి ఆలోచనలకు తగ్గట్టుగా అధికారులు కృషి చేయడం మాత్రమే కాకుండా బయట జిల్లాల నుండి ఆయిల్ పామ్ సాగు గురించి తెలుసుకోవడానికి మన జిల్లాకు వచ్చేలా సాగు అభివృద్దిని ఆచరణలో సాధించి చూపించాలని ఆకాక్షించారు. ఆయిల్ పామ్ తో పాటు అంతర్ పంట సాగు కూడా జరిగేలా చూడాలని వాటికి సంబంధించిన నివేధికను ప్రతి నెల పంపించాలని పేర్కొన్నారు. ప్రతి మండలం వారిగా టార్గెట్, అచ్చివ్ మెంట్, సాదించాల్సిన ప్రగతికి కావాల్సిన సమయం తదితర విషయాలను గురించి అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో జిల్లా గ్రామీణాబివృద్ధి శాఖ అధికారి జయదేవ్ ఆర్యా, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి రాధిక, ఉద్యానవన శాఖ అధికారి సువర్ణ, వ్యవసాయ శాస్త్రవేత్త సుబ్బారావు, వ్యవసాయ, ఉద్యాన, ఆయిల్ ఫెడ్ మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# కారు, మోటార్ సైకిల్ డీ.....

**-ఒకరికి తీవ్ర గాయాలు...**

నంగునూరు, అక్టోబర్ 26 (తెలంగాణ పత్రిక):సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం తిమ్మాయిపల్లి నుంచి బందారం వెళ్లే దారిలో కారు, మోటార్ సైకిల్ ఢీకొనడం తో నంగునూరు మండలం పాలమాకుల గ్రామానికి చెందిన కవ్వం రాజిరెడ్డి (65)కి కాలు విరగడంతో పాటు తీవ్ర గాయాలయ్యాయి. రాజిరెడ్డి మరో వ్యక్తితో కలిసి శనివారం మోటార్ సైకిల్ పై కొండపాక మండలం బందారం వెళుతుండగా ఈ ప్రమాదం జరిగింది. వెంటనే నంగునూరు కు చెందిన 108 అంబులెన్స్ లో ఈఎంటి రమేశ్, పైలట్ యాదయ్యలు కాలు విరిగి తీవ్ర గాయాలైన రాజిరెడ్డి వైద్య చికిత్స కోసం సిద్దిపేటలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## మీడియా అకాడమీ మాజీ చైర్మన్ అల్లం నారాయణ సమక్షంలో టీయూడబ్ల్యూజే లో చేరిన సీనియర్ జర్నలిస్టులు..





**రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం, అక్టోబర్ 26,(తెలంగాణ పత్రిక)శేరిలింగంపల్లి :** తెలంగాణ మీడియా అకాడమీ మాజీ చైర్మన్, టీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షుడు అల్లం నారాయణ సమక్షంలో శేరిలింగంపల్లి కి చెందిన పలువురు సీనియర్ జర్నలిస్ట టియుడబ్ల్యూజేలో చేరారు. టిఎస్ యుడబ్ల్యూజే శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్ మాజీ అధ్యక్షుడు కె. శ్రీనివాస్ గౌడ్, మాజీ ప్రధాన కార్యదర్శి అశోక్ యాదవ్ లు మరికొందరు జర్నలిస్టులతో కలిసి టియుడబ్ల్యూజేలో చేరారు. నూతనంగా యూనియన్ లో చేరిన వారిని టీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షుడు అల్లం నారాయణ ప్రధాన కార్యదర్శి ఆస్కానీ మారుతి సాగర్ లు కండువాలు కప్పి యూనియన్ లోకి ఆహ్వానించారు. తెలంగాణ జర్నలిస్టుల సంక్షేమం కోసం టీయూడబ్ల్యూజే నిరంతరం కృషి చేస్తుందని అల్లం నారాయణ ఈ సందర్భంగా తెలిపారు. కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యదర్శి పైళ్ల విట్టల్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు ఉప్పరి శేఖర్ సాగర్, శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఉప్పరి రమేష్ సాగర్, ప్రెస్ క్లబ్ మాజీ ప్రధాన కార్యదర్శి వినయ్ కుమార్, జర్నలిస్టులు శశిధర్ శాస్త్రి, మహేష్ కుమార్ చారి తదితరులు పాల్గొన్నారు..

## జిల్లా ఉపాధి కల్పన కార్యాలయంలో మెగా జాబ్ మేళా

**తెలంగాణ పత్రిక, నల్లగొండ అక్టోబర్ 26:**నల్లగొండ జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకులకు వివిధ ప్రవేట్ కంపెనీలలో ఉద్యోగాల కొరత నిర్మాణ్ ఎన్జీవో సంస్థ ఆధ్వర్యంలో అక్టోబర్ 28 సోమవారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం మూడు గంటల వరకు నల్గొండ జిల్లాలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల నందు మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నారు.జీతాలు క్యాండేట్ సామర్థ్యం పై ఆధారపడి ఉంటుంది. ఉద్యోగ అర్హతలు: ఎస్ఎస్సి,ఐటిఐ, ఇంటర్,డిప్లమా ఉత్తీర్ణులై ఉండాలి. 18 నుండి 35 సంవత్సరాలు వయసు మహిళలు పురుషులు అర్హులు.ఆసక్తిగల అభ్యర్థులు తమ యొక్క బయోడేటా ను తీసుకొని ప్రభుత్వ పాలిటెక్నీ కళాశాల హైదరాబాద్ రోడ్డు నందు హాజరు కాగలరు.మరిన్ని వివరాలకు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ 8179651302,8179809883.ఈ అవకాశాన్ని నిరుద్యోగులు ఉపయోగించుకోవాలని జిల్లా ఉపాధి కల్పన అధికారి ఎన్.పద్మ తెలిపారు.

# ఆటో మరియు ప్రైవేటు ట్రాన్స్పోర్ట్ ఐకాస మహాధర్నాను జయప్రదం చేద్దాం

### యూనియన్ ఆధ్వర్యంలో మహాధర్నా వాల్ పోస్టర్ విడుదల ముఖ్యఅతిథిగా చింతల నందకిషోర్ గుప్తా రాష్ట్ర అధ్యక్షులు



**తెలంగాణ పత్రిక /, రంగారెడ్డి జిల్లా** బ్యూరోమహా ధర్నా కార్యక్రమానికి సంబంధించిన వాల్ పోస్టర్‌ను యూనియన్ ఆధ్వర్యంలో విడుదల చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చింతల నందకిషోర్, రాష్ట్ర అధ్యక్షుడు, పాల్గొని పోస్టర్‌ను ఆవిష్కరించారు. 29వ తేదీన జరగనున్న ఈ మహాధర్నాలో ప్రతి ఆటో, టాక్సీ, డీసీఎం, జీపు, కారు, స్కూల్ వ్యాన్, అంబులెన్స్ డ్రైవర్లు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. తెలంగాణలో రేవంత్ రెడ్డిగారి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి ప్రైవేట్ రవాణా కార్మికులు, ముఖ్యంగా ఆటో డ్రైవర్లు, అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. పార్కింగ్ సమస్యలుచలాన్ల పెంపుఉచిత బస్సు ప్రయాణంఈ అంశాల వల్ల ఆటో డ్రైవర్ల ఆర్థిక పరిస్థితి దెబ్బతింటోంది. హైదరాబాద్ పట్టణంలో ఉచిత బస్సు ప్రయాణానికి తోడు ఉబర్, ఓల, ర్యాపిడ్ వంటి యాప్స్ ఆటో డ్రైవర్ల ఉపాధిని భారీగా దెబ్బ తీస్తున్నాయి. 57 మంది ఆటో డ్రైవర్లు ఆత్మహత్యలు చేసుకున్నా, ప్రభుత్వ అధికారులు ఈ విషయంపై దృష్టి పెట్టడం లేదు. డిమాండ్స్: 1. ఆటో, టాక్సీ డ్రైవర్ల ఉపాధిని దెబ్బతీసే అక్రమ వ్యాపారాలను నిషేదించాలి. 2. 2. మహాలక్ష్మి పథకాన్ని పునరాలోచన చేయాలి. 3. గ్రేటర్ హైదరాబాద్లో ఆటో మీటర్ రేట్లు పెరగాలి. 4. పార్కింగ్ స్థలాలు కేటాయించాలి. 5. ఆత్మహత్యలు చేసుకున్న డ్రైవర్ల కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించాలి. 6. ఆటో మరియు ప్రైవేటు రవాణా



కార్మికుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి. 7. రెడ్ అంబులెన్స్ వ్యాపారం అరికట్టాలి. 8. వన్ నేషన్ వన్ టాక్స్ విధానం అమలు చేయాలి. 9. 9. వాహనాల స్క్రాప్ పాలసీ అమలు చేయాలి. 10. డ్రైవర్ల కష్టాలను తీర్చడానికి ప్రభుత్వ ఉద్యోగాలు కేటాయించాలి. ఈ పోస్టర్ విడుదల కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు సయ్యద్ రవీందర్, నరసింహా, సలీం, జగదీష్, శీను, రంజిత్, లడ్డు కృష్ణ, శ్రీశైలం, దర్శన్, ప్రవీణ్, రవి, రమేష్, శీను తదితరులు పాల్గొన్నారు.

## మినీ మేడారం జాతర తేదీల ఖరారు




**తెలంగాణ పత్రిక, ఏటూరునాగారం అక్టోబర్ 26 :** ఆసియా ఖండంలోని అతి పెద్ద గిరిజన జాతరైన ములుగుజిల్లా సమ్మక్క సారక్క మండలంలోని మేడారం సమ్మక్క సారలమ్మ తేదీలను పూజా ర్ల సంఘం అధ్యక్షులు సిద్ధబోయిన జగ్గారావు, పూజారులు ప్రకటించారు. ఫిబ్రవరి 12 బుదవారం నుండి ఫిబ్రవరి 15 శనివారం వరకు జరిగే నాలుగు రోజుల మినీ జాతరను విజయవంతం చేయాలని పూజార్ల సంఘం అధ్యక్షులు సిద్ధ బోయిన జగ్గారావు ప్రకటన ద్వారా తెలిపారు.

# జెఎంఈటి లకు ఓవర్ మెన్ పదోన్నతులు ఇవ్వాలి

### సిఐటియు ఆధ్వర్యంలో డైరెక్టర్ కు వినతిపత్రం

**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 26 (తెలంగాణ పత్రిక):–** సింగరేణి వ్యాప్తంగా పనిచేస్తున్న జెఎంఈటి లకు ఓవర్ మెన్ లుగా పదోన్నతులు వెంటనే ఇవ్వాలని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంద నరసింహారావు కోరారు. ఈ మేరకు శనివారం హైదరాబాద్ లోని సింగరేణి భవన్లో సింగరేణి డైరెక్టర్ పిపి వెంకటేశ్వర రెడ్డి కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గత ఏడు సంవత్సరాల కిందట జెఎంఈటి లుగా సింగరేణిలో ఉద్యోగంలో చేరిన వారిలో కొందరికి ఓవర్ మెన్ లుగా పదోన్నతులు ఇచ్చారని, ఖాళీలు ఉన్నప్పటికీ మిగిలినవారికి పదోన్నతులు ఇవ్వకుండా ఆపడం సరైనది కాదన్నారు. వారికి సమయానికి రావాల్సిన పదోన్నతులు వెంటనే విడుదల చేయాలని, ఒకవేళ ఖాళీ లేకపోతే వారికి రావాల్సిన గ్రేడ్ పదోన్నతి అయినా ఇవ్వాలన్నారు. ఓవర్ మెన్ లుగా పదోన్నతులు



ఇవ్వక, గ్రేడ్ పదోన్నతులు రాకపోవడంతో వారు మానసికంగా ఇబ్బందులు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికులకు, యాజమాన్యానికి మధ్య వారధిగా పనిచేస్తున్న మైనింగ్ స్టాఫ్ సిబ్బందిని ప్రోత్సహించే విధంగా యాజమాన్యం చర్యలు తీసుకోవాలని కోరారు. దీనిపై డైరెక్టర్ సానుకూలత వ్యక్తం చేస్తూ, త్వరలో నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు శ్రీరాంపూర్ బ్రాంచ్ కార్యదర్శి జి బాలాజీ పాల్గొన్నారు.

# పారదర్శకంగా టీచర్ల సర్దుబాటు

### కలెక్టర్ సందీప్ కుమార్ ఝా
### 252 మంది సర్దుబాటు

**సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, తెలంగాణ పత్రిక అక్టోబర్ 26:** రాజన్న సిరిసిల్ల జిల్లా సిరిసిల్ల జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో టీచర్ల సర్దుబాటు పారదర్శకంగా చేపట్టామని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తెలిపారు. జిల్లాలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు 111, ప్రాథమిక ఉన్నత పాఠశాలలు 39, ప్రాథమిక పాఠశాలలు 330 ఉన్నాయి. కొన్ని పాఠశాలల్లో టీచర్ల కొరత ఉంది. దీంతో విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా 252 మంది ఉపాధ్యాయులను సర్దుబాటు చేసేందుకు శనివారం కౌన్సిలింగ్ జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కలెక్టర్ హాజరై సర్దుబాటు ప్రక్రియను పరిశీలించారు. అనంతరం ఆయా పాఠశాలల వివరాలు పరిశీలిస్తూ.. ఉపాధ్యాయులను సర్దుబాటు చేశారు. అనంతరం కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడారు. ఆయా పాఠశాలలకు కేటాయించిన



ఉపాధ్యాయులు విద్యార్థులను అన్ని రంగాల్లో రాణించేలా తీర్చిదిద్దాలని సూచించారు. ప్రతి విద్యార్థి పోటీ పరీక్షలలో విజయం సాధించేలా శిక్షణ ఇవ్వాలని ఆకాంక్షించారు. వృత్తి నిబద్ధత పాటిస్తూ ముందుకు సాగాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్, డీఈఓ రమేష్ కుమార్, ఎంఈఓలు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# నేటి ధర్మయుద్ధ సదస్సును జయప్రదం చేయండి

### ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు చెన్నూరు సమ్మయ్య మాదిగ

**మందమర్రి, అక్టోబర్ 26 (తెలంగాణ పత్రిక):–** జిల్లాలోని జన్నారం మండల కేంద్రంలో అక్టోబర్ 27న నిర్వహించు ఉమ్మడి జిల్లా మాదిగల ధర్మ యుద్ధ సదస్సుకు మాదిగలు, ఉపకులాల సమాజం అధిక సంఖ్యలో తరలివచ్చి, జయప్రదం చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు చెన్నూరు సమ్మయ్య మాదిగ కోరారు. శనివారం పట్టణంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఈ సమావేశానికి ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ హాజరవుతున్నారని, మాదిగలు, మాదిగ ఉపకులాలు అధిక సంఖ్యలో తరలి రావాలని పిలుపునిచ్చారు. సుప్రీంకోర్టు తీర్పు వెలువడిన వెంటనే రేవంత్ రెడ్డి ప్రభుత్వం అసెంబ్లీ సాక్షిగా మాదిగలకు మాట ఇచ్చి, ఇప్పుడు మాలల ఒత్తిళ్లకు తలొగ్గి, వర్గీకరణ అంశాన్ని జాప్యం చేస్తూ, మాదిగలకు తీవ్ర అన్యాయం చేస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా



రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే వర్గీకరణ అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల ఇంచార్జ్ జీడి సారంగం, మండల అధ్యక్షుడు ఆసంపల్లి శివకుమార్, పట్టణ ఇంచార్జ్ చిలుముల రాజు కుమార్, గౌరవ అధ్యక్షులు రాచర్ల సురేష్, అయిందాల సది, ఎంఎస్ఎఫ్ జిల్లా నాయకులు మాదుగుల రాజుకుమార్, నందిపాటి రాజు కుమార్, చిలుముల కుమార్, కన్నూరి రాజేందర్, రాం వంశీ, ఆసంపల్లి తిరుపతి లు పాల్గొన్నారు.

# పోలీసు అమరులు చేసిన త్యాగాలను ప్రతి ఒక్కరు స్మరించుకోవాలి

### - గజ్వేల్ ఏసిపి పురుషోత్తం రెడ్డి
### - అమరవీరులను స్మరించుకుంటూ గజ్వేల్ లో సైకిల్ ర్యాలీ- ఉత్సాహంగా పాల్గొన్న విద్యార్థిని, విద్యార్థులు

**గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, అక్టోబర్ 26, (తెలంగాణ పత్రిక):** పోలీసు అమరులు చేసిన త్యాగాలను ప్రతి ఒక్కరు స్మరించుకోవాలని గజ్వేల్ ఏసీపీ పురుషోత్తం రెడ్డి పేర్కొన్నారు. పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల సందర్భంగా శనివారం గజ్వేల్ పోలీస్ స్టేషన్ వద్ద ఏసీపీ పురుషోత్తంరెడ్డి జెండా ఊపి సైకిల్ ర్యాలీని ప్రారంభించి అందులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గజ్వేల్ ఏసీపీ పురుషోత్తంరెడ్డి మాట్లాడుతూ అమరవీరుల సంస్మరణ దినోత్సవ వారోత్సవాల సందర్భంగా సైకిల్ ర్యాలీని నిర్వహించడం జరిగిందన్నారు. ఈ సైకిల్ ర్యాలీ ముఖ్య ఉద్దేశం పోలీసు అమరవీరులు చేసిన త్యాగాలను ప్రజలకు తెలియజేయాలనే సదుద్దేశంతో, పోలీసులు చేసే కఠినతరమైన విధులను ప్రజలకు తెలియజేయాలనే ఉద్దేశంతో నిర్వహించడం జరుగుతుందని అన్నారు. పోలీసు అమరవీరులను అనునిత్యం స్మరించుకుంటూ, నిరంతరం ప్రజలలో చిరస్మరణీయంగా ఉండటానికి నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలను నిర్వహిస్తూ ప్రజలలో పోలీసుల సత్సంబంధాలను మెరుగు పరుచుకోవడానికి బాగా ఉపయోగపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ సిఐ సైదా, అడిషనల్ సీఐ ముత్యంరాజు, ట్రాఫిక్ సిఐ మురళి, తొగుట సిఐ లతీఫ్, గజ్వేల్ రూరల్ సీఐ మహేందర్ రెడ్డి, మర్కుక్ ఎస్ఐ దామోదర్, కుకునూరుపల్లి ఎస్ఐ శ్రీనివాస్, గౌరారం ఎస్ఐ కరుణాకర్ రెడ్డి, జగదేవపూర్ ఎస్ఐ చంద్రమోహన్, పోలీస్ సిబ్బంది విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# చిలుక నగర్ (శివాలయం ) హరి హర క్షేత్రం మన నిర్మాణానికి విరాళం ప్రకటించిన బిజెపి నాయకులు దేవసాని బాలచందర్ చంద్రకళ దంపతులు,

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి/ ఉప్పల్ అక్టోబర్ 26( తెలంగాణ పత్రిక )** చిలుక నగర్ 'హరిహర క్షేత్రం' శివాలయం పునః నిర్మాణం కొరకై గ్రామ పెద్దలు, భారతీయ జనతా పార్టీ ఉప్పల్ నియోజకవర్గ కన్వీనర్ దేవసాని బాలచందర్ చంద్రకళ దంపతులు దేవాలయ నిర్మాణం కొరకై విరాళంగా రూ??లు ఐదు లక్షల ఒక వెయ్యి నూట పదహారు (5,01,116/?) ప్రకటించడం జరిగింది. అందులో భాగంగా శనివారం రూ??లు ఒక లక్ష (1,00,000) దేవాలయ కమిటీ సభ్యులకు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆలయ పూజారి దేవసాని బాలచందర్ చంద్రకళ దంపతులను ఆశీర్వచనం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో హరి హర క్షేత్రం కమిటీ అధ్యక్షులు దాసరి కృష్ణ , కమిటీ సభ్యులు గోనె శ్రీకాంత్, బూర్గుల రమేష్, పాల్వంచ విట్టల్, గోనే అంజయ్య, బోడ విద్యాసాగర్, శామీర్పేట చంద్రయ్య,శంభు ప్రసాద్ సార్, అడేపు అంజయ్య, సాంఘి స్వామి యాదవ్, గూడ



కూడా శ్రీశైలం ఒర్సు శేఖర్, కావలి నరసింహ, కృష్ణ ముదిరాజ్, పెండం నాగార్జున, చోటే మియా, వాసు, మల్లేష్ మొదలగు వారు పాల్గొన్నారు.

# హబ్సిగూడ డివిజన్ శ్రీనివాసపురంలో విద్యుత్ సమస్యలు పరిష్కరించిన కాంగ్రెస్ యువ నాయకులు ఆకారపు అరుణ్ పటేల్





**మేడ్చల్ జిల్లా ప్రతినిధి/ ఉప్పల్ అక్టోబర్ 26 ( తెలంగాణ పత్రిక )** మందముల పరమేశ్వర్ రెడ్డి సహకారంతో ఉప్పల్ నియోజకవర్గం హబ్సిగూడ డివిజన్ శనివారము ఉదయం శ్రీనివాసపురం కాలనీ వారి పిలుపు మేరకు ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు అధ్యక్షులు ఆకారపు అరుణ్ పటేల్ కరెంటు ఆఫీసర్ ఏఈ రాములు అదేవిధంగా డి ఈ తో కరెంటు సమస్యని వివరించి శాశ్వతంగా పరిష్కరించడం జరిగింది కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఉపేందర్ రెడ్డి, నరేందర్, ప్రకాష్, మహేష్,శ్రీనివాసపురం కాలనీ అధ్యక్షులు ఆనంద్ రెడ్డి , ఆనంద్ జ్యోతి స్కూల్ ప్రిన్సిపాల్ ప్రసాద్ ,సతీష్ ,హరీష్ పాల్గొన్నారు.

# ఇటీవల చనిపోయిన వ్యక్తి కుటుంబానికి గ్రామ ప్రజల చేయూత

**ఎల్లారెడ్డిపేట తెలంగాణ పత్రిక అక్టోబర్ 26:** రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం లోని ఇటీవల అనారోగ్యంతో చనిపోయిన వ్యక్తి కుటుంబానికి గ్రామ ప్రజలు తోచిన సహాయం అందజేశారు. దుమాల గ్రామంలో శనివారం రోజున మరణించిన పెరుమండ్ల మల్లేశం కు భార్య లక్ష్మి ,పెద్ద కూతురు దుర్గ 17 సంవత్సరాలు కావ్య శ్రీ15 సంవత్సరాలు వారి కుటుంబానికి దాతల సహకారంతో వచ్చిన డబ్బులను 57,000 రూపాయలను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కదిరే రజిత శ్రీనివాస్ మాజీ సర్పంచ్ మాజీ ఉపసర్పంచ్ రెండ్ల హనుమంత్ అందే సతీష్ గ్రామ శాఖ ఐదువేల రూపాయలు ధర్మారం సతీష్.మనోజ్ సత్తిరెడ్డి రవి. ఆగం. ప్రసాద్ సతీష్. రవి రాజం .రవిరాములు రాజిరెడ్డి మధు మాధవరెడ్డి లక్ష్మారెడ్డి బాలమల్లు రాములు ఆంజనేయులు



రాజయ్యనారాయణ .వెంకటేష్ సాయి. ఇతర గ్రామస్తులు పాల్గొన్నారు పెరుమాండ్ల మల్లేశం కుటుంబానికి సహకరించిన దాతలందరికీ పేరుపేరున తెలియజేస్తూ సహాయ సహకారాలు ఇదేవిధంగా ఎల్లప్పుడూ ఉండాలని మనస్ఫూర్తిగా గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# అన్ని దానాలోకెల్లా రక్తదానం మహా గొప్పది

### సబ్ కలెక్టర్ యం.నారాయణ అమిత్

**తెలంగాణ పత్రిక,మిర్యాలగూడ అక్టోబర్ 26:** మిర్యాలగూడ సబ్ డివిజన్ పోలీసులు డిఎస్పి రాజశేఖర్ రాజు ఆధ్వర్యంలో శనివారం




పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా రక్తదాన శిబిరాన్ని ఎంవిఆర్ కన్వెన్షన్ హాల్ తడకమళ్ళ ఎక్స్ రోడ్ మిర్యాలగూడలో రెడ్ క్రాస్ సంస్థ నల్గొండ వారి ద్వారా రక్తాన్ని సేకరించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ మాలెంపాటి రక్తదాన శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడుతూ రక్తదానాలు శిబిరాలని పోలీసువారి ఆధ్వర్యంలో మరిన్ని నిర్వహిస్తే మిర్యాలగూడ ప్రభుత్వ ఆసుపత్రిలో గాని మిర్యాలగూడలో గాని రక్తం కొరత అనేది లేకుండా చేయవచ్చును ఇలాగే ఇంకా కొంతమంది యువకులు కూడా రక్తదాన కార్యక్రమాలు చేస్తున్నారని, డిఎస్పీ ఆధ్వర్యంలో మరిన్ని కార్యక్రమాలు ఇలాంటివి నిర్వహించాలని తెలిపారు. డీఎస్పీ రాజశేఖర్ రాజు మాట్లాడుతూ పోలీసులంటే నిత్యం ప్రజల కోసం తమ ప్రాణాలను పణంగా పెడుతూ పోరాడే సమిధలని అలాంటి అమరవీరులను స్మరించుకుంటూ ఈరోజు రక్తదాన శిబిరం లాంటి మంచి కార్యక్రమాన్ని నిర్వహిస్తూ పదిమందికి ప్రాణదాతలుగా నిలబాలనుకునే కార్యక్రమానికి యువకుల నుండి మా పోలీస్ సిబ్బంది నుంచి స్వచ్ఛంద సంస్థల నుంచి మరియు పెద్ద ఎత్తున పాత్రికేయ



మిత్రులు కూడా రక్తదానం చేశారని వీరందరి నుంచి ఎంతో సహకారం లభించింది ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలని భవిష్యత్తులో ఇలాంటి కార్యక్రమాలు మరెన్నో నిర్వహిస్తామని ఆయన అన్నారు. ఈ రక్తదాన శిబిరంలో పెద్ద ఎత్తున పాత్రికేయ సోదరులు యువకులు స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులతోబాటు మిర్యాలగూడ వన్ టౌన్ టూ టౌన్, రూరల్ సిఐలు, ఎస్సైలు మరియు వారి పోలీస్ సిబ్బంది రక్తదానం చేయడం జరిగిందన్నారు వారి తోబాటు రెడ్ క్రాస్ సంస్థకు సంబంధించిన నర్సింగ్ ఆఫీసర్ నిర్మల తో పాటు యువత స్వచ్ఛందంగా పాల్గొనీ పోలీస్ అమరవీరుల సంస్కరణ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయడం జరిగిందన్నారుఈ కార్యక్రమంలో వన్ టౌన్ సీఐ కరుణాకర్ టూ టౌన్ సిఐ నాగార్జున రూరల్ సీఐ వీరబాబు ట్రాఫిక్ ఎస్ఐ మోహన్ రావు వేములపల్లి ఎస్సై వెంకటేశ్వర్లు మాడుగులపల్లి ఎస్సై కృష్ణయ్య మరియు వన్ టౌన్ టూ టౌన్ ఎస్సైలు సుధీర్ బాబు రాంబాబు లు రూరల్ ఎస్సై లోకేష్ మరియు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కోటగిరిలో బంద్ ప్రశాంతం

**తెలంగాణ పత్రిక కోటగిరి అక్టోబర్ 26.** కోటగిరి మండల కేంద్రంలోని హిందు ఐక్యవేదిక, హిందూ సంఘాల ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద హిందూ సంఘాల నాయకులు నిరసన తెలిపారు. హైదరాబాదులోని ముత్యాలమ్మ ఆలయంలో విగ్రహాన్ని ధ్వంసం చేసి హిందు దేవి దేవతల విగ్రహాలను ధ్వంసం చేయడం పై హిందూ సాంస్కృతిని నాశనం చేయాలని దుర్మార్గపు చర్యను నిరసిస్తూ కోటగిరి బంద్ పాటించడం జరిగిందని సంఘాల నాయకులు తెలిపారు . వారు మాట్లాడుతూ ...విగ్రహాలను ధ్వంసం చేసిన దుండగులను వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. దుకాణ సముదాయాల యాజమాన్యాలు దుకాణాలను మూసి వేసి బందుకు మద్దతు పలికారు. అనంతరం భారీ ర్యాలీగా వెళ్లి తహసిల్దార్ కార్యాలయంలో దుండగులను కఠినంగా శిక్షించాలని మెమోరండం అందజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న



వారు వేముల నవీన్ కాపుగాండ్ల శ్రీనివాస్ పార్వతీ మురళి పబ్బ శేఖర్ భూమయ్య అంకుష్ పవర్ శ్రీనివాస్ రాజు గాండ్ల శేఖర్ శ్రీనివాస్ దినేష్ హన్మండ్లు వీరేశం వడ్ల శ్యామ్ తదితరులు పాల్గొన్నారు

# షీటీమ్స్, సైబర్ నేరాల పై అవగాహన



**తెలంగాణ పత్రిక సూర్యాపేట జిల్లా ప్రతినిధి అక్టోబర్ 26 :** ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ఐపిఎస్ ఆదేశాల మేరకు షీ టీం మహిళా ఎస్ఐ నీలిమ ఆధ్వర్యంలో పట్టణం లోని మహాత్మా , జ్యోతిరావు పూలే పాఠశాల, కళాశాల లో షీ టీమ్స్ , సైబర్ నేరాలపైన, గంజాయి, డ్రగ్స్ మత్తుమందులపై, పోలీసు కళాబృందం తో విద్యార్థినిలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.షీ టీం మహిళా ఎస్ ఐ నీలిమ మాట్లాడుతూ జిల్లా ఎస్పి సన్ ప్రీత్ సింగ్ ఐపిఎస్ అధ్వర్యంలో షీ టీమ్స్, సైబర్ నేరాలపై, గంజాయి డ్రగ్స్ మత్తు మందులు, గుట్కాపై పటిష్టంగా పనిచేస్తున్నామని తెలిపారు. ప్రతి గ్రామంలో, స్కూల్లో కళాశాలలో, వసతి గృహాలలో చదువుకునే విద్యార్థులు, యువతి యువకులు ఇంటర్నెట్ ను సద్వినియోగం చేసుకోవాలి, సైబర్ మోసగాళ్ళ వల్ల మోసాలకు గురి కావద్దు, బ్యాంక్ ఖాతా,ఎటిఎం కార్డ్ వివరాలు,ఓటీపీ వివరాలు ఇతరులకు తెలపవద్దు, ఇతరులు ఆశ చూపితే వాటికి ఆకర్షితులు కావొద్దు. మెసేజ్ లలో వచ్చే బ్లూ లింక్ అనుసరించి వ్యక్తిగత వివరాలు నమోదు చేయవద్దు అని కోరారు.సైబర్ మోసాలపై1930 టోల్ ఫ్రీ నంబర్ కు పిర్యాదు చేయాలని అన్నారు. అలాగే వేధింపులపై 100 కు సమాచారం ఇవ్వాలని తెలిపినారు. వ్యక్తిగత సమాచారం, బ్యాంకు వివరాలు, ఏటీఎం పిన్ నెంబర్లు, సోషల్ మీడియాలో బహిర్గతం చేయొద్దన్నారు. వ్యక్తిగత ఫోటోలను డీపీ లుగా పెట్టుకోవద్దని చెప్పారు.మొబైల్ యాప్ లలో వచ్చేటువంటి అనవసరమైన బ్లూ లింకులను క్లిక్ చెయ్యొద్దు అని తెలిపారు. యువత చెడు వ్యసనాల బారిన పడొద్దు అన్నారు.గంజాయి మత్తుమందులకు సంబంధించిన సమాచారం ఎవరికైనా తెలిస్తే తప్పకుండా పోలీస్ వారికి సమాచారం ఇవ్వాలని తెలియజేశారు.యువత లోన్ యాప్ లకు దూరంగా ఉండాలన్నారు. సామాజిక మాధ్యమాలకు రక్షణగా బలమైన పాస్వర్డ్లు పెట్టుకోవాలని అన్నారు. మహిళల రక్షణ పై పటిష్టంగా పనిచేస్తున్నామని, ఆకతాయిలా ఆటలు సాగవని, మహిళలను ఆడపిల్లలను గౌరవించాలని తెలిపారు.అదేవిధంగా ఆత్మ రక్షణ కొరకు మెలుకువలు నేర్చుకోవాలన్నారుఎవరైనా మీ ఆత్మగౌరవాన్ని భంగపరిచినట్లయితే షీ టీం నెంబర్ 8712686056 కు సమాచార తెలియజేయవచ్చు అన్నారు.టీ సేఫ్ యాప్ గురించి విద్యార్థినిలకు వివరించారు అనంతరం పోలీసు కళబృందం వారు చక్కటి సాంస్కృతిక, పాటలతో విద్యార్థినిలకు అవగాహన కల్పించారు . ఈ కార్యక్రమం నందు మహాత్మ జ్యోతిరావు పూలే పాఠశాల, కళాశాల ప్రిన్సిపల్ జ్యోతి, షీ టీం ఏఎస్ఐ సాలయ్య, హెడ్ కానిస్టేబుల్ యల్లారెడ్డి కళాబృందం ఇంచార్జ్ యల్లయ్య, గోపయ్య, గురులింగం, క్రిష్ణ, నాగర్జున మరియు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థినిలు పాల్గొన్నారు.

## పెండింగ్ లో ఉన్న స్కాలర్ షిప్పులు విడుదల చేయాలని వినతి



**కొమురవెల్లి, అక్టోబర్ 26, (తెలంగాణ పత్రిక):** పెండింగ్ లో ఉన్న విద్యార్థుల స్కాలర్షిప్పులు విడుదల చేయాలని కోరుతూ శనివారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో తహసిల్దార్ కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా డివిజన్ కార్యదర్శి తాడూరి భరత్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఎనిమిది వేల కోట్ల బకాయిలు ఉన్నాయని కొత్త ప్రభుత్వం వచ్చి పది నెలలు గడుస్తున్న ఇంతవరకు విడుదల చేయలేదని అన్నారు. బకాయిల వల్ల కళాశాల యాజమాన్యాలు విద్యార్థులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని, సర్టిఫికెట్స్ ఇవ్వడం లేదని, ప్రభుత్వం దీనిని గుర్తించి వెంటనే బకాయిలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు తాడూరు విక్రమ్, సమీర్, రాఘవ, కైలాష్, సన్నీ తదితరులు పాల్గొన్నారు.

# రైతుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి తెలంగాణ ప్రభుత్వం

### రుణమాఫీని తక్షణం మే పూర్తి చేయాలి
### రైతు భరోసా అమలు చేయాలి
### 28న కలెక్టరేట్ వద్ద రైతు సంఘం ఆధ్వర్యంలో ధర్నా




**తెలంగాణ / ప్రతినిధి ఖమ్మం :** కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు రెండు లక్షల రూపాయల రుణమాఫీని తక్షణం అమలు చేయాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా కార్యదర్శి కొండపర్తి గోవిందరావు డిమాండ్ చేశారు. ఆగస్టు 15 నాటికే పూర్తి చేస్తామన్న రుణమాఫీ ఇప్పటి వరకు సగం కూడా పూర్తి కాలేదని లక్ష లోపు రుణాలు కూడా పూర్తి చేయకపోవడం -శోచనీయమన్నారు. తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా సమితి సమావేశం శనివారం స్థానిక గిరిప్రసాద్ భవన్లో దొండపాటి రమేష్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో గోవిందరావు మాట్లాడుతూ రుణమాఫీ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం దాటవేత -ధోరణిని అవలంభిస్తుందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 20లక్షలకు పైగా రైతులకు రుణమాఫీ జరగలేదని ఈ విషయంలో రోజుకో ప్రకటన ఇస్తున్నారని ఇది రైతులను తీవ్ర ఆందోళనకు గురి చేస్తుందని గోవిందరావు తెలిపారు. రైతుబీమా అమలు చేయడంతో పాటు సన్న వడ్లతో పాటు ఇతర రకాల ధాన్యానికి కూడా రూ. 500 బోనస్ ఇవ్వాలని భూ హక్కుల చట్టాన్ని త్వరితగతిన "అమలు చేయాలని గోవిందరావు డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎకరాకు రూ.15వేల చొప్పున ఖరీఫ్, రబీల్లో ఇస్తానని చెప్పారని కానీ ఖరీఫ్ లో రైతుల ఖాతాల్లో జమ చేయలేదని ఆయన తెలిపారు. వ్యవసాయ శాఖ మంత్రి యాసంగి నుంచి రైతు భరోసా అమలు చేస్తామని చెప్పడం చూస్తుంటే వానాకాలం పంటలకు భరోసా లేనట్లేనని అవగతమవుతుందన్నారు. రైతాంగ -సమస్యల పరిష్కారాన్ని కోరుతూ ఈనెల 28న సోమవారం కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించనున్నట్లు గోవిందరావు తెలిపారు. పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో రైతు సంఘం నాయకులు మిడికంటి -వెంకటరెడ్డి, పుచ్చకాయల సుధాకర్, యడ్లపల్లి శంకరయ్య, కొండలరావు తదితరులు పాల్గొన్నారు.

# పేకాట స్థావరం పై దాడి....

### ఇద్దరు పరార్....నలుగురు అరెస్ట్
### సిద్దిపేట టాస్క్ ఫోర్స్ మరియు సిద్దిపేట రూరల్ పోలీసులు....



**సిద్దిపేట, అక్టోబర్ 26 (తెలంగాణ పత్రిక):** సిద్దిపేట రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని తోర్నాల గ్రామ శివారులో కొంతమంది వ్యక్తులు పేకాట ఆడుతున్నారని నమ్మదగిన సమాచారంపై సిద్దిపేట టాస్క్ ఫోర్స్ పోలీసులు శనివారం రైడ్ చేశారు. ఇద్దరు వ్యక్తులు పారిపోగా, నలుగురిని అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుండి రూ. 3,700, ఐదు మోటర్ సైకిల్లు, నాలుగు మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. సిద్దిపేట రూరల్ ఎస్ఐ అపూర్వ రెడ్డి వారిపై కేసు నమోదు చేసినట్లు చెప్పారు. ఈ సందర్భంగా ఎస్ఐ అపూర్వ రెడ్డి మాట్లాడుతూ గ్రామాలలో, పట్టణాలలో, ఫామ్ హౌస్ లలో, ఇళ్ళల్లో పేకాట, బహిరంగ ప్రదేశంలో జూదం మరే ఇతర చట్టవ్యతిరేకమైన కార్యక్రమాలు ఎవరైనా నిర్వహిస్తున్నట్లు సమాచారం ఉంటే వెంటనే సిద్దిపేట టాస్క్ ఫోర్స్ అధికారుల నెంబర్లు 8712667445, 8712667446, 8712667447 లకు అందించాలని సూచించారు. సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు.

# రాశి స్విఫ్ట్ పత్తి ప్రదర్శన క్షేత్రం



**బోయినిపల్లి, తెలంగాణ పత్రిక అక్టోబర్ 26:** రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండల కేంద్రంలోని వెంకటపల్లి గ్రామంలో రాశి సీడ్స్ నూతన పత్తి రకం రాశి స్విఫ్ట్ బిజి 2 ఫీల్డ్ పలు గ్రామంలో గూడూరి తిరుపతి రెడ్డి అనే రైతు చేనులో పత్తి ఫీల్డ్ డే క్షేత్ర ప్రదర్శనను రాశి సీడ్స్ వారు ఏర్పాటు చేయడం చేశారు. లిరాశి స్విఫ్టక్కువ కాలంలో ఎక్కువ దిగుబడించే హైబ్రిడ్ మరియు రసం పీల్చుపురుగులను పచ్చ దోమ తెల్ల దోమ తామర పురుగులను సమర్థవంతంగా తట్టుకుంటుంది మరియు పత్తి తీత సులభం ప్రస్తుత కాలంలో తక్కువ కాలంలో ఎక్కువ దిగుబడిని ఇచ్చే హైబ్రిడ్ "లిరాశి స్విఫ్ట్లి అని %ూవీ% వెంకటరమణ రెడ్డి రైతులకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రాశి సీడ్స్ టెరిటరీ సేల్స్ మేనేజర్ వెంకటరమణారెడ్డి,తాజా మాజీ సర్పంచ్ వెల్మ నాగి రెడ్డి కర్షక మ్యాక్స్ సొసైటీ చెర్మెన్ ఏవన్ రెడ్డి డీలర్లు మార్కొండ రవికిరణ్ వరాల రవి , పి ఓ కేసీరెడ్డి రాజశేఖర్ రెడ్డి వెంకట్రావుపల్లి ,గుమ్లాపూర్ దేశాయిపేట, గ్రామాలకు చెందిన సుమారు సుమారు 200 మంది రైతులు పాల్గొన్నారు.

# జగతి-కేర్ హాస్పిటల్ సేవ అభినందనీయం

### తహసిల్దార్ రాజు..
### తహసిల్దార్"రాజు"కు ఘన సన్మానం..



**(తెలంగాణ పత్రిక) నెల్లికుదురు అక్టోబర్ 26:** జగతి ఫౌండేషన్-కేర్ హాస్పిటల్స్ సేవలు అభినందనీయమని తహసిల్దార్ కోని చింతల రాజు అన్నారు. మండలంలోని రావిరాలలో భారీ వరదల కు గురైన 350 మంది బాధితులకు సంబంధిత ఫౌండేషన్,హాస్పిటల్ లు వితరణ చేసే నిత్యవసర సరుకులను సంబంధిత బాధ్యులతో కలిసి తహసిల్దార్ శనివారం పంపిణీ చేశారు.ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ.. బాధితులకు చేయూతనివ్వడం తో వారికి స్వాంతన చేకూరుతుందన్నారు.అనంతరం తహసిల్దార్ రాజు బాధితులకు అందుబాటులో ఉంటూ ఎప్పటికప్పుడు తగిన చర్యలు చేపడుతున్నారని జగతి ఫౌండేషన్, కేర్ హాస్పిటల్ బాధ్యులు సంయుక్తంగా శాలువాతో ఘనంగా సన్మానించారు.కార్యక్రమంలో ఆర్ ఐ అబ్దుల్ రెహమాన్ జగతి ఫౌండేషన్ అధ్యక్షులు కళ్యాణి,కేర్ హాస్పిటల్ మహేష్,పంచాయతీ కార్యదర్శి అరుణ తదితరులు పాల్గొన్నారు.

# ఎర్ర జెండా పోరాటాలతోనే ప్రజా సమస్యల పరిష్కారం




**చేర్యాల, అక్టోబర్ 26, (తెలంగాణ పత్రిక):** ఎర్ర జెండా పోరాటాలతోనే ప్రజా సమస్యల పరిష్కారానికి మార్గం లభిస్తుందని సిపిఎం మండల కార్యదర్శి కొంగరి వెంకట మావో అన్నారు. శనివారం మండలంలోని పెదరాజుపేట గ్రామములో పార్టీ గ్రామ శాఖ మహాసభ జోగెల్లి బాల నర్సయ్య అధ్యక్షతన జరగగా ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వాలు మారుతున్న ప్రజా సమస్యలు పెరుగుతున్నాయి కానీ వాటికి పరిష్కారం లభించడం లేదని అన్నారు. పరిష్కారం కాకుండా ఉన్న సమస్యల విషయంలో సిపిఎం పార్టీ ప్రజలను ఏకం చేసి పోరాటాలు చేస్తుందని అన్నారు. గ్రామాలలో రేషన్ కార్డులు, ఇండ్లు, ఇండ్ల స్థలాలు, పెన్షన్లు లాంటి ఎన్నో సమస్యలు ఉన్నాయని వాటి కోసం పోరాటాలు చేస్తామని అన్నారు. పెదరాజపేట గ్రామంలో పరిష్కారం కాకుండా ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని లేనిపక్షంలో గ్రామస్తులు ఏకం చేసి పోరాటాలు చేస్తామని అన్నారు. అనంతరం గ్రామ శాఖ కార్యదర్శిగా గర్నేపల్లి నరసింహులు, సోషల్ మీడియా ఇన్చార్జిగా పాపి శ్రీకాంత్ ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మోకు దేవేందర్ రెడ్డి, గొర్రె శ్రీనివాస్, మామిడాల గౌరయ్య, నూనె మల్లయ్య, ఆగం రెడ్డి, గర్నపల్లి శంకరయ్య, యాదగిరి, కిషన్ తదితరులు పాల్గొన్నారు.

# మహాబలి హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు

### తోట అనిల్ కుమార్ దంపతులు




**తెలంగాణ పత్రిక కోటగిరి అక్టోబర్ 26.** కోటగిరి మండల కేంద్రంలోని తోటిదుల గల్లి మహాబలి హనుమాన్ ఆలయంలో సుద్దులం గ్రామానికి చెందిన తోట అనిల్ కుమార్ హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఆలయం వద్ద రామ్ రాజ్ యూత్ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రామ్ రాజ్ యూత్ సభ్యులు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరా మహిళా శక్తి యూనిట్లను పరిశీలించిన కలెక్టర్



**చిగురుమామిడి,అక్టోబర్26(తెలంగాణ పత్రిక):** కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం ఇందుర్తిలో ఇందిరా మహిళా శక్తి యూనిట్లను బ్యూటీ పార్లర్,మాచింగ్ సెంటర్,పిండి గిర్నీలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి,అడిషనల్ కలెక్టర్,అధికారులు పరిశీలించారు.ఇందిరా మహిళా శక్తి లబ్దిదారులు బ్యాంక్ లింకేజీ ఋణం ద్వారా యూనిట్ ఏర్పాటు చేసిన అంబటి శైలజ బ్యూటీ పార్లర్ 2లక్షల రూపాయలు,కోడూరి రాజమణి పిండిగిర్ని 2లక్షల రూపాయలు,పున్నం మౌనిక పిండిగిర్ని 2లక్షల రూపాయల యూనిట్ తో మాట్లాడారు.వారి యొక్క ఆదాయం గురించి అడిగి ఒక్కొక్కరికి వరుసగా నలబై వేలు,పదిహేను వేలు వస్తున్నట్లు తెలుసుకొని యూనిట్లను నడుపుతున్న సభ్యులను అభినందించారుఈ కార్యక్రమంలో డీఆర్డిఓ వుప్పుల శ్రీధర్,ఎంపీడీవో ఖాజా మొయినోద్దిన్ డీపీఎం, సిహెచ్ ప్రవీణ్ కుమార్,ఎంపీఓ బండ రాజశేఖర్ రెడ్డి,ఆర్ఐ అరుణ్ కుమార్, ఏ పి ఎం మట్టేల సంపత్,సిసి దుబ్బాక వెంకటేశ్వర్లు,వివో అధ్యక్షురాలు మల్లవ్వ,వివోఏ లు బుర్ర శోభ,కత్తి రమాదేవి,గాలిపెల్లి లక్ష్మీ,మహిళలు గ్రామస్తులు, పాల్గొన్నారు.

# కూతురు పుట్టినరోజు సందర్భంగా విద్యార్థులకు పుస్తకాల పంపిణి



**గంగాధర తెలంగాణ పత్రిక అక్టోబర్ 26** బీ సబ్ఇన్స్పెక్టర్ పోలీస్ ఉదయ్ కుమార్. కుటుంబ సభ్యులు. గంగాధర గ్రామానికి చెందిన పులిచేర్ల ఉదయ్ కుమార్ తన కూతురు మొదటి పుట్టినరోజు సందర్బంగా హంగులు హార్బటం లేకుండా గంగాధర కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోచదువుతున్న విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులను పంపిణి చేశారు.ప్రధాన ఉపాధ్యాయురాలు కోరిక మేరకు పాఠశాలలో చదువుతున్న వారికి ఎల్లప్పుడు నా సహాయ సహకారాలు ఉంటాయి ఉదయ్ తెలిపారు. ప్రధాన ఉపాధ్యాయురాలు జి. అనిత కోరిక మేరకు పిల్లలకు 150 మంది విద్యార్థులకు స్పోర్ట్స్ డ్రెస్సులు స్పాన్సర్ చేస్తా అని ఎస్ ఐ ఉదయ్ కుమార్ తెలిపారు ఈకార్యక్రమంలో వారి కుటుంబ సభ్యులు పులిచర్ల సౌమ్యశ్రీ - ఉదయ్ ఎస్ ఐ. లకు సౌమ్యశ్రీ - ఉదయ్ లకు విద్యార్థులు మరియు పాఠశాల ఉపాధ్యాయులు పీడీ బాబు శ్రీనివాస్, కే రాజేశ్వర్, రఘురం, చంద్రమౌళి ఈశ్వర్, శ్రీనివాస్, ప్రతిభ, నికిత, యాస్మిన్ రాజేశ్వరి పూర్ణిమ, సంపత్, ఉదయ్ కుమార్ తల్లి పులిచర్ల తార, పులిచర్ల శశికిరణ్, ఠాగూర్, హరికిషన్, సూర్య ప్రతాప్ రెడ్డి, రాము, హరీష్, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# డా. గుగ్గిళ్ళ దివ్యమూర్తి చేతులమీదుగా బుక్స్ పంపిణీ



తెలంగాణ పత్రిక . ప్రతినిధి/ ఖమ్మంఖమ్మంజిల్లా నేలకొండపల్లి మండలం అప్పల నరసింహపురం గ్రామంలో గల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో 1వ తరగతి నుండి 5వ తరగతి వరకు చదువుతున్న బాల బాలికలకు అపర మేధావి డాక్టర్ గుగ్గిళ్ళ దివ్యమూర్తి అభిమానుల సంఘం ఆధ్వర్యంలో శనివారం నాడు నోటుబుక్స్ మరియు విద్యాసామాగ్రి పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు భవాని, మరియు తోటి ఉపాధ్యాయులు కిషన్, అయినాల సుధాకర్, అప్పల నరసింహపురం మాజీ సర్పంచ్ గురవయ్య, సూరేపల్లి జ్ఞాన రత్నం, విద్యా మరియు సామాజిక సేవా అవార్డుల గ్రహీత బొడ్డు బాబురావు, జూపూడి పాల్, తోళ్ల వీరస్వామి, స్వామి, సూరేపల్లి ముత్తయ్య, శ్రీకాంత్, విద్యార్థిని విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# యువత మత్తు పదార్థాలకు బానిసలు కావొద్దు

### -హనుమకొండ జిల్లా డిఆర్వో వై.వి.గణేష్

**హనుమకొండ జిల్లా ప్రతినిధి : అక్టోబర్ 26 (తెలంగాణ పత్రిక)**ఉజ్వల భవిష్యత్తు కలిగిన యువత మత్తు పదార్థాలకు బానిసలు కావొద్దని హనుమకొండ జిల్లా రెవెన్యూ అధికారి వై. వి. గణేష్ అన్నారు. శనివారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మిని కాన్ఫరెన్స్ హాలు లో యువత మత్తు పదార్థాల నియంత్రణపై హనుమకొండ జిల్లా డి.ఆర్.ఓ వై.వీ గణేష్, సెంట్రల్ జోన్ డిసిపి సలీమా, ఇతర శాఖల అధికారులతో కలిసి సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా శాఖల ఆధ్వర్యంలో మత్తు పదార్థాల నియంత్రణ కు తీసుకుంటున్న చర్యలపై అధికారులు వివరించారు. అనంతరం జిల్లా రెవెన్యూ అధికారి వై. వి. గణేష్ మాట్లాడుతూ.. యువత మత్తు పదార్థాలకు అలవాటు కాకుండా ఆరోగ్యంగా ఉండేలా చూసుకోవడంలో తమ కుటుంబీకుల బాధ్యత కీలకం అని అన్నారు. తమ పిల్లల ఆహారపు అలవాట్లపై ప్రతి రోజు నిఘా ఉండాలన్నారు. ఎదిగే టీనేజ్ పిల్లల పట్ల తల్లిదండ్రుల ప్రత్యేక శ్రద్ధ అవసరం అని అన్నారు. చదువు చెప్పే టీచర్ తమ విద్యార్థి యెక్క ఆలోచన విధానాలు , వారి వ్యవహార శైలి , అలవాట్ల పై ప్రత్యేక శ్రద్ధ అవసరం అన్నారు. మత్తు పదార్థాలకు అలవాటు అయిన విద్యార్థిని దగ్గరలో ఉన్న అధికారుల దృష్టి కి తీసుకొని వెళ్ళి వారిని రి-హాబిలిటేషన్ సెంటర్లకు తీసుకెళ్ళి చికిత్స అందించేలా చర్యలు చేపట్టాలని కోరారు. ప్రతి పాఠశాల, కళాశాల పరిసర ప్రాంతాలలో ఉన్న పాన్ షాప్లు , చిన్న చిన్న సిగరెట్ విక్రయ దుకాణాల పట్ల నిరంతర నిఘా ఉండేలా చూసుకోవాలని అన్నారు. మత్తు పదార్థాల అరికట్టడం లో పోలీసులదే ముఖ్య పాత్ర అన్నారు. ముఖ్యంగా ఇతర రాష్ట్రాల నుండి వచ్చే కమర్షియల్, అనుమానాస్పదంగా ఉన్న ప్రతి ఒక్క వాహనాలను తనిఖీ చేయాలన్నారు. పోలీసులు ముఖ్యంగా పాఠశాల , జూనియర్ కళాశాల ఆవరణ లో ఉన్న అన్ని దుకాణాల పట్ల నిరంతర నిఘా, ఎప్పటికప్పుడు ప్రతి ప్రభుత్వ, ప్రైవేటు రెసిడెన్షియల్ పాఠశాల , జూనియర్ కళాశాల యాజమాన్యంతో మాట్లాడి అవగాహన సదస్సు కల్పించాలని కోరారు. మత్తు రహిత సమాజం నిర్మాణం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. ప్రతి పాఠశాల కళాశాలలో ప్రహరీ క్లబ్ ల నిర్మాణం జరగాలని అని, వాటి ద్వారా మత్తు పదార్థాల వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కల్పించాలని కోరారు. ఈ సందర్భంగా సెంట్రల్ జోన్ అదనపు డి.సి. పి సలీమా మాట్లాడుతూ.. ప్రతి ఒక్క వాహనాలను తనిఖీ చేసే కార్యక్రమం ముమ్మరం చేసి , ప్రభుత్వ , ప్రైవేటు రెసిడెన్షియల్ పాఠశాలలు , జూనియర్ కళాశాలల చుట్టు



పక్కల అవరణాలల్లో ఉన్న ఏ ఒక్క పాన్ షాపు , సిగరెట్ విక్రయ దుకాణాల ఉండకుండా చూడాలని పోలీసు అధికారులు ఆదేశించారు. రద్దీగా , కూడలిలో ఉన్న ప్రతి ఒక్క పాన్ షాపు, సిగరెట్ విక్రయ దుకాణాల పట్ల ప్రత్యేక నిఘా అవసరం అని అన్నారు. అనుమానాస్పదంగా తిరిగే వాహనాలు కనిపిస్తే వెంటనే డయల్ 100 , టోల్ ఫ్రీ 1908 కి ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలన్నారు కోరారు. ఈ కార్యక్రమంలో పరకాల ఆరీవో నారాయణ, జిల్లా సంక్షేమ అధికారి జయంతి, ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ చంద్రశేఖర్, ఏ.సి.పిలు, నార్కోటిక్స్ , పోలీసు అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా మోతాదుకు మించి దీపావళి మందు నిల్వ

### గుర్తించి కేసు నమోదు చేసిన పోలీసులు




**హన్మకొండ జిల్లా ప్రతినిధి : అక్టోబర్ 26(తెలంగాణ పత్రిక)**నమ్మదగిన సమాచారం మేరకు హన్మకొండ జిల్లా హసన్ పర్తి సీ ఐ చేరాలు ఎస్ ఐ లు రవి, దేవేందర్, సిద్దయ్య మరియు వారి సిబ్బంది నిన్న రాత్రి అర్వపల్లి గ్రామంలో గుల్లపల్లి రాజు మరియు గుల్లపల్లి రమేష్ ఇంటిలో అక్రమంగా, మోతాదుకు మించి దీపావళి మందు గుండు సామాగ్రిని ఇండ్లలో నిలువ చేయగా వాటిని గుర్తించి పై ఇద్దరి వ్యక్తులపై కేసు నమోదు చేయడం జరిగింది. మొత్తం దీపావళి మందు గుండు సామాగ్రి విలువ మొత్తం 24 లక్షల 23 వేల 400 రూపాయలు ఇట్టి సామాగ్రిని స్వాధీనం చేసుకోనైనది.

# రక్తదానం చేసి మరో ముగ్గురి ప్రాణాలు కాపాడుదాం

### -వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

**హనుమకొండ జిల్లా ప్రతినిధి: అక్టోబర్ 26 (తెలంగాణ పత్రిక)**రక్తదానం చేసి మరో ముగ్గురి ప్రాణాలు కాపాడగలమని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు. పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాలను పురస్కరించుకోని వరంగల్ కమిషనరేట్ కార్యాలయములో రక్తదాన శిబిరాన్ని వరంగల్ పోలీస్ కమిషనర్ శనివారం ప్రారంభించారు. ఆర్మూడ్ రిజర్వ్, ట్రాఫిక్ పోలీసుల అధ్వర్యంలో యం.జి.యం రక్తనిధి సహకారంతో ఏర్పాటు చేసిన ఈ రక్తదాన శిబిరానికి ఆర్మూడ్ రిజర్వ్, ట్రాఫిక్ విభాగాలకు చెందిన పోలీస్ అధికారులు, సిబ్బందితో పాటు స్థానిక యువత, ఆటో డ్రైవర్లు స్వచ్ఛందంగా రక్తదానం చేసారు. ఈ సందర్భంగా స్వచ్ఛందంగా రక్తదానం చేసిన పోలీస్ అధికారులు, సిబ్బందిని పోలీస్ కమిషనర్ వ్యక్తిగతంగా కలుసుకోని, వారిని అభినందించడంతో పాటు వారికి పండ్లు, సర్టిఫికేట్లను అందజేసారు. అనంతరం పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ.. పోలీసులు కేవలం శాంతి భద్రతలను పరిరక్షించడమే కాదు సేవా కార్యక్రమాల్లోను ముందు వరసలో వుంటారని, ముఖ్యంగా రక్తదానంపై వున్న అపోహలను నమ్మకుండా ప్రతి ఒక్కరు రక్తదానం చేసేందుకు ముందుకు రావాలని, పోలీస్ సిబ్బంది తమ వ్యక్తిగత



ఆరోగ్యం పట్ల దృష్టి పెట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిసిపి రవీందర్ , అదనపు డిసిపిలు సురేష్ కుమార్, ఏసీపీలు అనంతయ్య, సురేంద్ర, సత్యనారాయణ, ఆర్.ఐలు శ్రీధర్, చంద్రశేకర్, శ్రీనివాస్,స్పర్జన్, రాజ్ ఇన్స్ స్పెక్టర్లు సీతారెడ్డి, రామకృష్ణ ,ఆర్. ఎస్. ఐ శ్రవణ్ కుమార్ యం.జి.యం రక్తనిధి డాక్టర్ ఆశతో పాటు పోలీస్ యూనిట్ వైద్యులు, ఇతర పోలీస్, పరిపాలన, యం.జి.యం సిబ్బంది పాల్గొన్నారు.

# పోలీసులకు చిక్కిన తాళం వేసి ఉన్న టార్గెట్ గాళ్ళు

### అంతరాష్ట్ర దొంగల ముఠా అరెస్ట్
### 8 తులాల బంగారం 15 తులాల వెండి పట్టివేత
### నాలుగు ద్విచక్ర వాహనాలు నాలుగు ట్రాక్టర్ ట్రక్కులు స్వాధీనం
### కోదాడ డిఎస్పి మామిళ్ళ శ్రీధర్ రెడ్డి

**కోదాడ టౌన్ అక్టోబర్ 26 తెలంగాణ పత్రిక:** తాళం వేసి ఉన్న ఇల్లే టార్గెట్ గా చేసుకుని వివిధ ప్రాంతాల్లో దొంగతనాలు చేస్తున్న అంతరాష్ట్ర దొంగలను పోలీసులు పట్టుకున్నారు. శనివారం కోదాడ డిఎస్పీ కార్యాలయంలో డిఎస్పి శ్రీధర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం మేళ్లచెరువులో మండలం రామాపురం బొమ్మల సెంటర్ వద్ద మేళ్లచెరువు ఎస్ఐ సిబ్బందితో వాహనాలు తనిఖీ చేస్తుండగా ద్విచక్ర వాహనంపై వెళుతున్న అనుమానాస్పద స్థితిలో ఉన్న ఇద్దరు నేరస్తులు చిక్కారు. పట్టుబడ్డ గరిడేపల్లి మండలం సర్వారం గ్రామానికి చెందిన తమ్మడపల్లి సైదులు, పల్నాడు జిల్లా గురజాల కు చెందిన పిన్న బోయిన నాగేశ్వరరావు లను విచారించగా వారితో పాటు కలిసి దొంగతనాలకు పాలు పడ్డ ఖమ్మం జిల్లా నేలకొండపల్లి కి చెందిన మట్టపోతుల దుర్గ, కంచింన్చెర్ల కు చెందిన నల్లురు నరసింహారావు లనీ తెలిపారు.



కాగా ఈ ఇద్దరిని వివిధ చోట్ల దొంగిలించిన బంగారం అమ్మటానికి జగ్గంపేట వెళుతుండగా పోలీసులు టార్గెట్ చేసి పట్టుకున్నారు. నేరస్థల నుండి దొంగిలించిన వివిధ బంగారు ఆభరణాలు సుమారు 8 తులాలు, వెండి 15 తులాలు, 4 ద్విచక్ర వాహనాలు, నాలుగు ట్రాక్టర్ ట్రక్కులు స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు నిందితులపై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించినట్లు తెలిపారు. అంతరాష్ట్ర దొంగల కేసును చాకచక్యంగా ఛేదించిన కోదాడ సిఐ రజిత రెడ్డి, మేళ్లచెరువు ఎస్ఐ పరమేష్, హెడ్ కానిస్టేబుల్ జూకూరి నరహరి, కత్తుల రాంబాబు, నాగేశ్వరరావు, మేళ్లచెరువు పోలీస్ స్టేషన్ కానిస్టేబుళ్ల దిలీప్ కుమార్ ను డిఎస్పి అభినందించారు.

# పాఠశాలను సందర్శించిన ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి...

### శాసనమండలిలో మరొకసారి అవకాశం కల్పించాలి...

**తెలంగాణ పత్రిక ఖమ్మం: వైరా' అక్టోబర్ 26)**మార్చి నెలలో జరగనున్న ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు ఓటు వేసేందుకు అర్హత గల ఉపాధ్యాయులు అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు నమోదు చేసుకోగలరుటీఎస్ యుటిఎఫ్ ఉపాధ్యాయ సంఘం తరఫున నన్ను తిరిగి ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఎన్నుకోవడం జరిగింది విద్యారంగ సమస్యలపై పూర్తి అవగాహన కలిగి సమస్యల పరిష్కారానికి పోరాడే నన్ను మరోసారి తిరిగి శాసనమండలికి పంపించవలసిందిగా కోర్తనైనది విద్యారంగ సమస్యలు మరియు ఉపాధ్యాయ సమస్యల కొరకై నేను నల్గొండ నుండి హైదరాబాదు వరకు పాదయాత్ర చేయడం జరిగింది అంతేకాక నా కారుని ఒక ప్రచార రథంగా వినియోగించి అన్ని విద్యారంగ సమస్యలు మరియు ఉపాధ్యాయ సమస్యలు అన్ని నా కారుపై అంటించి ప్రదర్శించి ప్రభుత్వాన్ని ప్రజలను ఆలోచింపజేశాను సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలని, 317 సమస్యలను పరిష్కరించాలని అనేకసార్లు శాసనమండలిలో ప్రభుత్వాన్ని ప్రశ్నించడం%ఎ% జరిగింది




ఇలా అనేక సమస్యలపై పోరాడే నన్ను తిరిగి శాసనమండలికి పంపించాలని కోరుచున్నాను అని అన్నారుగూడెం ప్రాథమిక పాఠశాలలో జరిగిన ఉపాధ్యాయుల సమావేశంలో ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి వివరించడం జరిగిందిఈ కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి పారుపల్లి నాగేశ్వరావు గారు తల్లాడ మండల అధ్యక్ష కార్యదర్శులు షేక్ లాల్ సయ్యద్,తాళ్లూరు శ్రీనివాసరావు,శారదాదేవి,రామకృష్ణ స్వామి,శ్రీదేవి, సనత్ కుమార్ వింధ్యాధర,సైదులు,మురళీకృష్ణ ,ఇందు ప్రియ, స్వరాజ్య లక్ష్మి, సుధాకర్, రామారావు, రత్నకుమారి తదితరులు పాల్గొన్నారు

# మహిళల మానసిక, ఆరోగ్య విషయాల పట్ల జాగ్రత్త వహించాలి

### -తెలంగాణ చాప్టర్ ఆఫ్ అబస్టేట్రిక్స్, గైనకాలజీ 7వ వార్షికరాష్ట్ర సదస్సులో పాల్గొన్న ఎంపీ డా. కడియం కావ్య

**హనుమకొండ జిల్లా ప్రతినిధి: అక్టోబర్ 26 (తెలంగాణ పత్రిక)** గైనకాలంజస్ట్ లు మహిళలు కాబట్టి మహిళల మానసిక, ఆరోగ్య విషయాల పట్ల జాగ్రత్త వహించాలని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం




కావ్య అన్నారు. శనివారం వరంగల్ వేదికగా మడికొండలోని రెడ్డి కన్వెన్షన్ లో జరిగిన అబస్టేట్రిక్స్, గైనకాలజీ తెలంగాణ చాప్టర్ 7వ వార్షిక రాష్ట్ర సదస్సులో వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వివిధ రాష్ట్రాల నుండి సుమారు 2వేల మంది గైనకాలజిస్టులు హాజరైన ఈ సమావేశాన్ని జ్యోతి ప్రజ్వళన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ.. మహిళలకు వివిధ దశలలో వచ్చే అనారోగ్య సమస్యలను వారికీ అర్థం అయ్యే విధంగా వివరించాలని అన్నారు. కౌమార దశ నుండి గర్భిణీలు, మోనోపాజ్, క్యాన్సర్, వయో వృద్దులు ఎదుర్కొనే సమస్యల పట్ల అవగాహన కల్పించాలని తెలిపారు. రక్త హీనంత, పౌష్టిక ఆహార లోపం వంటి వాటితో పాటు క్యాన్సర్ స్క్రినింగ్ టెస్ట్ లు చేయాలని




అన్నారు. కోవిడ్ తర్వాత డిప్రెషన్, ఆందోళన వంటి సమస్యలతో సతమతమౌతున్నారని కావున మానసిక సమస్యలు, మెంటల్ హెల్త్ పై కూడా దృష్టి సారించాలని వివరించారు. రానున్న రోజులలో కేంద్ర ప్రభుత్వం నుండి రీసెర్చ్, పరిశోధనలు చేయడానికి అధిక నిధులు కేటాయించే విధంగా కృషి చేస్తానని అన్నారు. ఆధునిక శస్త్ర చికిత్సలు, వ్యాధులపై పరిశోధనలు జరిపే విధంగా కూడా తన వంతు ప్రయత్నం చేస్తానని హామీ ఇచ్చారు. మహిళా సాధికారత అంటే కేవలం ఆర్థికంగానే కాకుండా ఆరోగ్యంగా కూడా బలంగా ఉన్నప్పుడే నిజమైన సాధికారత సాధించినట్లు అవుతుందని తెలిపారు. ఇంత మంచి సమావేశాన్ని వరంగల్ వేదికగా నిర్వహించినందుకు ప్రత్యేక అభినదనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాళోజి హెల్త్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ కర్ణాకర్ రెడ్డి, డాక్టర్ శాంత కుమారి, డాక్టర్ జాముని దేవి, డాక్టర్ నరసింహ రెడ్డి, డాక్టర్ సంధ్యా రాణి, డాక్టర్ మధు చంద్ర, ఇతర గైనకాలంజస్ట్ లు తదితరులు పాల్గొన్నారు.

## చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడిన

# వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

### రౌడీ షీటర్లు,సమస్యాత్మక వ్యక్తుల కదలికలపై నిరంతరం నిఘా ఏర్పాటు చేసుకోవాలి
### ఇల్లందు పోలీస్ స్టేషన్ ను సందర్శించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు



**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి అక్టోబర్ 26 (తెలంగాణ పత్రిక)కొత్తగూడెం :** జిల్లా ఎస్పీ రోహిత్ రాజు శనివారం ఇల్లందు పోలీస్ స్టేషన్ ను సందర్శించారు. ఎస్పీ పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. అనంతరం పోలీస్ స్టేషన్ పరిధిలో ఇప్పటివరకు నమోదైన పలు కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలో ఎక్కువగా ఎలాంటి కేసులు నమోదవుతాన్నాయో తెలుసుకుని,వాటి పరిష్కారానికి ఎలాంటి చర్యలు తీసుకోవాలో అధికారులు,సిబ్బందికి సూచించారు.



పోలీస్ స్టేషన్ కు సంబంధించిన రికార్డులను,ఫైళ్లను ఎప్పటికప్పుడు అప్డేట్ చేసుకుంటూ,ఒక క్రమ పద్ధతిలో అమర్చుకోవాలని సూచించారు. పోలీస్ అధికారులు, సిబ్బందికి విధుల పరంగా ఎలాంటి సమస్యలు ఎదురైనా వెంటనే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఎవరైనా చట్టాన్ని అతిక్రమించి సాధారణ ప్రజానీకానికి ఇబ్బందులు కలిగిస్తే అట్టి వారిపై ఉక్కుపాదం మోపాలని అన్నారు. ఇల్లందు స్టేషన్లో సిబ్బంది సమస్యలను అడిగి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు డిఎస్పి చంద్రభాను,ఇన్స్పెక్టర్ సత్యనారాయణ,ఎస్సై నాగుల్ మీరా,సూర్య, సిబ్బంది పాల్గొన్నారు.

# ముఖద్వారాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

### మాజీ వైస్ ఎంపీపీ నీలా మోహన్ నాయక్ 18 లక్షల సొంత నిధులతో నిర్మాణం.
### పలువురి ప్రశంసలు అందుకున్న నీల మోహన్ నాయక్.

**శంషాబాద్ ప్రతినిధి,అక్టోబర్ 26 ,తెలంగాణపత్రిక..**రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలంలోని మదనపల్లి దగ్గర మాజీ వైస్ ఎంపీపీ నీలా మోహన్ నాయక్ 18 లక్షల వ్యయంతో నిర్మించిన సేవాలాల్ ముఖద్వారాన్ని శనివారం నాడు రాజేంద్రనగర్ శాసన సభ సభ్యులు ప్రకాష్ గౌడ్ ప్రారంభించారు. తన సొంత నిధులతో నిర్మాణం చేపట్టినందుకు మాజీ వైస్ ఎంపీపీని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, నాయకులు, గ్రామస్తులు, పలువురు ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో మాజీ



జెడ్పిటిసి నీరటి తన్వి రాజు ముదిరాజ్, దూడల వెంకటేష్ గౌడ్ ,చంద్రారెడ్డి, గుడాల కృష్ణ గౌడ్,అశోక్,కోటేష్ గౌడ్, ప్రభాకర్ యాదవ్,శ్రీకాంత్ గౌడ్, జుర్కి రమేష్,అశోక్,మనోజ్, హైమద్ అలీ, సురేష్ నాయక్,తదితరులు పాల్గొన్నారు

# మధుమోహా వ్యాధితో రైతు ఆత్మహత్య

**తెలంగాణ పత్రిక ఆసిఫాబాద్ ప్రతినిధి అక్టోబర్ 26:**ఆసిఫాబాద్ జిల్లా లింగాపూర్ మండలంలోని మామిడిపల్లి వంజరిగూడ గ్రామానికి చెందిన నాగారగోజే శివజీ మధుమోహా వ్యాధితో రైతు ఆత్మహత్య చేసుకున్నారు, లింగాపూర్ ఎస్ ఐ ప్రవీణ్ కుమార్ తెలపిన వివరాల ప్రకారం తన కొడకు నాగారగోజే మరోతి పిర్యాదు మేరకు మా నాన్న 3 సంవత్సరాల నుండి మధుమోహా వ్యాధితో బాధపడుతున్నారు, వ్యాధి తగ్గక పోవడంతో మనస్థాపానికి గురై మృతి చెందాడు. నాగారగోజే శివాజి వయసు 77 సంవత్సరాలు శుక్రవారం 4 గంటలకు కుటుంబ సభ్యులకు వ్యవసాయనికి వెళుతున్నాను, అని చెప్పి వెళ్లారు రాత్రి వరకు ఇంటికి తిరిగి రాకపోదంతో వ్యవసాయనికి వెళ్లి చూడగా చెట్టు తో ఉరివేసుకొని మృతి చెంది ఉన్నారు. వెంటనే సంఘటన స్థలానికి లింగాపూర్ ఎస్సై ప్రవీణ్ కుమార్ వెళ్లి




కుటుంబ సభ్యుల ఫిర్యాదు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# మహిళ ఉద్యోగినిలకు కౌన్సిలింగ్

**మందమర్రి, అక్టోబర్ 26 (తెలంగాణ పత్రిక):**-సింగరేణి యాజమాన్యం ఇటీవల విడుదల చేసిన ఉత్తర్వులకు మహిళా బదిలీ వర్కర్లు, జనరల్ మజ్దూర్ లను సర్ఫేస్ లో వివిధ 16 డెసిగ్నేషన్లో నియమించేందుకు ఏరియాలోని మహిళా ఉద్యోగినీలకు సింగరేణి అధికారులు కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ మేరకు శనివారం ఏరియాలోని కేకే ఓసిపి లో పనిచేస్తున్న మహిళ బదిలీ వర్కర్లు, జనరల్ మజ్దూర్లకు కమిటీ సభ్యులైన ఏరియా ఎస్ఓటు జిఎం రాజేశ్వర్ రెడ్డి, ఏరియా పర్సనల్ మేనేజర్ శ్యాంసుందర్, ఐఇడి డిజిఎం రాజన్న, సింగరేణి రామకృష్ణాపూర్ ఏరియా ఆసుపత్రి వైద్యురాలు డాక్టర్ ఏ జయవాణి లు కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏరియా ఎస్ఓటు జిఎం రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ, మహిళా బదిలీ వర్కర్లు, జనరల్ మజ్దూర్లకు ఎంచుకున్న ఉద్యోగాలకు అనుగుణంగా వారికి తగిన శిక్షణ అందించి, అనంతరం సంబంధిత ఉద్యోగాలకు పంపించడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని మహిళా జనరల్ మజ్దూర్లు, బదిలీ వర్కర్లు ఉపయోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కేకే ఓసిపి ప్రాజెక్ట్ అధికారి మల్లయ్య, ఓసిపి మేనేజర్ రామరాజు, ఏఐటియుసి పిట్ కార్యదర్శి ఎం కుమారస్వామి ఏరియా డివైపిఎం సత్యబోస్, సంక్షేమ అధికారి సందీప్ లు పాల్గొన్నారు.



# కొత్తగూడెం పాల్వంచ పట్టణాలు పరిసర గ్రామాలను కలుపుతూ ప్రభుత్వం జారీ చేసిన జీవో 177 ను ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలి

## సేవాలాల్ సేన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు ధరావత్ సురేష్ నాయక్ డిమాండ్



**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి అక్టోబర్ 26 (తెలంగాణ పత్రిక)**ఈరోజు సేవాలాల్ సేన సమావేశం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో జరిగింది ఈ సమావేశానికి ఉద్దేశించి జిల్లా అధ్యక్షులు ధరావత్ సురేష్ నాయక్ మాట్లాడుతూ కొత్తగూడెం పాల్వంచ పట్టణాలు పరిసర గ్రామాలను కలుపుతూ ప్రభుత్వం జారీ చేసిన జీవో 177 ను ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు జిల్లా కేంద్రంగా ఏజెన్సీ చట్టాలను తూట్లు పొడుస్తూ మున్సిపల్ కార్పొరేషన్ ఏర్పాటు దిశగా అడుగులు వేయడం వల్ల ఏజెన్సీ గిరిజన ప్రజలకు తీరని అన్యాయం జరుగుతుందని అన్నారు ఏజెన్సీ హక్కులను గిరిజన ప్రజలు కోల్పోతారని వారికి రావాల్సిన ఉద్యోగాలు గిరిజన హక్కులు అన్ని కూడా హరిస్తాయని అన్నారు అభివృద్ధికి ఎవరు అడ్డంకి కాదని ఏజెన్సీ ప్రాంతాలుగా ఉన్నా కూడా లక్ష్మీదేవి పల్లి ,చుంచుపల్లి ,సుజాతనగర్ ,మండలాలలో ఉన్న గ్రామాలు అభివృద్ధి వైపు అడుగులు వేస్తూ ఉన్నాయని అన్నారు చుంచుపల్లి మండలం విద్యానగర్ గ్రామపంచాయతీ ఉదాహరణగా తీసుకుంటే మున్సిపల్ కార్పొరేషన్ కంటే ఎక్కువ అభివృద్ధి చెందుతూ వస్తుందని ఈ మండలంలో సీఎంఆర్ షాపింగ్ మాల్స్, జీవి మాల్స్, సౌత్ ఇండియా షాపింగ్ మాల్స్ ,మరెన్నో కార్పొరేట్ సంస్థలు ఏజెన్సీ ప్రాంతంలోనే ఉన్నాయి కాబట్టి అభివృద్ధికి ఏజెన్సీ గ్రామాలు ఏ మాత్రం అడ్డంకి కాదని అన్నారు ఇది కేవలం కుట్రపూరితంగా ఈ గ్రామాలను మున్సిపల్ కార్పొరేషన్ చేసి అక్కడున్న గిరిజన ప్రజల భూములను లాక్కునిందుకే కొందరు ప్రయత్నిస్తున్నారని అన్నారు.ఏజెన్సీ ప్రాంతాల జోలికి వస్తే తాడో పేడో తేల్చుకోవడనికి సేవాలాల్ సేన వెనుకడుగు వేయదని అన్నారు.భారత రాజ్యాంగం ఏజెన్సీ చట్టాలను గిరిజన ప్రజల అభివృద్ధి కోసం ప్రత్యేక చట్టాలు ఈ జిల్లాలో అమలౌతున్నాయని,వాటిని కొంతమంది బడాబాబుల అభివృద్ధి కోసం చేస్తున్న ప్రచారం అని అన్నారు.గిరిజన ప్రజలను అభివృద్ధి పేరిట మోసం చేయాలని చూస్తున్న స్థానిక ఎమ్మెల్యే.5వ షెడ్యూల్ భూభాగంలో ఉన్న ప్రాంతాలు1/70 చట్టం,పీసా చట్టం అమలులో ఉన్న ప్రాంతంలో ఈ చట్టాలకు విరుద్ధంగా ఏజెన్సీ భాగాన్ని అభివృద్ధి పేరిట విధ్వంసానికి పాల్పడటం మానుకోవాలని హెచ్చరించారు. మున్సిపల్ కార్పొరేషన్ వలన ఏజన్సీ గిరిజన ప్రజలకు ఎలాంటి లాభమో తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు.ఏజెన్సీ 5వ షెడ్యూల్ ప్రాంతాన్ని మున్సిపల్ కార్పొరేషన్ చేయడం వలన స్వయం 100 రోజుల ఉపాధి, ఐటీడీఏ, ద్వారా వచ్చే అభివృద్ధి పథకాలు సర్పంచ్ ,ఉప సర్పంచ్, వార్డు మెంబర్స్, ఎంపీటీసీలు, జడ్పిటిసిలు ,ఎంపీపీ, వంటి పదవులతో పాటు వివిధ రకాల ఉద్యోగాలు గిరిజన ప్రజలు కోల్పోయే ప్రమాదం ఉన్నదని, పీసా చట్టం ప్రకారం పీసా గ్రామ సభల ద్వారా చేసే అభివృద్ధి కార్యక్రమాలకు కూడా కోల్పోతారని అన్నారు.కొత్తగూడెం పాల్వంచ మున్సిపాలిటీలతో పాటు చుంచుపల్లి, లక్ష్మీదేవి పల్లి,సుజాతనగర్, పాల్వంచ మండలాల లోపల కొన్ని ఏజెన్సీ గ్రామాలను కలుపుకొని మున్సిపల్ కార్పొరేషన్ చేసే ప్రయత్నాలను విరమించుకోవాలని హెచ్చరించారు. లేనియెడల దశల వారిగా ఉద్యమాలు ఆందోళనలు కార్యక్రమాలకు సేవాలాల్ సేన తీసుకుంటు%శీ%దని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు జిల్లా ప్రధాన కార్యదర్శి లావుడియా వెంకటేష్ నాయక్ జిల్లా అధికార ప్రతినిధి బానోతు నాగరాజు నాయక్ రాందాస్ నాయక్ రాజేందర్ నాయక్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## బోడెపూడి రాజా జిల్లా కాంగ్రెస్ నాయకులు పుట్టినరోజు సందర్భంగా బోడెపూడి ట్రస్ట్ మూడవ వార్షికోత్సవం, తల సేమియా పిల్లల కోసం రక్తదాన%శీ%, అన్నదాన







(తెలంగాణ పత్రిక ప్రతినిధిఖమ్మం అక్టోబర్ 26)ః స్థానిక పాత బస్టాండ్ సెంటర్లో గురువారం నాడులి బోడెపూడి రాజా పుట్టినరోజు తో పాటు బోడెపూడి ట్రస్ట్ మూడవ వార్షికోత్సవం సందర్భంగా తల సేమియా పిల్లల కోసం 100 మందితో రక్తదాన శిబిరం, 3000 మందికి అన్నదాన కార్యక్రమం ఖమ్మం పాత బస్టాండ్ ఆవరణలో ఏర్పాటు చేశారు దీనికి ముఖ్య లిఅతిథిగా ఇల్లందు మాజీ మున్సిపల్ చైర్మన్ మడత వెంకట్ గౌడ్, మరియు ఖమ్మం ప్రముఖ వైద్యులు కూరపాటి ప్రదీప్, కాంగ్రెస్ జిల్లా నాయకులు ఎండి ముస్తఫా పాల్గొన్నారు హైదరాబాద్ యూత్ కాంగ్రెస్ నాయకుడు రామ్ రెడ్డి మోతుకూరి శ్రీనన్న చింతమల్ల గురుమూర్తి కరాటే వేణు మరియు బోడెపుడి రాజా మిత్రబృందం పాల్గొని సరదాగా బోడేపూడి రాజా డాన్స్ కూడా చేసి ప్రజలను ఈ కార్యక్రమాన్ని విజయవంత చేసిన ప్రతి ఒక్కరికి ప్రజలకు ప్రత్యేక అభినందనలు తెలియజేసినారు

# పోలీస్ అమరవీరుల త్యాగాల వల్లనే మనమంతా స్వేచ్ఛాయుత వాతావరణంలో జీవిస్తున్నాం

## జిల్లా కలెక్టర్ జితేష్.వి.పాటిల్ ఐఏఎస్. పోలీస్ అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయం.వారందరిని స్మరించుకోవడం మనందరి బాధ్యత జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్.

**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి అక్టోబర్ 26 (తెలంగాణ పత్రిక )కొత్తగూడెం :** కొత్తగూడెం సబ్ డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సైకిల్ ర్యాలీలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ మరియు ఎస్పీ.పోలీస్ అమరవీరుల సంస్మరణ కార్యక్రమాలలో భాగంగా జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ సూచనల మేరకు కొత్తగూడెం సబ్ డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో సైకిల్ ర్యాలీని నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ జితేష్.వి.పాటిల్ ఐఎఎస్ పాల్గొన్నారు. ఈ ర్యాలీ లక్ష్మీదేవిపల్లి సెంట్రల్ పార్క్ నుండి మొదలయ్యి,ముర్రేడు వాగు బ్రిడ్జి,గణేష్ టెంపుల్,సూపర్ బజార్, బస్టాండ్ సెంటర్,పోస్ట్ ఆఫీస్ సెంటర్ నుండి రామవరం మీదుగా రుద్రంపూర్ పార్క్ వరకు సాగింది. ఈ ర్యాలీలో జిల్లా కలెక్టర్,ఎస్పీ తో పాటు జిల్లా అటవీశాఖ అధికారి కృష్ణ గౌడ్, ఓఎస్డి సాయిమనోహర్,కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్,ఎస్బి ఇన్స్పెక్టర్స్ నాగరాజు, శ్రీనివాస్,చుంచుపల్లి సీఐ వెంకటేశ్వర్లు,సిసిఎస్ ఇన్స్పెక్టర్ రమాకాంత్, కొత్తగూడెం 1టౌన్ సీఐ కరుణాకర్,2టౌన్ సీఐ రమేష్,3టౌన్ సీఐ శివప్రసాద్,జూలూరుపాడు సీఐ ఇంద్రసేనా రెడ్డి,ఆర్ఐలు రవి,సుధాకర్,కృష్ణారావు మరియు ఎస్సైలు,స్పెషల్ పార్టీ సిబ్బంది పాల్గొన్నారు.ఎంతో ఉత్సాహంగా ప్రతి ఒక్కరూ ర్యాలీలో పాల్గొని సుమారుగా 13 కిలోమీటర్లు సైకిల్ తొక్కి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గారు మాట్లాడుతూ పోలీస్ అమరవీరుల సంస్మరణ కార్యక్రమాలలో భాగంగా ఈరోజు ఏర్పాటు చేసిన సైకిల్ ర్యాలీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆహ్వానించినందుకు పోలీస్ శాఖకు కృతజ్ఞతలు తెలియజేశారు.సందర్భం ఏదైనా సరే నిత్యం ప్రజలకు సేవలందిస్తూ,శాంతి భద్రతల పరిరక్షణకు పాటుపడుతూ అహర్నిశలు కష్టపడేది పోలీస్ శాఖ అని అన్నారు.దేశ సరిహద్దుల్లో పహారా కాస్తూ ఉగ్రవాదుల నుండి,విద్రోహక శక్తుల నుండి మనల్ని కాపాడుతూ ఎంతోమంది పోలీసులు తమ ప్రాణాలను కోల్పోయారని అన్నారు.వారి త్యాగాలు చిరస్మరణీయమని, ఎల్లప్పుడూ వారిని స్మరించుకుంటూ ఇలాంటి కార్యక్రమాలను మనం నిర్వహించుకోవాలని అన్నారు.అనంతరం జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ మాట్లాడుతూ రక్తం గడ్డ కట్టే చలిలో దురాక్రమణలను అడ్డుకొని దేశం కోసం తమ ప్రాణాలనర్పించిన పోలీస్ అమరవీరులను ఎప్పటికీ మరువకూడదని అన్నారు.దేశ అంతర్గత భద్రతలో భాగంగా విధులు




నిర్వర్తిస్తూ ప్రతి ఏడాది ఉగ్రవాదుల చేతుల్లో,సంఘ విద్రోహక శక్తుల చేతుల్లో ఎంతోమంది పోలీసులు తమ ప్రాణాలను కోల్పోవడం జరుగుతుందని తెలిపారు.వారందరిని స్మరించుకుంటూ ఈ నెల 21 నుండి 31 వరకు ఈ సంస్మరణ కార్యక్రమాలను జరుపుకుంటున్నామని తెలియజేసారు.విధి నిర్వహణతోపాటు పోలీసు అధికారులు సిబ్బంది తమ దైనందిన జీవితంలో ఏదో ఒక వ్యాయామాన్ని అలవాటు చేసుకోవాలని ఈ సందర్భంగా సూచించారు.

## రాఘవరెడ్డి కన్నుమూత పార్టీకి లోటు.. ఎమ్మెల్యే మురళి నాయక్



**( తెలంగాణ పత్రిక)నెల్లికుదురు అక్టోబర్ 26** మాజీ సర్పంచి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పొలం రాఘవరెడ్డి కన్నుమూత పార్టీకి తీరని లోటని ఎమ్మెల్యే మురళి నాయక్ అన్నారు.మండలంలోని శ్రీరామగిరి శివారు వెంకటాపురం కు చెందిన రాఘవరెడ్డి శనివారం కన్నుమూయడంతో పార్థివ దేహాన్ని సందర్శించి ఎమ్మెల్యే నివాళులర్పించారు.కుటుంబ సభ్యులను ఓదార్చి పరామర్శించారు. అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఎమ్మెల్యే వెంట నాయకులు సత్యపాల్ రెడ్డి,లక్ష్మారెడ్డి,జెల్లవెంకటేష్, బాలాజీ, డొనికెన శ్రీనివాస్ గౌడ్,బెల్లి నరసయ్య తదితరులు ఉన్నారు.

# రూ.1.90కోట్ల అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే కూనంనేని శంకుస్థాపన

## 26వ వార్డులో రూ.50లక్షలతో నిర్మించిన కమ్యూనిటీ హాలులు ప్రారంభించిన ఎమ్మెల్యే.

**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి అక్టోబర్ 26 (తెలంగాణ పత్రిక)కొత్తగూడెం :** అతిత్వరలోనే సమస్యలు లేని పట్టణంగా కొత్తగూడెంను తీర్చిదిద్దుతానని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలోని 14, 28, 29, 26వార్డుల్లో రూ.1.90లక్షల డిఎంఎఫ్ నిధులతో చేపట్టనున్న సిసి డ్రైన్ల నిర్మాణాలకు శనివారం కూనంనేని శంకుస్థాపన చేశారు, 26వ వార్డు పరిధిలో రూ.50 లక్షల వ్యయంతో నిర్మాణం పూర్తిచేసుకున్న కమ్యూనిటీ హాలును ప్రారంభించారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలోని ప్రతి వార్డులో పక్కా రోడ్లు, డ్రైన్ల నిర్మాణం పక్కాగా పూర్తి చేస్తామని, ఇప్పటికె చాలావార్డులో ఆంతర్గత రోడ్లు పూర్తి అయ్యాయని, మిగిలిన రోడ్లు, బస్తి ప్రధాన రహదారులకు ప్రణాళిక సిద్ధం చేసి ప్రభుత్వానికి సమర్పించామని తెలిపారు. ప్రతి వార్డులో కమ్యూనిటీ హాల్, ఓపెన్ జిమ్ములు ఏర్పాటుకు కృషి జరిగుతోంది తెలిపారు. తాజాగా కొత్తగూడెం, పాల్వంచ, సుజాతనగర్ ప్రాంతాలను కలుపుతూ కొత్తగూడెం అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ 'కుడ' ఏర్పాటుచేస్తూ రాష్ట్ర ప్రభుత్వం నుంచి జీవో జారీ అయిందని, 'కుడ'ఏర్పాటుతో ఈ



ప్రాంతాలు శరవేగంగా అభివృద్ధి సాధిస్తాయని తెలిపారు. పట్టణంలో త్రాగునీటి సమస్య శాశ్వత పరిస్కారానికి రూ.450కోట్లతో పనులు ప్రారంభించడం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, కొత్తగూడెం మున్సిపల్ చైర్పర్సన్ కాపు సీతాలక్ష్మీ, మున్సిపల్ కమిషనర్ శేషాంజన్ స్వామి, డి.ఈ రవి, పబ్లిక్ హెల్త్ డి ఈ శ్రీనివాస్, ఏ.ఈ నవ్య జ్యోతి, శానిటరీ ఇన్స్పెక్టర్ అశోక్ చౌహాన్, కౌన్సిలర్లు కంచర్ల జమలయ్య, భూక్యా శ్రీనివాస్, ధర్మరాజు, బండి నరసింహా, బోయిన విజయ్ కుమార్, సత్యనారాయణ చారి, వేణు, ఆమని, లక్ష్మణ్, నాయకులు దుర్గరాసి వెంకన్న, రమణమూర్తి, మాచర్ల శ్రీనివాస్, యూసుఫ్, ధనలక్ష్మి, వార్డు ప్రజలు, రాజక్, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

# ఎక్సైజ్ శాఖ అధికారులు ఉన్నట్టా లేనట్టా..?

## మండలంలో ఏరులై పారుతున్న అక్రమ మద్యం. చోద్యం చూస్తున్న ఎక్సైజ్ అధికారులు..? మామూళ్ల వదిలేదిఏన్నడు ఆక్రమ రావాణా అమ్మకాలను అరికట్టేది ఎప్పుడూ సారూ.



**మెదక్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 26: తెలంగాణ పత్రిక** టేక్మాల్ మండలంలో అక్రమ మద్యం అమ్మకాలు జోరుగా జరుగుతున్నాయని అధికారులను చరవాణిలో వివరణ కోరితే అదేం లేదని మా దృష్టికి రాలేదని సాకుతో తప్పించుకుంటున్నారు. మద్యాన్ని అరికట్టడానికి అధికారులు తనిఖీలు చేస్తున్నాం అమ్మే బెల్ట్ షాపుల వాళ్ళ భరతం పడతామంటూ పగల్బాల్ పలికే అధికారులకు మామూళ్ల మత్తు వదలలేదేమో అని మండల ప్రజలు అంటున్నారు.. నిర్భయంగా ఓ గ్రామానికి చెందిన ఓ మద్యం వ్యాపారి శనివారం అటోలలో అక్రమ మద్యం తరలిస్తున్న పట్టించుకునే నాధుడే కరువయ్యారు అనడంలో సందేహం లేదు. ఈఅక్రమ మద్యం వ్యాపారి అమ్మే వ్యాపారులను మందలిస్తే ఓగ్రామానికి అ మద్యం వ్యాపారి మాటల్లో మేము ప్రతి సంవత్సరం లక్ష యాభై వేల రూపాయల చెల్లిస్తున్నామని అంతేకాకుండా ఎక్సైజ్ అధికారులకు పోలీసులకు మామూలు



ఇస్తున్నామని తాము ఎవరికి భయపడే ప్రసక్తే లేదని దర్జాగా చెబుతూ నిర్భయంగావ్యాపారి ఆటోలో మద్యం కాటన్లతో అక్కడ నుంచి వెళ్ళిపోయారు. ఏదేమైనా పచ్చని పల్లెల్లో అక్రమ మద్యం చిచ్చు మొదలైందని చెప్పకనే చెప్పవచ్చు.వైన్ షాపుల యజమానులు బెల్ట్ షాపులను ప్రోత్సహిస్తూ అధిక ధరలకు విక్రయిస్తున్నారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధం గాఎలాంటి అనుమతులు లేకుండా గ్రామాలలో సమయపాలన పాటించకుండా ఉదయం నుంచి అర్ధరాత్రి వరకు మద్యం ప్రియులు ఎప్పుడు తెలుపు తట్టిన మద్యం దుకాణంలో నుంచి మద్యం బాటిళ్లు దర్శనమిస్తాయి. ఏదేమైనా బెల్ట్ షాపుల దందా జోరుగా మద్యం విక్రయాలు కొనసాగుతున్నాయని ప్రజల ఆవేదన. అక్రమ మద్యం వ్యాపారాలు మూడు పువ్వులు ఆరు కాయలుగా చేసుకుంటూ సామాన్యుని జేబుకు చిల్లులు పెడుతూ సంపాదించేయంగా ముందుకు సాగుతున్నారు మద్యం అక్రమ వ్యాపారులు. అధిక ధరలకు మద్యాన్ని విక్రయిస్తూ దర్జాగా తన వ్యాపారం సాగిస్తున్నారు. బెల్ట్ షాపుల దందాను ఆపేదవరిని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత ఎక్సైజ్ శాఖ అధికారులు స్పందించి అక్రమ మద్యం వ్యాపారులపై చర్యలు తీసుకోవాలని ప్రజలు మండిపడుతున్నారు.

# మహా పాదయాత్రను విజయవంతం చేయాలి

## -జాతీయ మాల మహానాడు మండల అధ్యక్షులు ఈద లింగయ్య-

చెన్నూర్/అక్టోబర్ 26(తెలంగాణ పత్రిక): మందమర్రి మండలం లో ఎస్సి వర్గీకరణను వ్యతిరేకిస్తూ దళితుల ఐక్యత కోసం భద్రాచలం నుండి హైదరాబాద్ వరకు ఈనెల 25 నుండి డిసెంబర్ 1వరకు నిర్వహించనున్న మాలల మహా పాదయాత్రను విజయవంతం చేయాలని శంకర్ పల్లె మాల సంగ నాయకులను కలిసిన జాతీయ మాల మహానాడు మండల అధ్యక్షులు ఈద లింగయ్య. శనివారం మండలంలోని శంకర్ పల్లె గ్రామ పంచాయతీలో మహా పాదయాత్ర కరపత్రాలను ఆవిష్కరించి ఆయన మాట్లాడుతూ దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు గత ఆగస్టులో ఇచ్చిన ఎస్సీ ఎస్టీ వర్గీకరణ తీర్పు అంబేద్కర్ ఆశయాలకు గొడ్డలి పెట్టని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్సి ఎస్టీ వర్గీకరణ రాష్ట్రాల పరిధిలో చేసుకోవచ్చని సుప్రీంకోర్టు ఇచ్చిన గైడ్ లైన్స్ రాజ్యాంగ మౌలిక సూత్రాలకు విరుద్ధమని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో మాలల జనాభా తక్కువని ఆశాస్త్రీయ అసంబద్ధ లెక్కలు చూపిస్తూ రాజకీయ పార్టీలను ప్రభుత్వాలను ఒకవర్గం వారు బ్లాక్ మెయిల్ చేస్తూ సమాజాన్ని తప్పుదోవ పట్టిస్తున్నారని ఆయన మండి పడ్డారు.దేశంలోని మనువాదులు కలిసి దళితులను



విభజించాలని చూడడం రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమని దీనిని ప్రతి ఒక్కరు వ్యతిరేకించాలని ఆయన కోరారు.మండలంలోని మాల సోదరులు ఈనెల 25 నుండి చేపట్టనున్న మహా పాదయాత్రలో మాలలు, అనుబంధ కులాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మేడ రాజన్న ,ఉపాధ్యక్షులు గడ్డం శ్రీనివాస్, కార్యదర్శి భోగే రాజన్న, కోశాధికారి కల్లు శంకర్, సల్లం పోశం,కిరణ్ ,గంపల నరసయ్య రాజేష్,గోష్క లింగయ్య ,రాజేష్, ఈసారపు రాజమల్లు,గంపల సుమలత ,గోషిక సుమలత, సల్లం లక్ష్మి పాల్గొన్నారు.

# రైతులకు విద్యుత్ పై అవగాహన కల్పించిన విద్యుత్ శాఖ

**తెలంగాణ పత్రిక ప్రతినిధి/**ఖమ్మంఈరోజు విద్యుత్ శాఖ ముదిగొండ వారి ఆధ్వర్యంలో "విద్యుత్ శాఖ పొలంబాట " కార్యక్రమాన్ని పండరేగుపల్లి గ్రామంలో రైతుల సమక్షంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఖమ్మం రూరల్ డివిజనల్ ఇంజనీర్ శ్రీ %జష్ట్ర%.నాగేశ్వరరావు ముదిగొండ ఏఈ ఎం శ్రీనివాస్ మరియు %వీ%.కృష్ణమూర్తి %వాశ్రీ% ఏ ఎల్ ఎం జి. రమేష్ మరియు సిబ్బంది పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో రైతుల ను ఉద్దేశించి డివిజనల్ ఇంజనీర్ మాట్లాడుతూ రైతులు కెపాసిటర్లు తప్పనిసరిగా వాడాలని విద్యుత్తును పొదుపు చేయాలని సూచించారు,అలాగే రైతులు ఏమైనా సమస్యలు ఉన్నట్టయితే విద్యుత్ అధికారుల దృష్టికి తీసుకువచ్చి వెంటనే పరిష్కరించుకోవాలని కోరారు.అదే విధంగా ఈ కార్యక్రమంలో స్థానిక




మాజీ సర్పంచ్ శ్రీ ఓబినబోయున.అమర్య,బాలు,శంకర్,కాశీం తదితరులు పాల్గొన్నారు.